26-3Pg1exHMNWJQE 1 ONG_26-3Pg1exHMNWJQE.qxd 26/Mar/26 12:04 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 54 పేజీలు: 12 వెల: 6.50

ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని ఆదేశాలు

9లో

## 28న ప్రత్యేక అసెంబ్లీ




రాజధాని అమరావతికి చట్టబద్ధత కోసం తీర్మానం

పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే ఆమోదించే అవకాశం

**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతికి చట్టబద్ధతతో చట్టభద్రత కలిగించే దిశలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు ఈనెల 28న రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. శనివారం ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. తదుపరి కేంద్ర కేబినెట్ ముందుకు ఈ అంశం వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ రాష్ట్ర విభజన చట్టంలోని 5(2)కి సవరణ చేసేందుకు కేంద్రం కొద్దిరోజుల కిందటే చర్యలు ప్రారంభించింది. దీనికి ఇప్పటికే న్యాయశాఖ ఆమోదముద్ర లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్ట నున్నారు. అక్కడ ఆమోదం తర్వాత ఆంధ్రప్రదేశ్ నూతన >>2


# పర్యాటకాంధ్రగా అభివృద్ధి

2029 నాటికి రాష్ట్రంలో 50వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యం

క్రియేటివ్ ఎకానమీ సృష్టికి చర్యలు

బారువ నుంచి నెల్లూరు దాకా బీచ్‌ల అభివృద్ధి

పర్యాటకశాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ,మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక ఆకర్షణీయ ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10 15ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన >>2



## ఇరాన్‌తో సంధికి 15 సూత్రాలు!

యుద్ధం ముగింపు కోసం ఇరుపక్షాల షరతుల జాబితాలు

దాడులు ఆపబోమన్న ఇజ్రాయెల్

హర్మూజ్‌పై పెత్తనం తమకే ఉండాలన్న ఇరాన్

**టెహ్రాన్, వాషింగ్టన్, మార్చి 25:** ఇరాన్‌తో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా కీలక ముందడుగు వేసింది. యుద్ధాన్ని నిలిపివేసి, అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు 15 సూత్రాలతో కూడిన ఒక విస్తృత ప్రణాళికను ఇరాన్‌కు పంపింది. మరోవైపు, ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రతిపాదనలను పాకిస్థాన్, టర్కీ, ఈజిప్ట్ వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌కు చేరవేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ఇరాన్ తన మూడు ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలను పూర్తిగా మూసివేయాలి. యురేనియం శుద్ధిని నిలిపివేసి, ఇప్పటివరకు శుద్ధి చేసిన అణు ఇంధనాన్ని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అప్పగించాలి. బాలిస్టిక్ క్షిపణి తయారీ కార్యక్రమాన్ని కూడా నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసివేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. నౌక రవాణా మార్గమైన హార్మూజ్ జలసంధిపై పూర్తి హక్కు కలిగి ఉండాలి. అలాగే, యుద్ధం వల్ల తమకు కలిగిన నష్టానికి పరిహారాన్ని కూడా ఇరాన్ కోరింది. దీంతోపాటు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని కూడా ఇజ్రాయెల్ డిమాండ్ చేసింది. హార్మూజ్ జలసంధి నుంచి రవాణా చేసే నౌకలపై పన్ను వసూలు చేస్తారు. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం కంటే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చలు జరపడానికే ఇరాన్ ఎక్కువ ఆసక్తి చూపుతోంది. ట్రంప్ ప్రధాన సలహాదారులు, అల్లుడు అయిన జేర్డ్ కుష్నర్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్‌లను పక్కనపెట్టి వాన్స్‌తో సంప్రదింపులకు టెహ్రాన్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. కుష్నర్‌కు ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలున్నందున న్యాయం జరగదని ఇరాన్‌భావిస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక >>2



## అక్రమ ఇసుకపై కఠిన చర్యలు -సుప్రీం కోర్టు

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక అక్రమ తవ్వకాలపై ఏపీ హైకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగంగా పూర్తిచేసేందుకు రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ దిశగా తీసుకున్న చర్యలను తెలుపుతూ తదుపరి విచారణ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. గతంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల విషయంలో ఎన్జీటీ విధించిన రూ.18కోట్ల జరిమానాను సవాలు చూస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన అప్పీళ్లపై విచారణ సందర్భంగా దర్మాసనం ఈ మేరకు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకందారులపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ గత విచారణ సందర్భంగా >>2




బుధవారం విశాఖలో గవర్నర్ నజీర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం విసి రాజశేఖర్

## వందేళ్ల వైభవం

అసాధారణ ప్రగతికి నిదర్శనం

ఆంధ్ర విశ్వవిద్యాలయం: గవర్నర్ నజీర్

పలువురు ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం


**విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త:** వందేళ్ల వైభవానికి,నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వ కారణమని పేర్కొన్నారు. >>2



ఉగ్రలింకులు

## ఓ మహిళ సహా ఇద్దరు అరెస్ట్ అదుపులో మరో తొమ్మిది మంది

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఉగ్ర లింక్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం, బెంగళూరుకు చెందిన అబ్దుల్ సలాంను అరెస్టు చేసిన పోలీసులు.హైదరాబాద్ చంచల్‌గూడలోని సయీదా బేగం నివాసంలో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం సయీదా బేగంకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చి, అదుపులోకి తీసుకున్నారు. సయీదా బేగంను విజయవాడకు తరలించారు. టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్ మహిళను విజయవాడ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చి నిందితురాలిని విజయవాడకు తీసుకువచ్చారు. రహస్య ప్రాంతంలో ఆమెను ప్రశ్నిస్తున్నారు. విచారణ పూర్తయ్యాక సయిదాను విజయవాడ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. మహారాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన సయిదా బేగం చాలా ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటోంది. గతంలో అనుమానంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు ఓసారి ఆమెను విచారణ చేశారు. అయినా ఏమాత్రం భయం లేకుండా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ >>2



వడగాల్పుల సన్నద్ధతపై సమీక్షిస్తున్న జి.జయలక్ష్మి

## వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు: ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్నమూడు నెలలు అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి సూచించారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రానున్న రోజుల్లో సంభవించే వడగాల్పుల సన్నద్ధతపై ఆర్టీజిఎస్ నుండి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా స్పెషల్ సిఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఎండ తీవ్రత, వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఉపాధి కూలీలు ఉదయం 11 లోపు పనిముగించాలని, పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు,ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన మంచినీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సు కోఅధికారులను జయలక్ష్మి ఆదేశించారు.ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, జలవనరుల శాఖ సమన్వయంతో ఎక్కడా మంచినీటి సమస్య >>2

## చంద్రబాబువి క్రెడిట్ చోరీ రాజకీయాలు

మాజీ సిఎం జగన్



**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు బిల్డప్, క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు, రెండేళ్ళ కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేద న్నారు. తమ పార్టీ చేపట్టిన అభివృద్ధిని తాను చేసినట్లు ప్రచారం చేసుకోవడం తప్ప అన్నారు. వైసీపీ అధినేత జగన్ ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గపార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం చంద్రబాబుపై ఆయన నిప్పులు చెరిగారు. పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో క్రెడిట్ చోరీచేస్తున్నారని మండిపడ్డారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ మన హయాంలోనే రాష్ట్రానికి వచ్చిందని, కానీ ఇప్పుడు తనవల్లే వచ్చినట్టుగా చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపినట్టు పేర్కొన్నారు. అప్పుడే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై సూత్రప్రాయ అంగీకారం వచ్చిందన్నారు. అప్పుడే గ్రీన్‌కోలో రూ.4800 కోట్ల మిట్టల్ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఎస్సార్ కొనుగోలు, విస్తరణ అప్పుడే జరిగిందన్నారు.ఆ తర్వాతే స్టీల్ >>2

## ఆలయాల పవిత్రతను రక్షిస్తాం

రామతీర్థం గిరి ప్రదక్షిణ రహదారిని వర్చువల్‌గా ప్రారంభించిన డిసిఎం పవన్

రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాల అభివృద్ధి



**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), మార్చి 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆలయాల పవిత్రతను సంరక్షించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రామతీర్థం నీలాచలం చుట్టూ గిరిప్రదక్షిణ కోసం రూ.3.40కోట్ల ఉపాధిహామీ నిధులతో కొత్తగా నిర్మించిన గిరి ప్రదక్షిణ బిటి రహదారిని పవన్ కల్యాణ్ బుధవారం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చాలా ఆలయాల పునర్జీవనానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పంచాయితీరాజ్, సాస్కి నిధులు సుమారు రూ.40కోట్లతో 22 ప్రధాన ఆలయాల వద్ద అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. రామతీర్థం గిరి ప్రదర్శనకు వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి రూ.3.40 కోట్లతో ఈ రహదారిని మంజూరు చేశామని తెలిపారు. ఈ రూపంలో రామునికి సేవ చేసుకొనే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. మన సంస్కృతిని పరిరక్షించేందుకు, సంప్రదాయాలను కాపాడేం దుకు, ఆలయాల పవిత్రతను రక్షించేందుకు కృషి చేయడం జరుగుతోందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుడికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, దానికి తగ్గట్టుగా సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ధర్మాన్ని రక్షిస్తే, అదే తమను రక్షిస్తుందని తాము నమ్ముతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి తోపాటు, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో, ఇప్పటికే శ్రీకాళహస్తి ఆలయం వద్ద గిరిప్రదర్శన కోసం రహదారిని నిర్మించడం జరిగిందని, ఇప్పుడు రామతీర్థం వద్ద ప్రారంభించామని, కోటప్ప కొండ వద్ద రహదారి నిర్మాణం త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా పలుప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై త్వరలో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వ హించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ధూపదీప నైవేద్య పథకం, >>2

26-3Pg2exHMNWJQE 2_26-3Pg2exHMNWJQE.qxd 26/Mar/26 12:06 AM Page 1





ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి లోకేష్, పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర

# నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి

**విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ సీనియర్ నాయకులు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జంటను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. కాగా ఏపీ ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలో ఇరు రాష్ట్రాల నేతలు పక్కపక్కనే కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబసభ్యులతో కలిసి వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి నారా లోకేశ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి, వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు టీడీపీకి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యాటకాంధ్రగా అభివృద్ధి

>> కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జి పైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

**పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ:** రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బూట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామీనీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు.

సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

# పవిత్రతను రక్షిస్తాం

>> కామన్ గుడ్ ఫండ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఢిల్లీ నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ, ప్రతీ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఆలయాల్లో భజన మండళ్ల నిర్మాణానికి దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, దైవభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

**ఆలయాల అభివృద్ధి లక్ష్యం:** నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని పరిరక్షిందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. రామతీర్థం అభివృద్ధికి మొదటి దశలో రూ.3.7 కోట్లతో చేపట్టిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని తెలిపారు. కోనాడ వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.కోటి,25 లక్షలతో ప్రతిపాదించామన్నారు. ఆలయాల అభి వృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రులకు, ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో జరిగిన దుర్ఘటనలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జిల్లా కలెక్టర్ రాంసుందరరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు లోకం ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు చనమల్లు వెంకటరమణ, పతివాడ రాజేష్, కంది చంద్రశేఖర రావు, బంటుపల్లి వాసుదేవరావు, కరుమజ్జి గోవిందరావు, కాకర్లపూడి శ్రీనివాసరాజు, బాసి దుర్గ, ఎం ఎం నాయుడు, పతివాడ గోవిందరావు, జన ప్రసాద్, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, ఎల్లంకి శ్రీహరి, నవుగట్ల పైడిరాజు, రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతి ప్రసాద్, దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, జెడ్పి సిఈఓ బివి సత్యనారాయణ, డ్వామా పిడి శారదాదేవి, ఆర్‌డిఓ వెంటేశ్వర్రావు, దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# ఇండియన్ కలినీర ఇనిస్టిట్యూట్‌తో ఎపి పర్యాటకశాఖ ఎంఒయు

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు–ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది. ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఏపీ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి కందులదుర్గేష్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకపై కఠిన చర్యలు

>> సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అఫిడవిట్ దాఖలుచేసిన రాష్ట్రప్రభుత్వం అందులో తాజా పరిస్థితులను వివరించింది. 2018లో రాష్ట్రప్రభుత్వం జీఎస్ఆర్ స్టోన్‌క్రషర్స్‌కు డిమాండ్ నోటీసు జారీచేసింది. దాని సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టును ఆశ్రయించగా, ఆ నోటీసును కొట్టేస్తూ ఏకసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దానిపై రాష్ట్రప్రభుత్వం డివిజన్ బెంచ్ ముందు సవాలు చేయగా ఆ ధర్మాసనం విచారణ పూర్తిచేసిన 2025 జనవరి 1న తీర్పు వాయిదా వేసింది. ఇప్పటికీ అది పెండింగ్‌లోనే ఉంది. ఈ మధ్యలో ఏకసభ్య ధర్మాసనం తీర్పు నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులను సవాలు చేస్తూ జైప్రకాష్ పవన్ వెంచర్స్ లిమిటెడ్ 51, ప్రతిమ ఇన్‌ఫ్రా19, జీసీకేసీ 7 కలిపి మొత్తం 77 రిట్ పిటిషన్లను ఏపీహైకోర్టు ముందు దాఖలు చేశాయి. ఇందులో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులు మొత్తంవిలువ రూ.1900కోట్లు, వాటిపై విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ డిమాండ్ నోటీసులపై స్టే ఇస్తూ పోతోంది. అస లైన కేసు డివిజన్ బెంచ్ ముందు పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఏకసభ్య ధర్మాసనం తన ముందున్న 77 పిటిషన్లపై విచారణను వాయిదా వేస్తోంది. అని రాష్ట్రప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అందుకు జస్టిస్ సంజయ్ కరోల్ స్పందిస్తూ ఆ కేసుల పరిష్కారానికి మీ పరిధిలో వీలైన చర్యలన్నీ తీసుకోవాలని సూచించారు. ఎన్జీటీ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున హైకోర్టు తనముందున్న కేసులపై త్వరగా విచారణ ముగించాల్సిందిగా కోరాలని నిర్దేశించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 15కివాయిదా వేశారు.

# వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

>> తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్. గ్రామీణాభివృద్ధి,రక్షిత మంచినీటి సరఫరా, కార్మిక, వ్యవసాయ, విద్యుత్, స్వర్ణ గ్రామవార్డు సచివాలయాల, నీటిపారుదల, ఫిషరీస్ తదితర విభాగాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుని ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వడగాల్పుల కార్యాచరణ ప్రణాళికను(హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్26) ప్రకారం తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విపత్తుల సంస్థ, ఆర్టిజిఎస్, వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడల అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ఎండతీవ్రత జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిద ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఏఏ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యేది ముందుగానే ప్రజలకు సంక్షిప్త సందేశాలు జారీ చేయడం ద్వారా అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను స్పెషల్ సిఎస్ ఆదేశించారు. ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు అధికారులు పాల్గొన్నారు.

# వందేళ్ల వైభవం

>> 'ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ++ హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు. డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభంవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పూర్ణచంద్రరావు సగ్గుర్తి, తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానంకార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మొత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు. ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్‌కు అపార అవకాశాలు: డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తిప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కర్నూలులో ఘోర ప్రమాదం

# ముగ్గురు మృతి, పలువురికి గాయాలు





**కర్నూలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలో చెన్నమ్మ సర్కిల్ సమీపంలో, ఎన్ హెచ్. 44 హైవే పై హంద్రీ బ్రిడ్జి వద్ద 24 రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. మొదట 112 కాల్ ద్వారా అందిన సమాచారం మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నైట్ ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ (1032) మరియు పోలీస్ కానిస్టేబుల్ (3073) సంఘటనా స్థలానికి చేరుకున్నారు .ప్రమాద 24వ తేదీ రాత్రి సుమారు 11:59 గంటల సమయంలో, హైదరాబాదు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న జాతీయ రహదారి44 పై, చెన్నమ్మ సర్కిల్ దాటి హంద్రీ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కుమ్మరి శేఖర్ 28 సంవత్సరాలు అక్కడికక్కడే తలకు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. తండ్రి మద్దిలేటి, బ్రాహ్మణదొడ్డి గ్రామం, సి. బెలగల్ మండలం, కర్నూలు ప్రస్తుతం శివప్ప నగర్ నివసిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు ప్రమాద స్థలంలో ఆధారాలు సేకరిస్తూ, ఫోటోలు తీస్తుండగా, అకస్మాత్తుగా అదే దారిలో అతి వేగంగా వచ్చిన ఒక లారీ కే.ఏ. 16 5882 లారీ డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడిపి అక్కడ ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ ను, ఇతర వ్యక్తులను, అలాగే అక్కడ నిలిపిన 7 ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ కొంత దూరం వరకు వాహనాలను ఈడ్చుకెళ్లింది. ఈ రెండో ప్రమాదంలో షరీఫ్ నగర్ కు చెందిన బండారు కన్న 22, అలాగే చెరుకుల పాడుకు చెందినమరో వ్యక్తి చాకలి అజిత్ కుమార్ 19 బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించారు. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ తో పాటు మరి కొంతమంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే కర్నూ లు ట్రాఫిక్ సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని, దెబ్బతిన్న 7 ద్విచక్ర వాహ నాలు మరియు ప్రమాదానికి కారణమైన లారీని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కర్నూలు నగరంలో తీవ్ర కలకలం రేపింది. అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఓ మహిళ సహా ఇద్దరు అరెస్ట్

>> యువకుల్ని టెర్రరిజం వైపు మళ్లిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విజయవాడలోని వించిపేటలో రెండు రోజుల క్రితం అరెస్టయిన ముగ్గురు యువకులకు ఉగ్రవాద భావజాలం ఎక్కించడంలో సయిదా కీలకపాత్ర పోషించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

సుమారు ఏడాదిగా వారితో ఆన్‌లైన్‌లో కమ్యూనికేట్ అవుతున్నట్లు తేల్చారు. సయిదా బేగం వెనుక ఓ విదేశీ హ్యాండ్లర్ ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది.

వీళ్లతో పాటు మొత్తం 12 మంది సభ్యుల గ్యాంగ్ ఆన్‌లైన్‌లో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, 5 ప్రాంతాలకు పంపించారు. ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఉగ్ర లింకు కేసులో నిందితులు మహ్మద్ రెహ్మాతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ దానిష్‌లను విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఏప్రిల్ 6 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

దీంతో వారిని విజయవాడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా న్యాయవాదిని నియమించుకున్నారా? అని నిందితులను న్యాయమూర్తి ప్రశ్నించగా, తాము నియమించుకోలేమని తెలిపారు. ఈ విషయాన్ని రాత పూర్వకంగా కోర్టుకు ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది. నిందితులకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇవ్వడంతో వారిని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు.

# 28న ప్రత్యేక అసెంబ్లీ

>> రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం విడుదల చేస్తారు. విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగు లొచ్చాయి. రూ.వేల కోట్లతో పనులు ప్రారంభిం చారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్నికోరారు. ఆ దిశగా ప్రస్తుతం అడుగులు పడుతున్నాయి. పార్ట్2 కింద 5(1) నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది. పార్ట్2 కింద 5(2)కింద సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది. ఈ క్రమంలో అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవ రణ చేస్తారు. దీనికిఅనుసరణ పార్లమెంట్‌లోను సవరణ బిల్లు ఆమోదానికి ప్రవేశపెడతారు. ఆమోదం అనంతరంపార్ట్ 25(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట'అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతనరాజధాని ఏర్పాటైందని' పేర్కొంటారు.

# క్రెడిట్ చోరీ రాజకీయాలు

>> ప్లాంట్ ఏర్పాటుకు మూడు ప్రదేశాలు చూపించామని, ఎన్నికలకు ముందే నక్కపల్లిని ఎంపిక చేశామన్నారు. గూగుల్ విషయం లోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని, 'జగన్ 2.0'లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. నేతలెవరూ చంద్రబాబును చూసి భయపడాల్సిన అవసరంలేదని, ఆ రోజులు పోయాయని ధైర్యం చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుండటం పార్టీకి మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, గతంలో తాము పదవులు, కాంట్రాక్టుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు చట్టసభల్లో కూడా మన మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి, లాటరైట్ దేనిని వదిలిపెట్టడంలేదని, అంతా దోపిడీ అని టార్గెట్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అన్నారు. పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం నాశనంఅయ్యాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదని జగన్ వెల్లడించారు. గట్టిగా పనిచేసే వారికి, పటిమఉన్న వారికి ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

# 15 సూత్రాలు!

>> దళాల ముఖ్య ప్రతినిధి ఆరోపించారు. ఓటమిని ఒకదౌత్యపరమైన ముందడుగ్గుగా చిత్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని ట్రంప్ కు హితవు పలికారు. ఇరాన్‌కూడా కొంత సడలింపుధోరణిలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఐదేళ్లపాటు బాలిస్టిక్ మిస్సైళ్ల తయారీని నిలిపివేస్తామ, యురేనియం నిల్వల్ని కూడా తగ్గించుకునేందుకు అంగీకరించిందన్న వార్తలు వెలువడ్డాయి. ఇరాన్‌లోని అణ్వాయుధాలు, యురేనియంపై అంతర్జాతీయ సంస్థల తనిఖీకి కూడా అంగీకరించింది. ఇరాన్ సమీపంలోని దేశాల్లో ఉండే హెజ్బొల్లా, హమాస్, ఇరాకీ మిలీషియాస్ వంటి తీవ్రవాద సంస్థలకు నిధులు అందించడం నిలిపివేస్తామనికూడా ఇరాన్ అంగీకరించినట్లు అమెరికాచెపుతోంది. ఈ అంశాలన్నింటిపై అధికారిక ప్రకటన రాలేదు.

## వారం - వర్జ్యం

**26-02-2026, గురువారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**చైత్రమాసం, ఉత్తరాయణం**
**వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె**
అష్టమి ఉ.11.51
ఆరుద్ర సా.4.21
వర్జ్యం : రా.3.54-తె.5.26
దు.ఉ.10.11-ఉ.11.00
2)మ.3.04-మ.3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** వ్యాపార వృత్తి వ్యవహారములు క్షణము తీరిక లేకుండా చేస్తాయి. మిత్రుల కలయిక వలన ఆనందం కలుగుతుంది.

**వృషభం:** ప్రతి విషయమునకూ మీమీద ఆధారపడే స్వజనుల వలన స్వతంత్ర నిర్ణయములు చేయలేరు. వస్త్రలాభం.

**మిథునం:** ఆర్థిక విషయముల ఒత్తిడిని తగ్గించే విషయములలో ఇంటిలో వారి సలహాలు లభిస్తాయి. వాహనసౌఖ్యం.

**కర్కాటకం:** సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల అప్రమత్తత అవసరం. గృహావసర ఖర్చులు మితిమీరి ఉంటాయి.

**సింహం:** ఆస్తి వివాదాలు పరిష్కారదిశగా ఉన్నట్లు అనిపిస్తాయి. వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కళలు, వైద్య రంగాలలోని వారికి అనుకూలం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ధనలాభం.

**తుల:** అనుకున్న కార్యక్రమాలను నెరవేర్చగలుగుతారు. కుటుంబసభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** మీ శత్రు వర్గం మీపై చేస్తున్న దుష్ప్రచారం కొంత అశాంతికి గురిచేస్తుంది. ప్రయాణాలు.

**ధనుస్సు:** వత్తిడి పని భారంగా వలన శారీరకంగా, మానసికంగా అలసటకు గురి అవుతారు.

**మకరం:** కొంత ఆలస్యమైనా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఆస్తి వివాదాలు పరిష్కారదిశలో ఉంటాయి.

**కుంభం:** మిమ్ములను దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి.

**మీనం:** భూములకు సంబంధించి, స్థిరాస్తులకు సంబంధించి కొన్ని నిర్ణయాలు అమలు చేస్తారు. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# పిడిఎస్ బియ్యం అక్రమ సరఫరాదారుడిపై పిడి యాక్ట్: కృష్ణా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ వాటిని ఇతర మార్కెట్లలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తిపై పిడి యాక్ట్ చట్టాన్ని కృష్ణా జిల్లా పోలీసులు ప్రయోగించారు. పామర్రు గ్రామానికి చెందిన గొట్టపు రమేష్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టిస్తూ బయట మార్కెట్లలో విక్రయిస్తున్నట్లు పోలీసులు ప్రజా ఫిర్యాదుల మేరకు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు. ఈ క్రమంలో ఇప్పటివరకు గన్నవరం, గుడివాడ వన్ టౌన్, పామర్రు, పటమట, గుడివాడ టూ టౌన్, ఆలుమూరు, కోనసీమ జిల్లా, కంకిపాడు పోలీస్ స్టేషన్, గుడివాడ రూరల్, పెనమలూరు, పాలకొల్లు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం రూరల్, ఎలమంచిలి, రావులపాలెం, నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై 21 కేసులు నమోదు అయ్యాయినట్లు గుర్తించారు. 2026 సంవత్సరంలో ఇతనిపై రౌడీ షీట్‌ను తెరిచారు. ఇతనిపై ఇంకా చర్యలు తీసుకోకుండా కేవలం కేసులతో సరిపెడితే ఇతని ప్రవర్తనలో మార్పు రాకపోగా ప్రజాభద్రతకు హానికరం అని గుర్తించి అతనిపై జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000234197, రఘుమండల దాలి నాయుడు, రఘుమండల లక్ష్మి | 1-సెప్టెంబర్-25 రూ. 6,09,310/- ఆరు లక్షల తొమ్మిది వేల మూడు వందల పది రూపాయలు మాత్రమే. 1-సెప్టెంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
59-11 చదరపు గజాలు 49-42 చదరపు మీటర్లు విస్తీర్ణం కలిగిన ఒక స్థలం, దానితో పాటు D.No: 10-1 మరియు అసెస్మెంట్ సంఖ్య 678 కలిగిన RCC భవనం. సర్వే సం. 29-1A భాగం లచ్చయ్యపేట రెవెన్యూ గ్రామం, సీతానగరం మండలం, బొబ్బిలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, పార్వతీపురం మన్యం జిల్లాలో ఉంది. కొలతలు: తూర్పు నుండి పడమర 38 అడుగులు 11.590 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 14 అడుగులు 4.270 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 59-11 చదరపు గజాలు 49-42 చదరపు మీటర్లు. RCC భవనం విస్తీర్ణం 532 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు - C.C. రోడ్డు, పడమర - కుల్లుమట్ల సూకయ్య గారి RCC భవనం, ఉత్తరం - కుల్లుమట్ల పోలమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం - సమీర్ గారి RCC భవనం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000028075, దుంబెరు శ్రీహరి, దుంబెరు శాంతమ్మ | 18-ఆగస్టు-25 రూ. 9,19,503/- తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 28-02-2024 నాటి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం 3805/2024 కలిగిన ఒక రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు ప్రకారం పొందిన ఆస్తి. 285 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం. పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, సీబిల్లిపెద్దవలస పంచాయతీ, సీబిల్లిపెద్దవలస గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నెం. 482లో భాగంగా 1352 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన స్టోన్ ఫౌండేషన్‌తో కలిపి. సబ్ రిజిస్ట్రార్ సాలూరు SRO తో. కింది విధంగా సరిహద్దు:- తూర్పు: వెలగాడ కృష్ణ మూర్తి RCC ఇల్లు, పశ్చిమం: వద్ది సన్యాసిరావు ఖాళీ స్థలం, ఉత్తరం: కెనాల్ మరియు C.C. రోడ్, దక్షిణం: కెనాల్ మరియు C.C. రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001126044, ఐలగ గంగమ్మ, ఐలగ రవికుమార్, ఐలగ గురువులు | 8-జూలై-25 రూ. 5,67,098/- రూ. ఐదు లక్షల అరవై ఏడు వేల తొంభై ఎనిమిది మాత్రమే 8-జూలై-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి కలిగిన నెం.4066/2024 రొంపల్లి గ్రామ పంచాయతీ రామభద్రపురం మండలంలో గ్రామకంఠం సర్వే నెం. 87-1, అసెస్‌మెంట్ నెం.55, డోర్ నెం, 1-55లో 49.11 చ. గజాలు. తూర్పు నుండి పడమర వరకు కొలతలు: 13 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం: 34 అడుగులు. మొత్తం 442 చ.అ. మరియు 49.11 చ.గజాలు అక్కడ ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు తూర్పు: ఐలగ లక్ష్మణ్ యొక్క RCC స్లాబ్ హౌస్, పశ్చిమం: పలికల చిన్నమ్మ యొక్క స్లాబ్ హౌస్, ఉత్తరం: CC రోడ్, దక్షిణం: సిసి రోడ్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000012275, యలగాడ జనార్ధనరావు, యలగాడ జ్యోతి | 8-అక్టోబర్-25 రూ. 11,09,783/- రూపాయలు పదకొండు లక్షల తొమ్మిది వేల ఏడు వందల ఎనభై మూడు మాత్రమే 8-అక్టోబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం SRO పరిధి, బాలగుడబ గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ సర్వే నం. 157 భాగం, రెల్లి వీధి CC రోడ్డు పశ్చిమ వరుస, ఇంటి సం. 3-124, అసెస్మెంట్ నం. 270, విద్యుత్ కనెక్షన్ నం. 411. మొత్తం ఖాళీ స్థలం 211.11 చదరపు గజాలు; గ్రౌండ్ ఫ్లోర్ 1900 చదరపు అడుగులు మరియు 1వ అంతస్తు స్లాబ్ ఇల్లు 1900 చదరపు అడుగులు. అన్ని సౌలభ్య హక్కులతో సహా, దీనికి సరిహద్దులు: తూర్పు - రెల్లి వీధి CC రోడ్డు; పడమర - యలగడ ప్రసాద్ వారి RCC స్లాబ్ ఇల్లు; ఉత్తరం - కొండేటి గురువులు వారి కాంపౌండ్ గోడ; దక్షిణం - విక్రేత వారి RCC స్లాబ్ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000505108, పక్కి అనిల్, పక్కి సునీల్, పక్కి కుని | 7-నవంబర్-25 రూ. 7,43,526/- రూపాయలు ఏడు లక్షల నలభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే 6-నవంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 20-02-24 నాటి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం 3393/2024 కలిగిన ఒక రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు (Settlement Deed) ప్రకారం: 70.66 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం, దానితో పాటు 552 చదరపు అడుగుల RCC ఇల్లు ఇంటి నం. 1-75, అసెస్మెంట్ 100, గ్రామ కంఠం సర్వే నం 15-1 భాగం పరిధిలో ఉన్నది. గ్రామం: పనసభద్ర, పంచాయతీ: పనసభద్ర, మండలం: మక్కువ, జిల్లా: పార్వతీపురం మన్యం. సాలూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ SRO పరిధిలో ఉన్న ఈ ఆస్తికి గల సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: దొనక నిరంజన్ గారి స్లాబ్ ఇల్లు, పడమర: కొరజంగి కుమోదిని గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సి.సి. రోడ్డు, దక్షిణం: R & B రోడ్డు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001445694, అల్లం శ్రీనివాసరావు, అల్లం మానస. | 7-నవంబర్-25 రూ. 9,30,881/- రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఎనభై ఒకటి మాత్రమే 6-నవంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి వివరాలు: మొత్తం 122.77 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన RCC స్లాబ్ ఇల్లు. ఇంటి నంబరు 4-80, అసెస్‌మెంట్ నం 1080. పెదబోగిల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం 229-06 లో ఉన్నది. గ్రామం: సీతానగరం, వార్డు 05, బ్లాక్ 05, దేవర వీధి. గ్రామం సీతానగరం మండలం: సీతానగరం, జిల్లా: పార్వతీపురం మన్యం. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం: బొబ్బిలి, జిల్లా: విజయనగరం. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర 15 అడుగుల 6 అంగుళాలు (4.727 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 71 అడుగులు (21.665 మీటర్లు). మొత్తం స్థల విస్తీర్ణం: 122.77 చదరపు గజాలు. RCC స్లాబ్ ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమర 15 అడుగుల 6 అంగుళాలు (4.727 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 39 అడుగులు (11.895 మీటర్లు). మొత్తం ఇంటి విస్తీర్ణం: 604.5 చదరపు అడుగులు. అడుగులు, తూర్పు: అల్లం తిరుపతి రావు స్లాబ్ హౌస్, పశ్చిమం: గ్రామ పంచాయతీ రోడ్ మరియు కెనాల్, ఉత్తరం: వేదుల సూర్య నారాయణ పెంకుటి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్ మరియు కెనాల్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660000592475, యర్రారపు సువర్ణమ్మ, యర్రారపు అప్పారావు | 25-నవంబర్-25 రూ. 4,11,549/- రూ. నాలుగు లక్షల పదకొండు వేల ఐదు వందల నలభై తొమ్మిది మాత్రమే 24-నవంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
90.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం RCC ఇల్లు కలిగిన D నెం 9-123 అసెస్ట్ నంబర్ 1341 కవర్ చేయబడిన ఎస్ నెం 212-1 అలజంగి రెవెన్యూ గ్రామం బొబ్బిలి మండలం బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్ విజయనగరం జిల్లా RCC స్లాబ్ 456 చ.అ. తూర్పు: యర్రారపు చిన్నయ్య ఆస్తి, పశ్చిమాన కోటిపల్లి రాముయ్య మొదలైన వారి ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్ సైడ్ డ్రైనేజ్, దక్షిణం: పంచాయితీ రోడ్ సైడ్ డ్రైనేజ్

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660002698578, సింగిరెడ్డి జోగినాయుడు, సింగిరెడ్డి సింహాచలం | 4-డిసెంబర్-25 రూ. 10,53,266/- రూ. పది లక్షల యాభై మూడు వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే 2-డిసెంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి నం. 10509/2024, అజ్జాడ గ్రామం మరియు బలిజిపేట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా, బొబ్బిలి ఎస్ఆర్ఓ పరిధి, ఇంటి నెం. 2-48, అసెస్మెంట్ నెం. 358ఎ, అజ్జాడ పంచాయతీ, గ్రామకంఠం, సర్వే నెం. 266. 244.44 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిపై 1000 చదరపు అడుగుల RCC స్లాబ్ ఇల్లు కలిగి ఉన్న ఈ ఆస్తిని (ఈ దస్తావేజులోని 'షెడ్యూల్ II'లో మరింత వివరంగా పేర్కొన్న విధంగా, తాకట్టుదారు అయిన శ్రీమతి సింగిరెడ్డి సింహాచలం భర్త: సింగిరెడ్డి జోగినాయుడు గారు స్వంతం చేసుకున్నారు. ఖాళీ స్థలం 244.44 చదరపు గజాలు మరియు దానిపై 1000 చదరపు అడుగుల RCC స్లాబ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు - అక్కేన తవిటినాడు నాయుడు గారి RCC స్లాబ్ ఇల్లు, పడమర - పోల సత్యం నాయుడు గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం - CC రోడ్డు, దక్షిణం - నాగళ్ళ పోలిరాజు గారి స్లాబ్ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001747746, సిరిపురం ఈశ్వరరావు, సిరిపురం కుమారి | 18-ఆగస్టు-25 రూ. 6,80,637/- రూపాయలు ఆరు లక్షల ఎనభై వేల ఆరు వందల ముప్పై ఏడు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
69.44 చదరపు గజాలు లేదా 58.32 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన స్థలం. నిర్మాణంలో ఉన్న భవనం యొక్క ప్లింత్ ఏరియా విస్తీర్ణం 625 చదరపు అడుగులు లేదా 56.81 చ.మీ. విస్తీర్ణం గలది. సర్వే నం. 69-1, విక్రంపురం రెవెన్యూ గ్రామం పరిధి, కొమరాడ మండలం, పార్వతీపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, పార్వతీపురం మన్యం జిల్లా. తూర్పు: మేరంగి ఆదినారాయణ గారి RCC స్లాబ్ ఇల్లు; పడమర: సిరిపురం వెంకట రమణ గారి RCC స్లాబ్ ఇల్లు; ఉత్తరం: పంచాయతీ C.C. రోడ్డు; దక్షిణం: కాలువ.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002071090, సిర్లాపు పోలిపల్లి, సిర్లాపు చిన్నమ్ములు. | 10-డిసెంబర్-25 రూ. 7,40,242/- రూపాయలు ఏడు లక్షల నలభై వేల రెండు వందల నలభై రెండు మాత్రమే 10-డిసెంబర్-25 నాటికి. | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
47.66 చదరపు గజాల విస్తీర్ణం గల RCC స్లాబ్ ఇల్లు. అసెస్మెంట్ నం: 1090010887. పాతబొబ్బిలి (టి), సర్వే నం. 278/2, పాత ఇంటి నం. 19-27, ప్రస్తుత ఇంటి నం. 18-309, ఎస్‌సి నం. 6736. 19వ బ్లాక్, 6వ వార్డు, చాకల వీధి, ఉత్తర బొబ్బిలి, బొబ్బిలి పురపాలక సంఘం, విజయనగరం జిల్లా, బొబ్బిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి. మొత్తం విస్తీర్ణం: 47.66 చదరపు గజాలు. ప్లింత్ విస్తీర్ణం (నిర్మాణ విస్తీర్ణం): గ్రౌండ్ ఫ్లోర్ 429 చ.అ., మొదటి అంతస్తు 429 చ.అ. తూర్పు: బొండాడ నాగరాజు మరియు నా ఉమ్మడి గోడ; పడమర: యండమూరి మరియు నా ఉమ్మడి గోడ; ఉత్తరం: RCC స్లాబ్ ఇల్లు; దక్షిణం: చందక సన్యాసి గారికి చెందిన RCC స్లాబ్ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000048181, Y. కుప్పయ్య, Y. కోకిల. | 21-జనవరి-25 రూ. 4,37,260/- రూపాయలు నాలుగు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల అరవై మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(శ్రీమతి Y. కోకిల గారి పేరిట నమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు, తేదీ 27-07-2022 / దస్తావేజు నం 2041/2022 ప్రకారం) చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, S.R. పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామ ఖాతాలు, ఎగువ మేడవడ గ్రామ కంఠం, సర్వే నం 201-13 నందు గల ఇంటి స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: గోవిందరాజులు గారి ఇల్లు; పడమర: వెంకటేష్ గారి ఇల్లు; ఉత్తరం: C.C. రోడ్డు; దక్షిణం: పురుషోత్తం నాయుడు గారి భూమి; మధ్య కొలతలు: తూర్పు-పడమర 25 అడుగులు లేదా 7.62 మీటర్లు; ఉత్తరం-దక్షిణం 18 అడుగులు లేదా 5.486 మీటర్లు; మొత్తం 450 చదరపు అడుగులు లేదా 50 చదరపు గజాల ఖాళీ స్థలం; సరిహద్దులు: తూర్పు: గోవిందరాజులు గారి ఇల్లు, పడమర: వెంకటేష్ గారి ఇల్లు, ఉత్తరం: C.C. రోడ్డు, దక్షిణం: పురుషోత్తం నాయుడు గారి భూమి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002279749, జె. చిలకమ్మ, జె. సుధాకర్ | 17-అక్టోబర్-25 రూ. 6,55,575/- ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(జె. సుధాకర్ గారి పేరిట నమోదు చేయబడిన సవరణ దస్తావేజు దస్తావేజు నం 4533/2023, తేదీ 21-11-2023 ప్రకారం) చిత్తూరు జిల్లా - కార్వేటినగరం ఉప-జిల్లా, S.R. పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామ ఖాతాలు - R.C.C. ఇల్లు మరియు స్థలం - సర్వే సంఖ్య 99/1M-సరిహద్దులు: కొలతలు: తూర్పు నుండి పడమర: 34.5 అడుగులు లేదా 10.515 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం: 21 అడుగులు లేదా 6.400 మీటర్లు. మొత్తం 724.5 చదరపు అడుగులు లేదా 80.5 చదరపు గజాల స్థలం, ఇందులో నిర్మించిన R.C.C. ఇల్లు, కొలతలు తూర్పు నుండి పడమర 24.6 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 17.9 అడుగులు, విస్తీర్ణం 440.34 చదరపు అడుగులు; నిర్మాణాలతో మరియు అమరికలతో సహా. తూర్పు: C.C. రోడ్డు, పడమర: T. శోభ ఖాళీ స్థలం, ఉత్తరం: P. సెల్వి ఇల్లు, దక్షిణం: P. సెట్టియ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000021450, N. పరదేశయ్య, N. నవీన్ కుమార్, N. మురగమ్మ | 29-ఏప్రిల్-25 రూ. 6,88,098/- ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(N. నవీన్ కుమార్ గారికి అనుకూలంగా నమోదు చేయబడిన అమ్మకపు దస్తావేజు సంఖ్య 3739/2022, తేదీ 06.12.2022 ప్రకారం) ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, శ్రీరంగరాజపురం మండలం, D. K. మర్రిపల్లె గ్రామ ఖాతాలు, సర్వే నం. 18/16 - ఖాళీ స్థలం. మధ్యలో.. ఈ కొలతలు: తూర్పు నుండి పడమర: 24 అ. లేదా 7.315 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 23.అ. లేదా 7.0104 మీ. కొలతలు 552 చ.అ. లేదా 61.33 చ.గ. స్థలం, తూర్పు: ఇంద్రాణి ఇల్లు, పడమర: మునిరాజు ఇల్లు, ఉత్తరం: రాధమ్మ ఇల్లు, దక్షిణం: వీధి

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000082093, Y లలిత, Y రంజిత్, Y రామ్ చరణ్ | 29-ఏప్రిల్-25 రూ. 6,09,940/- ఆరు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప జిల్లా, SR పురం, కటకాపల్లి గ్రామం ఖాతా హెచ్‌డి నెం. 6-1 గల RCC ఇల్లు. సర్వే నెం. 224/16లో ఉన్న ఈ ఆస్తికి సరిహద్దులు: తూర్పు నుండి పడమర 29 అడుగులు లేదా 8.839 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 22 అడుగులు (లేదా 6.705 మీటర్లు) కొలతలతో, మొత్తం 638 చదరపు అడుగులు (లేదా 70.88 చదరపు గజాలు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. ఈ స్థలంలో తూర్పు నుండి పడమర 29 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 22 అడుగులు లేదా 6.705 మీ. కొలతలతో, మొత్తం 638 చ.అ లేదా 7089 చ.గజాల విస్తీర్ణంలో RCC ఇల్లు నిర్మించబడింది; ఈ ఆస్తిలో ఉన్న ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి కూడా ఇందులో చేర్చబడ్డాయి. సరిహద్దులు: తూర్పు - B వనిత గారి ఇల్లు; పడమర - Y దాణెమ్మ గారి ఖాళీ స్థలం; ఉత్తరం - Y చిల్లయ్య గారి ఇల్లు; దక్షిణం - వీధి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000076495, K గౌరి, C నవీన్ కుమార్ | 3-అక్టోబర్-25 రూ. 8,20,195/- ఎనిమిది లక్షల ఇరవై వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, గంగాధర నెల్లూరు మండలం, నెల్లిపల్లి గ్రామ ఖాతాలు, బొక్కిగానిపల్లి గ్రామం, గ్రామకంఠం, సర్వే నం. 666లో గల ఇంటి స్థలం మరియు RCC ఇల్లు HD నం. 14A/24 ప్రకారం. సరిహద్దులు: తూర్పు నుండి పడమర 40 అడుగులు లేదా 12.192 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 35 అడుగులు లేదా 10.668 మీటర్లు. స్థల విస్తీర్ణం 1400 చదరపు అడుగులు లేదా 155.55 చదరపు గజాలు కాగా, అందులో 618.75 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు, దాని అనుబంధ నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. తూర్పు: వీధి, పడమర: వీధి, ఉత్తరం: శ్రీనివాసులు ఆచారి గారి ఇల్లు, దక్షిణం: గుట్ట.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 17660000060160, ఈశ్వర బాబు K, దీప K, లక్ష్మీనందం K, | 1-జూలై-25 రూ. 2,37,198/- రెండు లక్షల ముప్పై ఏడు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే 25-జూన్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి వివరాలు: చిత్తూరు జిల్లా - చిత్తూరు ఉప జిల్లా - చిత్తూరు జిల్లా పరిషత్ - గంగాధర నెల్లూరు మండలం - నెల్లిపల్లి గ్రామ పంచాయతీ - నెల్లిపల్లి గ్రామ ఖాతాలు - సిర్కార్ - మెట్ట భూమి - సర్వే నం. 666. విస్తీర్ణం: 0-13 సెంట్లు లేదా 0-052 హెక్టార్లు. ఇందులో రెండు అంతస్తుల RCC పైకప్పు గల నివాస భవనం డోర్ నం. 15-3) కూడా కలిసి ఉంది. స్థలం మరియు భవనం కొలతలు: తూర్పు-పడమర: ఉత్తర వైపున 56 అడుగులు, దక్షిణ వైపున 55 అడుగులు. ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపున 106 అడుగులు, పడమర వైపున 100 అడుగులు. మొత్తం విస్తీర్ణం: 5662.80 చదరపు అడుగులు లేదా 629.20 చదరపు గజాలు. భవన విస్తీర్ణం: 1496 చదరపు అడుగులు. గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం. మొదటి అంతస్తు విస్తీర్ణం 1496 చదరపు అడుగులు. తూర్పు: రహదారి (దాస్తా), పడమర: మార్కొండయ్య మరియు యోగానంద పిళ్లైల ఖాళీ స్థలం, ఉత్తరం: చిత్తూరు-పుత్తూరు రహదారి, దక్షిణం: రాజమ్మ గారి పట్టా భూమి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002402149, T. మంజుల, V. నవీన్, T. దేవరాజులు. | 8-జూలై-25 రూ. 6,96,513/- రూపాయలు ఆరు లక్షల తొంభై ఆరు వేల ఐదు వందల పదమూడు మాత్రమే 8-జూలై-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(V. నవీన్ గారికి అనుకూలంగా నమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు నం 4520/2023, తేదీ 22.11.2023 ప్రకారం): చిత్తూరు జిల్లా - చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా - చిత్తూరు Z.P. - గంగాధర నెల్లూరు మండలం - కోటగారం గ్రామ పంచాయతీ & గ్రామ ఖాతాలు - ఎల్లేరి గ్రామం - సర్వే నం. 307 - R.C.C. గృహం మరియు ఖాళీ స్థలం. సరిహద్దులు: ఈ స్థలంలో ఉత్తర వైపున తూర్పు నుండి పడమర దిశగా కొలత 27 అడుగులు (లేదా 8.235 మీటర్లు); దక్షిణ వైపున తూర్పు నుండి పడమర దిశగా 20 అడుగులు లేదా 6.1 మీటర్లు; రెండు వైపులా ఉత్తరం నుండి దక్షిణం దిశగా 27 అడుగులు లేదా 8.235 మీటర్లు కలిగి ఉంది. మొత్తం స్థల విస్తీర్ణం 634.5 చదరపు అడుగులు లేదా 70.5 చదరపు గజాలు. ఈ స్థలంలో నిర్మించిన R.C.C. గృహం యొక్క కొలతలు: ఉత్తర వైపున తూర్పు నుండి పడమర దిశగా 27 అడుగులు; దక్షిణ వైపున తూర్పు నుండి పడమర దిశగా 20 అడుగులు; రెండు వైపులా ఉత్తరం నుండి దక్షిణం దిశగా 27 అడుగులు; మొత్తం విస్తీర్ణం 634.5 చదరపు అడుగులు. ఈ ఆస్తితో పాటు అందులోని నిర్మాణాలు మరియు అమరికలు కూడా మొదలైనవి., తూర్పు: రుక్కమ్మ గారి ఖాళీ స్థలం, పడమర: పి. పెద్దప్ప గారి ఇల్లు, ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000010841, పారి యేసుదాసు, పారి నరసమ్మ | 3-అక్టోబర్-25 రూ. 8,34,156/- రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల నూట యాభై ఆరు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఒంగోలు ఆర్‌డి దరి ఎస్‌డి దొనకొండ మండలం, పశ్చిమ ఖంభంపాడు గ్రామ పంచాయతీ పరిధి, పశ్చిమ ఖంభంపాడు గ్రామకంఠం, D. No. 257, విస్తీర్ణం 97 చదరపు గజాలు, అసెస్మెంట్ నం 195, ఇంటి నెం. 1-87 A. సరిహద్దుల లోపల, రాకపోకల మరియు ఇతర హక్కులతో కూడిన 97 చదరపు గజాల స్థలం గల ఆస్తి., తూర్పు: పారి జయరావు గారి ఇల్లు, పడమర: పారి నరసింహాలు గారి ఇల్లు, ఉత్తరం: రాకపోకల దారి, దక్షిణం: సిమెంట్ రోడ్డు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000354413, పైడిపోగు యర్రయ్య, పైడిపోగు సంపతమ్మ | 4-డిసెంబర్-24 రూ. 5,09,838/- రూపాయలు ఐదు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే 13-నవంబర్-24 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ప్రకాశం జిల్లా, మార్కాపురం రెవెన్యూ విభాగం, దర్శి ఉప-విభాగం, దొనకొండ మండలం, రాగమక్కపల్లె గ్రామ పంచాయతీ, రాగమక్కపల్లె గ్రామం, D. No. 201/2, అసెస్మెంట్ నం 632, ఇల్లు మరియు స్థలం. సరిహద్దుల లోపల, రాకపోకల మరియు ఇతర హక్కులతో కూడిన Ac. 0-02 1/2 సెంట్లు లేదా 121 చదరపు గజాలు లేదా 101.15 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం., తూర్పు: పైడిపోగు జాన్ సుందరం గారి ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పైడిపోగు మోహన రావు గారి ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23630000030253, K ధనంజయ, K యువరాణి | 24-డిసెంబర్-24 రూ. 6,58,502/- ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప-జిల్లా, బంగారుపాలెం మండలం. పెరుమళ్ళపల్లి గ్రామ పంచాయతీ, తంబాకుప్పం గ్రామ ఖాతాల మజరా, పెరుమళ్ళపల్లి గ్రామం, గ్రామకంఠం, సర్వే నం. 265/1 - ఖాళీ స్థలం. ఈ స్థలం తూర్పు నుండి పడమర 36 అడుగులు (లేదా 10.98 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 21 అడుగులు (లేదా 6.14 మీటర్లు) కొలతలతో, మొత్తం 756 చదరపు అడుగులు (లేదా 84 చదరపు గజాలు) విస్తీర్ణం కలిగి ఉంది. స్థలం సరిహద్దులు: తూర్పు - రహదారి, పడమర - సుబ్బయ్య గారి ఇల్లు, ఉత్తరం - హరిత గారి ఇల్లు, దక్షిణం - రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22630000069261, V రమాదేవి, V శ్రీనివాసులు | 8-మే-25 రూ. 8,76,796/- ఎనిమిది లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 8-మే-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప-జిల్లా, బంగారుపాలెం మండలం, నలగంపల్లి గ్రామ పంచాయతీ, 174 నలగంపల్లి గ్రామ ఖాతాల మజరా, మల్లేశ్వరం, గ్రామకంఠం, సర్వే నం. 400/1 - ఖాళీ స్థలం. ఈ స్థలం తూర్పు నుండి పడమర 40.5 అడుగులు (లేదా 12.34 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 31.5 అడుగులు (లేదా 9.60 మీటర్లు) కొలతలతో, మొత్తం 1277.75 చదరపు అడుగులు (లేదా 141.75 చదరపు గజాలు) విస్తీర్ణం కలిగి ఉంది. ఖాళీ స్థలం (గజాలు) తూర్పు: ధనమ్మ గారి ఇల్లు, పడమర: సి.సి. రోడ్డు, ఉత్తరం: టి. బాబు గారి ఇల్లు, దక్షిణం: టి. షణ్ముగం గారి ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23630000024624, వి. అశోక్ బాబు, వి. వసంత | 1-సెప్టెంబర్-25 రూ. 8,79,997/- రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై ఏడు మాత్రమే 1-సెప్టెంబర్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప-జిల్లా మరియు మండలం, ముంగరమాదుగు గ్రామ పంచాయతీ (GP) నం. 173, జంబువారిపల్లి గ్రామం, ఖాతా సర్వే నం. 86/1. ఇంటి నం. 1-45 గల RCC ఇల్లు మరియు స్థలం. దీని సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు నుండి పడమర 40 అడుగులు (లేదా 12.01 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 45 అడుగులు (లేదా 13.50 మీటర్లు). మొత్తం విస్తీర్ణం 1800 చదరపు అడుగులు లేదా 200 చదరపు గజాలు. ఆర్‌సిసి ఇల్లు విద్యుత్ కనెక్షన్ నం. 636 గల 624 చదరపు అడుగుల RCC భవనం, ఇతర నిర్మాణాలు మరియు అమరికలతో సహా. సరిహద్దులు: తూర్పు: వి. వసంత గారి స్థలం, పడమర: వి. జయపాల్ గారి భూమి, ఉత్తరం: వీధి, దక్షిణం: వి. ధనపాల్ గారి భూమి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23630000024064, పి. బాబు, పి. సుకవేణి | 31-జనవరి-25 రూ. 6,33,396/- రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల తొంభై ఆరు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, బంగారుపాలెం ఉప-జిల్లా మరియు మండలం, పెరుమళ్ళపల్లి గ్రామ పంచాయతీ, తంబాకుప్పం గ్రామం ఖాతాలు, పెరుమళ్ళపల్లి గ్రామకంఠం, సర్వే నం. 265/1. RCC ఇల్లు మరియు ఖాళీ స్థలం. దీని సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు నుండి పడమర 30 అడుగులు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 50 అడుగులు. లేదా 15.25 మీటర్లు. 1500 చదరపు అడుగులు లేదా 167 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం మరియు అందులో నిర్మించిన R.C.C. ఇల్లు; దీని కొలతలు: తూర్పు నుండి పడమర 30 అ. లేదా 27 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 32 అడుగులు; మొత్తం 864 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఈ R.C.C. ఇల్లు, దానితో పాటు ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి. సరిహద్దులు: తూర్పు - ప్రకాష్ ఇల్లు, పడమర - సుధాకర్ ఇల్లు, ఉత్తరం - రామకృష్ణయ్య స్థలం, దక్షిణం - వీధి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660000855550, విశ్వనాథపురం హరి, వానిపెంట వెంకట నారాయణమ్మ. | 13-నవంబర్-24 రూ. 5,69,599/- ఐదు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే 14-అక్టోబర్-24 నాటికి. | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(తేదీ 14-03-2023 నాటి బహుమతి దస్తావేజు డిడిపిసి నం. డాక్యుమెంట్ సంఖ్య 931/2023 ప్రకారం) ఇంటి ఆస్తి, డోర్ నెం. 1/85 కలిగి ఉంది. ఇది R.C.C. పైకప్పు కలిగిన ఇల్లు; అన్నలూరు గ్రామం, అన్నలూరు గ్రామ పంచాయతీ, మైదుకూరు మండలం, మైదుకూరు ఉప-జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప జిల్లా పరిధిలో ఉంది. అన్నలూరు గ్రామ ఖాతా ఫైలు ప్రకారం సర్వే నెం. 200లో మొత్తం 169.4 చదరపు గజాల విస్తీర్ణం కలిగి ఉంది. స్థలం కొలతలు: సర్వే నెం. 200లో 0.031/2 సెంట్ల (లేదా) 169.4 చదరపు గజాల విస్తీర్ణం, అన్ని రకాల సుఖభోగపు హక్కులతో సహా. R.C.C. భవన కొలతలు: తూర్పు నుండి పడమర 20 అడుగులు (లేదా) 6.096 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం 14.4 అడుగులు (లేదా) 4.389 మీటర్లు. మొత్తం నిర్మాణం 288 చదరపు అడుగులు (R.C.C.). సరిహద్దులు: తూర్పు - బోదోళ్ల చంద్రయ్యుడు & చంద్రకు చెందిన ఇల్లు, పడమర - సైపేట రమణయ్యకు చెందిన ఇల్లు, ఉత్తరం - దారి, దక్షిణం - దారి & బహిరంగం స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 24660002237567 & 23660000978918, శెశెట్టి సురేష్ బాబు, శెశెట్టి భాగ్యలక్ష్మి | 3-అక్టోబర్-25 రూ. 4,95,345/- నాలుగు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే & రూ. 9,85,699/- తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి) | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గృహ ఆస్తి, డోర్ నెం. 11-1-163/1 కలిగి ఉంది; RCC పైకప్పు కలిగిన ఇల్లు; రవ వార్డు, నివాస ప్రాంతం, గుంతపల్లి పంచాయతీ, బద్వేల్ మండలం, బద్వేల్ ఉప-జిల్లా, Y.S.R. కడప రిజిస్ట్రేషన్ జిల్లా, Y.S.R. కడప జిల్లా. గుంతపల్లి గ్రామం, గంజ్ల వీధి ఖాతాలు పొలాలు సర్వే నెం. 546లో ఉంది. మొత్తం విస్తీర్ణం ఎక. 193.6 చదరపు గజాలు; అసెస్మెంట్ నం 1123022624. స్థల కొలతలు: సర్వే నెం. 546లో ఉన్న మొత్తం 1.64 సెంట్ల విస్తీర్ణం నుండి 0.04 సెంట్లు (లేదా) 193.6 చదరపు గజాల విస్తీర్ణం; అన్ని సుఖభోగపు హక్కులతో సహా. RCC భవన కొలతలు: తూర్పు నుండి పడమర: 22 అడుగులు (లేదా) 6.705 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం: 46 అడుగులు (లేదా) 14.020 మీటర్లు. మొత్తం నిర్మాణం: 1012 చదరపు అడుగులు (RCC). సరిహద్దులు: తూర్పున: పొదమేకల చిన్న మునెయ్యకు చెందిన ఇల్లు; పడమరన: శెశెట్టి సుబ్బరాయుడుకి చెందిన స్థలం; ఉత్తరాన: 3 అడుగుల వెడల్పు గల మురుగు కాలువ; దక్షిణంన: రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660001232405, మందాల శాంతమ్మ, మందాల చెన్నయ్య | 4-ఏప్రిల్-25 రూ. 7,40,942/- రూపాయలు ఏడు లక్షల నలభై వేల తొమ్మిది వందల నలభై రెండు మాత్రమే 26-మార్చి-25 నాటికి) | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గృహ ఆస్తి, డోర్ నెం. 2-106 మరియు అసెస్‌మెంట్ నెం. 227 కలిగి ఉంది. ఇది RCC పైకప్పు కలిగిన ఇల్లు. స్థల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: వెంకటాపురం గ్రామ పరిధిలో ఖాతాలు ప్రభలవీదు పంచాయతీ, B. కోడూరు మండలం, బద్వేల్ ఉప-జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, Y.S.R. కడప జిల్లాలో ఈ ఆస్తి ఉంది. డోర్ నెం. 8-2లో, మొత్తం ఎక.15.78 సెంట్ల విస్తీర్ణంలోంచి ఎక.7.89 సెంట్లు, ఆ 7.89 సెంట్ల విస్తీర్ణంలోంచి 0.02 సెంట్లు 97 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ ఆస్తి ఉంది. స్థల కొలతలు మరియు RCC పైకప్పు కలిగిన ఇంటి వివరాలు: తూర్పు నుండి పడమర 19.1 అడుగులు (లేదా) 05.78 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం 45 3/4 అడుగులు (లేదా) 13.86 మీటర్లు. డోర్ నెం. 8-2లో ఉన్న ఈ 0.02 సెంట్ల (లేదా 97 చదరపు గజాల) విస్తీర్ణానికి సంబంధించిన అన్ని సుఖభోగ హక్కులు దీనికి వర్తిస్తాయి. సరిహద్దులు: తూర్పు - మందాల కృష్ణయ్యకు చెందిన స్థలం; పడమర - మందాల రమేష్‌కు చెందిన స్థలం; ఉత్తరం - రహదారి; దక్షిణం - మందాల కృష్ణయ్యకు చెందిన స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660000169051, కడప రామక్క, కడప ప్రభాకర్ | 29-ఏప్రిల్-25 రూ. 3,45,820/- రూపాయలు మూడు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గృహ ఆస్తి, డోర్ నెం. కలిగి ఉంది. 8/137, RCC పైకప్పు కలిగిన ఇల్లు, నివాస ప్రాంతం యొక్క లోపలి వైపున నెలకొని ఉంది. వరదాయపల్లి గ్రామం, సద్యాలంపేట గ్రామ ఖాతా & గ్రామ పంచాయతీ, మైదుకూరు మండలం, మైదుకూరు ఉప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, Y.S.R. కడప జిల్లా. సద్యాలంపేట గ్రామ ఖాతా పొలాలు సర్వే నం. 578, మొత్తం విస్తీర్ణం: 181.55 చదరపు గజాలు. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర: 43.00 అడుగులు (లేదా) 65.20 లింకులు (లేదా) 13.00 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 438.00 అడుగులు (లేదా) 57.60 లింకులు (లేదా) 11.52 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: 181.55 చదరపు గజాలు. RCC పైకప్పు గది కొలతలు: తూర్పు నుండి పడమర: 25 అడుగులు లేదా 7.62 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం: 12 అడుగులు లేదా 3.65 మీటర్లు. మొత్తం నిర్మాణం: 300 చదరపు అడుగులు (RCC). సరిహద్దులు: తూర్పు: వీధి రహదారి; పడమర: వీధి రహదారి; ఉత్తరం: కడప రాముడు గారి ఇల్లు; దక్షిణం: కడప రాజు గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22660001277422, చాకలి కృష్ణ, చాకలి గీతాంజలి | 18-జూలై-24 రూ. 10,99,619/- పది లక్షల తొంభై తొమ్మిది వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే 17-జూలై-24 నాటికి | 20-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
H.No. 1-238 కలిగిన గృహ ఆస్తి; ఇటుకులపల్లి గ్రామ పంచాయతీ, అనంతపురం గ్రామీణ మండల పరిధిలో, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా (RD) మరియు ఎస్‌ఆర్‌డి అనంతపురం గ్రామీణ ఉప రిజిస్ట్రార్ జిల్లా (SRD) పరిధిలో, ఈ క్రింది వివరణలతో ఉంది. మధ్య కొలతలు: తూర్పు-పడమర: 34 అడుగులు లేదా 10.36 మీటర్లు, ఉత్తర-దక్షిణ: 35 అడుగులు లేదా 10.67 మీటర్లు; తూర్పు: రహదారి, పడమర: ముతలమ్మ గారి ఇల్లు, ఉత్తరం: రహదారి, దక్షిణం: మంగళ్ పెద్దక్క గారి ఖాళీ స్థలం.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22660000070348, బోగ్గు భార్గవ, బోగ్గు భారతి | 8-జూలై-25 రూ. 6,44,707/- రూపాయలు ఆరు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల ఏడు మాత్రమే 8-జూలై-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ D. No. 1-243, 1వ వార్డు, ఇటికలపల్లి, అనంతపురం జిల్లా - 515001, పాపంపేట వీధి లోపలి భాగం, అనంతపురం పట్టణం మరియు పురపాలక సంఘం, అనంతపురం ఉప జిల్లా, అనంతపురం జిల్లా పరిధిలో ఉంది. H. No. 1-243, సర్వే నం. 271-2 కింద నమోదు చేయబడింది. విస్తీర్ణం: 4.53 సెంట్లు (219.33 చదరపు గజాలు). స్థల కొలతలు: తూర్పు నుండి పడమర 47 అడుగులు లేదా 14.32 మీటర్లు; ఉత్తరం నుండి దక్షిణం 42 అడుగులు లేదా 12.80 మీటర్లు. ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమర 47 అడుగులు; ఉత్తరం నుండి దక్షిణం 42 అడుగులు (1974 చదరపు అడుగులు). తూర్పు: గంగాధర్ గారి ఇల్లు, పడమర: కాసిం వలి గారి ఇల్లు, ఉత్తరం: రహదారి, దక్షిణం: హరి గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660000672563, కోదూరి శ్రీకాంత్, కోదూరి రమ్య | 11-జూన్-25 రూ. 7,62,320/- ఏడు లక్షల అరవై రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే 04-జూన్-2025 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
SPSR నెల్లూరు జిల్లా - నెల్లూరు R.D. - కావలి S.R. - ఉలవపాడు మండలం - చాకిచర్ల గ్రామ పంచాయతీ పరిధి - చాకిచర్ల మజరా - వినపట్నపుపాలెం గ్రామం, సర్వే నం. 31 - అసెస్‌మెంట్ నం. 906 గృహం మరియు స్థలం. దీనికి గల సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 20 అంకణములు లేదా 160 చదరపు గజముల స్థలం ఉంది; ఇందులో అన్ని అమరికలు (fixtures) మరియు సుఖభోగపు హక్కులతో కూడిన 276 చదరపు అడుగుల RCC గృహం ఉంది. తూర్పు: దారి (Passage). పడమర: పంచాయతీ రహదారి, ఉత్తరం: వాయల నరసమ్మ వారి గృహం, దక్షిణం: కుర్రు పావన్ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22660001205779, చెవురి ప్రసాద్, చెవురి సుభాషిణి | 22-ఆగస్టు-25 రూ. 6,28,593/- రూపాయలు ఆరు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ప్రకాశం జిల్లా - సింగరాయకొండ ఉప-విభాగం (S.D.) - జరుగుమల్లి మండలం - K. బిట్రగుంట గ్రామ పంచాయతీ - K. బిట్రగుంట గ్రామం, సర్వే నం. 476 - 143 చదరపు గజాల స్థలం. దీని సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఈ సరిహద్దుల లోపల, రాకపోకల మరియు ఇతర హక్కులతో కూడిన 143 చదరపు గజాలు (లేదా 120.12 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల స్థలం. తూర్పు: రహదారి, పడమర: వల్లేపు అంజమ్మ గారి ఇల్లు, ఉత్తరం: రహదారి, దక్షిణం: యాతగిరి స్వామి గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22660001200938 & 23660001599773, తలారి భాస్కర్, T. భవాని | 6-ఆగస్టు-25 రూ. 8,84,315/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల మూడు వందల పదిహేను మాత్రమే) & రూ. 283459/- రూపాయలు రెండు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల యాభై తొమ్మిది మాత్రమే 5-ఆగస్టు-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం గ్రామీణ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో, ఇట్టుకలపల్లి గ్రామ పంచాయతీ హద్దులలోని ఇట్టుకలపల్లి గ్రామ పొలంలో ఈ ఆస్తి నెలకొని ఉంది. దీని వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: సర్వే నం. 361/2, విస్తీర్ణం 0.19 ఎకరాలు (Paiki 0.03, 0.012), ఖాతా నం. 338, ఇంటి నం. 1-62, అసెస్మెంట్ నం. 673, HSC నం. 7123108000806. దీనికి సరిహద్దులు: తూర్పు - దస్తావేజు రాసిచ్చిన వారి (తలారి వెంకటరాముడు) మిగిలిన భూమి; దక్షిణం - రహదారి; పడమర - కాటమయ్య గారి దొడ్డి; ఉత్తరం - రహదారి. కొలతలు: తూర్పు-పడమర 50 అడుగులు (లేదా 15.24 మీటర్లు), ఉత్తరం-దక్షిణం 26 1/2 అడుగులు (లేదా 8.07 మీటర్లు). ఇంటి విస్తీర్ణం 435 చదరపు అడుగులు. మొత్తం ఆస్తి విస్తీర్ణం 147.22 చదరపు గజాలు. సరిహద్దుల వివరాలు: తూర్పు - దస్తావేజు రాసిచ్చిన వారి (తలారి వెంకటరాముడు) మిగిలిన భూమి; పడమర - కటమయ్య గారి దొడ్డి; ఉత్తరం - రహదారి; దక్షిణం - రహదారి.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660001291923, మందాల మురళి కృష్ణ, మందాల అశ్విని | 28-మే-25 రూ. 8,18,241/- ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల నలభై ఒకటి రూపాయలు మాత్రమే 27-మే-25 నాటికి | 21-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 28-06-2023 నాటి బహుమతి దస్తావేజు (Gift Deed) సంఖ్య 7465/2023 ప్రకారం, ఇంటి నం. 4-113 కలిగిన గృహ ఆస్తి, అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, ఇట్టుకలపల్లి గ్రామంలో నెలకొని ఉంది. ఇది అనంతపురం గ్రామీణ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వస్తుంది. దీని వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఇంటి నం. 4-113, అసెస్మెంట్ నం. 713, సర్వే నం. 216/1 Paiki విస్తీర్ణం: ఎక. 0-02 ఎకరాలు (సెంట్లు) లేదా 96.66 చదరపు గజాలు. కొలతలు: తూర్పు-పడమర వైపు: 30 అడుగులు లేదా 9.5 మీటర్లు, ఉత్తర-దక్షిణ వైపు: 29 అడుగులు లేదా 8.84 మీటర్లు. సరిహద్దులు: తూర్పు: కుమ్మర కటమయ్య విక్రయించిన చాకలి పెద్దన్న స్థలం, పడమర: దారి (రస్తా), ఉత్తరం: సాకే ననపయ్య దొడ్డి, దక్షిణం: బి. ముత్యాలన్న విక్రయించిన ఇతరుల స్థలాలు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 24630000015850, కనపర్తి ఏడుకొండలు, కనపర్తి ఆదిలక్ష్మమ్మ. | 22-ఆగస్టు-25 రూ. 7,97,861/- రూపాయలు ఏడు లక్షల తొంభై ఏడు వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి. | 23-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
SPSR నెల్లూరు జిల్లా, నెల్లూరు R.D., కందుకూరు S.D., పొన్నలూరు మండలం, కోటపాడు గ్రామ పంచాయతీ పరిధి, బలిరెడ్డిపాలెం గ్రామం, కోటపాడు రెవెన్యూ గ్రామకంఠం, సర్వే నం. 95/4 నందు గల ఆస్తి. ఈ సరిహద్దుల లోపల, రాకపోకల మరియు అన్ని ఇతర హక్కులతో కూడిన 2160 చదరపు అడుగులు లేదా 30 గడీలు లేదా 240 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రహదారి, పడమర: వేల్పుల పెద్ద మాలకొండయ్య ఇల్లు, ఉత్తరం: ప్రధాన రహదారి, దక్షిణం: కనపర్తి నారాయణ ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 22660000696700, తలపుల బాబర్ వలి, తలపుల అఫ్రపున్నీసా. | 7-మార్చి-25 రూ. 10,97,628/- పది లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే తేది: 24-ఫిబ్రవరి-2025 నాటికి | 23-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా - మదనపల్లి ఉప-జిల్లా, మదనపల్లి మండలం ఒ మున్సిపాలిటీ పరిధి, B.K. పల్లి గ్రామం - వార్డు నం. 4, చలపతిరావు కాలనీ - D.No. IV-82-11 - సర్వే నం. 276/B/1. ప్లాట్ నం. 26 నందు గల స్థిరాస్తి (ఇల్లు) యొక్క పూర్తి మొత్తం అదంతా. హద్దులు: తూర్పు నుండి పడమర 19 అడుగులు (లేదా 5.89 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 25 అడుగులు (లేదా 7.75 మీటర్లు) కొలతలు కలిగి, మొత్తం 52.77 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన R.C.C. గృహం. తూర్పు: ప్లాట్ నం. 27, పడమర: ప్లాట్ నం. 25, ఉత్తరం: చలపతిరావు కాలనీ రోడ్డు, దక్షిణం: సందు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం), 23660002169346, C అన్నపూర్ణ, C మహాదేవన్, చేతుపట్టి జ్యోతినాథ్ | 26-సెప్టెంబర్-2025 రూ. 5,50,244/- ఐదు లక్షల యాభై వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే తేది: 25-సెప్టెంబర్-2025 నాటికి | 23-మార్చి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ చిత్తూరు జిల్లా - బంగారుపాల్యం ఉప-జిల్లా, బంగారుపాల్యం మండలం - జొన్నగురుకుల గ్రామ పంచాయతీ - మత్యం గ్రామ ఖాతాలు - చెంగనపల్లి - సర్వే నం. 13/3 నందు గల ఆస్తి. హద్దులు: తూర్పు నుండి పడమర 27.7 అడుగులు (లేదా 6.18 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 37.9 అడుగులు (లేదా 11.37 మీటర్లు) కొలతలు కలిగి ఉంది. 860.33 చదరపు అడుగులు (లేదా 95.59 చదరపు గజాలు) విస్తీర్ణం కలిగిన RCC గృహం, దానితో పాటు ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి. తూర్పు: సంధు దారి మరియు C. రామయ్య గారి ఇల్లు; పడమర: C. విజయ భాస్కర్ గారి స్థలం; ఉత్తరం: CC రోడ్డు; దక్షిణం: కాలువ మరియు రేవతి గారి భూమి.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 20026 సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 25.03.2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


వార్త

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్నవాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.

- రోజర్

# యుద్ధం తెచ్చిన కష్టాలు

పశ్చిమాసియాలో ముప్పిరిగొన్న యుద్ధ పరిణామాలు యావత్ భారత్‌దేశాన్నీ సంక్షోభంలోకి నెట్టివేశాయి. ఏదో పెట్రోలియం, గ్యాస్ ఉత్పత్తుల కొరత వలనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఏలినవారు అంగీకరించడం లేదు. అదృష్టం కొద్దీ హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సౌహార్ద్ర సహాయంతో ఎల్పీజీ నౌకలు 'జగ్‌వసంత్' 'ఫైన్ గ్యాస్' ఎల్పీజీ నౌకలు బయలు దేరాయి. మొన్నటికిమొన్న ఒక ఎల్పీజీ మంగుళూరు పోర్టుకు వచ్చిందన్న సమాచారం కేంద్రప్రభుత్వంవెల్లడించగానే భారత్‌లో ఏ రకమైన గ్యాస్ ఉత్పత్తుల కొరత ఉండబోదని జనులంతా ఎగిరి గంతేశారు. తాత్కాలికంగా అమెరికా యుద్ధ విరమణ సంకేతాలు పంపడంతో మరింత కేరింతలు కొట్టారు. నేడోరేపో రోడ్డు పక్క హోటళ్లు తెరుస్తారని, ఇకపై 'గ్యాస్' సిలిండర్ అదనపు వసూళ్లు నిలిచిపోతాయని సంబరపడిన వారికీ చేదు అనుభవం ఎదురైంది. ఎక్కడ్నించి ఏవిధమైన నౌకలు ఏ రకమైన పెట్రోలియం ఉత్పత్తులు తెచ్చినా భారత్‌లోని వంటగ్యాస్ సంక్షోభం ముగిసిపోయినట్లన్న నమ్మకం కుదరడం లేదు. మొన్న ఫిబ్రవరి 28 కన్నా ముందు పరిస్థితులు చూడగలమన్న ఆశ కూడా లేదు. యుద్ధం ప్రారంభం కాగానే ప్రభుత్వమే గ్యాస్ సిలిండర్ల ధర పెంచేసింది. ఆతర్వాత క్రూడాయిల్ ధరలను ఇరాన్ పెంచేసింది. పైగా ఇప్పుడు 'హార్మూజ్' పన్నులు కూడా జతయితే తడిసి మోపెడవుతాయి. ట్రంప్ చెప్పారని రష్యా వద్ద చమురు కొనుగోలు ఆపేసిన భారతదేశం మళ్లీ ఆయన అనుమతితోనేచమురు ఉత్పత్తులను రష్యా నుంచి కొనుగోలు చేస్తోంది. ఒకసారి తమ ఉత్పత్తులు కాదని వెళ్లిపోయి మళ్లీ ఆశ్రయించిన భారత్‌కు చమురు ధరలో రాయితీ లేకుండాపోయింది. దేశంలో ఇంధనకొరత లేదని ఎవరెన్ని చెప్పినా మంగళవారం రాజ్యసభలో మోడీప్రసంగం విన్న ప్రజలు పెట్రోలియం ఉత్పత్తుల కొరత రానున్నదనే భయంతోపెట్రోలు బంకులను చుట్టుముట్టేశారు. ఆరేళ్ల నాటి కోవిడ్‌ప్రస్తావనలు, లాక్ డౌన్ లాంటి పరిస్థితులను ఏకరువు పెట్టడంతో ప్రజల్లో ముఖ్యంగా వాహనదారుల్లో భయాందోళనలు రేకెత్తాయి. ముందు జాగ్రత్తగా పెట్రోల్ కోసం దేశవ్యాప్తంగా విని యోగదారులు పెట్రోలు బంకులకు చేరిపోయారు. మంగళవారం రాత్రి నుంచి పెట్రోలుబంకుల్లో వాహనాల బారులే బారులు. ట్యాంక్ నిండుగా పెట్రోల్, డీసెల్ కొట్టించుకుంటున్నారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షల నిర్ణయం సామాన్య ప్రజానీకానికి అందే ఆహార పదార్థా లపై క్యాంటీన్, హాస్టల్ యాజమానులు గ్యాస్ పన్ను చార్జీలు వేసే పరిస్థితి తెచ్చిపెట్టింది. కేవలం ప్రధాని నోటి వెంటవచ్చిన ఒక మాటతో జనం పెట్రోలు బంకు ల్లోకి వాహనాలతో వెళ్లిబారులు తీరారంటే కాస్త ఇబ్బంది గానే ఉంది. వాస్తవాల నెవరూ కాదనలేని పరిస్థితి ఉంది. పెట్రోలియం ఉత్ప త్తుల నియంత్రణ విషయం లో కేంద్రం తత్తరపడుతోంది. 'లాక్‌డౌన్'మాట విన్నంతనే వినియోగదారుల ఆలోచనల్లోఎంతోమార్పు. అటూ ఇటూ పరుగులు తీస్తున్నారు. ఎక్కడో ఏదో సమాచారం అంతరం ఉందన్న మాట. ఏమీలేకుంటే గ్యాస్ సిలిండర్ బుకింగ్ రూల్స్‌ను ఆయిల్ కంపెనీలు తరచు ఎందుకు మార్చేస్తున్నట్లు? జనంలో ఇదే సందేహం వెల్లువెత్తుతోంది. వంటగ్యాస్ సిలిండర్ రీఫిల్ బుకింగ్ అంతరాలలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకపక్కన పెట్రోలు, గ్యాస్‌కు కొరత లేదంటూనే ఓపక్క హెచ్చరికలు, మరో పక్క సముదాయింపులు వింటున్నాం. సరఫరా సజావుగా సాగాల్సిన సమయంలో ఎలాంటిప్రయోగాలు సమ్మ తం కావు. కొత్తగా డబుల్ సిలిండర్ ఉన్న వారికి 35 రోజుల తర్వాతనే రీఫిల్ బుకింగ్, ఉజ్వల కనెక్షన్ ఉన్న వారికి 45 రోజుల తర్వాత బుకింగ్, సింగిల్ సిలిండర్ ఉన్న వారికి మాత్రమే 25రోజులకే బుకింగ్. ఈ గడువు తేదీలు తప్పనిసరిగా పాటించేందుకు ప్రభుత్వ సలహాతో ఆయిల్ కంపెనీలు వినియోగదారుని నెత్తిన 'బండ' లేస్తున్నారు. పెట్రోల్ బంకులకు ఇన్నాళ్లూ పెట్రోల్, డిజెల్‌ల ముందస్తు సప్లయి చేసే చమురు కంపెనీలు తాజాగా సరుకును 'క్యాస్ అండ్ క్యారీ'పద్ధతిన తీసుకోవాలని ఆయిల్ కంపెనీలు చెప్పడంతో కొన్ని పెట్రోలు బంకులు సరకు తెప్పించకుండా 'నోస్టాక్' బోర్డులు పెడ్తు న్నాయన్న ఆరోపణలు న్నాయి. ఇలాంటి అవకత వకల విధానాలను, వ్యాపార సరళిని సరిచేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. కాగా సంక్షోభ సమయంలో సంక్లిష్ట నిర్ణయాలు తీసుకోవడం జనంలో గందరగళ పరిస్థితులు ఏర్పడతాయని ప్రభుత్వాలు గుర్తించాలి. కానీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వాస్తవాలు ఎలాఉన్నా వదంతులు, పుకార్లు నమ్మవద్దంటూ జనంలో మానసిక స్థైర్యం కలిగించేందుకు దేశీయ ఆయిల్ కంపెనీలు ధైర్యవచనాలు పలుకుతున్నాయి. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులతో పోలిస్తే పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాలో ఏదో తెలియని గందరగోళంమొదలైంది. ఎన్నో పొదుపు చర్యలు ప్రత్యామ్నాయ కార్యాచరణలు తీసుకుంటున్నామన్న కేంద్ర ప్రకటనల్లో స్పష్టత కొరవడిందేమోనన్న అభిప్రాయం కలుగుతోంది. ఇరాన్ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం ఉండగలదని ప్రధాని అంచనా వేస్తూనే ప్రజల్ని ముందు చూపుతో భవిష్యత్ ఇంధన వినియోగ పొదుపు పాటించాలని అప్రమత్తం చేయడం స్వాగతించదగినదే. గ్యాస్‌సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై, అన్నిటికీ ప్రత్యామ్నాయ కనుగొన్నట్లు కేంద్రం చెబుతు న్నా ఎక్కడా సాధారణ పరిస్థితులకు చేరుకోలేకపోవడం విచారకరమే. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ఎదురయ్యే ఇంధన సంక్షోభాన్ని తట్టుకునేందుకు ధీటుగా ఉండాలన్నదే ప్రధాని ఉవాచ.



తమ తప్పులను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నించే వారే ఇతరులలో తప్పులను ఎత్తి చూపుతారు.

ఒవిడ్



దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.

హెచ్.లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



### మూగజీవాలపట్ల దయ చూపండి

వేసవికాలం ప్రారంభం కావడంతోనే సూర్యుడు తీవ్రంగా మండిపోతున్నాడు. ఇంకా ముందున్న మూడు నెలలు మరింత తీవ్రమైన ఎండలతో ఉండబోతున్నాయి. ఈ మండుతున్న వేసవిలో మనుషులకు ఆకలి వేస్తే ఆహారం తింటారు, దాహంవేస్తే నీళ్లుతాగి దప్పిక తీర్చుకుంటారు. కానీ మనతోపాటుఈభూమిపై జీవిస్తున్న మూగజీవాలకు మాత్రం అలాంటి సౌకర్యాలుండవు. వేసవికాలంలో పక్షులు, మిగతా ఎన్నో మూగజీవాలు ఆహారం కోసం, చుక్క నీటి కోసం ఎండలో ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటాయి. మనకు చిన్న సహాయం అనిపించినది వాటి ప్రాణాలను కాపాడే గొప్ప సహాయం అవుతుంది. ప్రతి ఒక్కరూ కొద్దిగా సహృదయంతో ఆలోచిస్తే చాలా సులభంగా వాటికి సహాయం చేయవచ్చు. మీఇంటి డాబాపై అయినా, బాల్కనీలో అయినా, ఇంటి కాంపౌండ్‌గోడపైన, మీ కాంపౌండ్ బయట అయినా, లేదా మీ కాలనీలోని ఫుట్‌పాత్‌లపైనా ఒక చిన్న పాత్రలో నీళ్లు ఉంచండి.

- వై. సంజీవ కుమార్, హైదరాబాద్

### పాజిటివ్‌గా ఆలోచించాలి

విద్యార్థి పరీక్షలో పాస్ అయినా వ్యాపారికి వ్యాపారంలో లాభంవచ్చినా నిరుద్యోగికి మంచిఉద్యోగం దొరికినా ఎన్నికల్లో ఏదైనా రాజకీయ పార్టీ గెలిచినా ఎంతో ఆనందిస్తారు. స్నేహితులని, చుట్టాలని ఇరుగుపొరుగు వారిని కలిసి వీరితో తమఆనందాన్ని పంచుకుంటారు. వ్యతిరేకంగాజరిగితే తీవ్రనిరాశకు గురవుతారు. సర్వం కోల్పోయినట్లు బాధపడుతుంటారు. అలాగే ఆటలో క్రీడాకారులు విజేతగా నిలిచినా ఇలానే ఉంటుంది. కొందరు బాధను తట్టుకోలేక కళ్లనీళ్లు పెట్టేసుకుంటారు. మైదానంలోనే వలవల ఏడ్చేస్తారు. అయితే ఇలా ఎవరూ ప్రవర్తించకూడదు. మనిషి జీవితం అంటేనే సుఖదుఃఖాలు.

- కె.వి. రమణ, హైదరాబాద్

### పండ్ల సాగును పెంచాలి

రైతుబంధు లేదా భరోసాతో తెలంగాణలోని వేలాది ఎకరాల బీడు భూమి సాగులోకి వచ్చింది. అయితే కేంద్రం తెస్తున్న వీబీజీరాంజీ స్కీంలో ఆస్తుల సృష్టికి అత్యధిక ప్రాధాన్యంఇస్తున్నారు. తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఏ పనుల వైపు ఎక్కువ దృష్టి పెట్టాలి అంటే పండ్ల సాగు వైపు దృష్టి పెట్టాలి. దీంతోఉపాధి స్థిరీకరణ జరుగుతుంది.

- భారత అవినాష్, జనగామ

### మంచినీరే ఔషధం

శుభ్రమైన త్రాగునీరు వాడకం మన ఆరోగ్య పరిరక్షణకు ఒక ఆయుధం వంటిది. చక్కటి శరీర సౌష్టవానికి, మన శరీరం జబ్బులు దరిచేరకుండా ఉండటానికిఉచితమైన మెడిసిన్ ఏదైనా ఉందంటే అది ఒక్క శుద్ధిచేసిన నీరు మాత్రమే. వేకువ జామున రెండుమూడుగ్లాసుల గోరువెచ్చని నీరు సేవించామంటే చాలు మనలో అంతవరకు ఆవహించి వున్న నిసత్తువ తొలిగిపోయి రోజంతా మన శరీరంఎనలేని ఉత్సాహాన్ని సంతరించుకుంటుంది అనే మాట సత్యదూరం కాదు. ముఖ్యంగా రాబోతున్నమండువేసవిలో తగినంతసముపాళ్లలో స్వచ్ఛమైన నీరు సేవించడం మూలాన మన బాడీ డీహైడ్రెషన్ బారిన పడకుండా అత్యంత సురక్షి తంగా ఉంటుంది. అందుకనే ప్రజ లందరూ స్వచ్ఛమైన నీరును సేవిస్తూ మంచి ఆరోగ్యవంతు లుగా జీవించాలనే ఏకైక లక్ష్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం వారు అనేక ప్రాంతాల్లో, పట్టణాల్లో, పల్లెల్లో ఉచిత బోర్లు వేస్తూ ప్రజలందరిలో జల కళ తీసుకువచ్చేలా అవిరళ కృషి సల్పుతున్నది.

- బొగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

### రాజకీయ రిజర్వేషన్లు

ప్రజాస్వామ్య భారత దేశంలో పార్లమెంట్ స్థానాలు, అసెంబ్లీ స్థానాల సంఖ్య 2029 ఎన్నికల వరకు పెంచే అవకాశం వుంది. కనుక ఎస్సి, ఎస్టీ, బిసి, నియోజకవర్గం రిజర్వేషన్‌తో పాటుగా వికలాంగులకు కూడా ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం కలిపించాలి. అందుకోసం రాష్ట్రంలో ఓటు హక్కు కలిగిన వికలాంగుల వివరాలు సేకరించి పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కలిపించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలి

వేసవికాలం ప్రారంభమౌతున్న నేపథ్యంలో భవిష్యత్తు కాలంలో ఎండల తీవ్రత ఉండే అవకాశం ఉంది. కావునా ప్రతి చుక్కనీటి బొట్టును చూసి వాడుకోవాలి. లేదంటే గతంలో నీటి ఎద్దడికి ఎంత ఇబ్బంది పడ్డామో మన అందరం చూసి అనుభవించిన సమస్యనే. సాధారణంగా ఈ సంవత్సరం వర్షాలు, చల్లి, ఎక్కువగానే ఉన్నందున ఎండలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. జీవరాసులన్నింటికీ జలం అవసరమే కావునా ప్రభుత్వాలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్న ప్రతి ఇంటికి మాత్రం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# అహింసే మానవాళికి శ్రీరామరక్ష

ప్రపంచ శాంతి కోసం ఆయుధ పోటీని తగ్గించి, పిల్లలకు శాంతి, అహింస విలువల గొప్ప తనాన్ని నేర్పాలి. అంతర్జాతీయ దేశాలు కలిసి మెలిసి సమస్యలను పరిష్కరించుకోవాలి. భవిష్యత్తులో గాంధీయ వాదం పునరుజ్జీవనం సాగించి, ప్రపంచం మళ్లీ గాంధీ మార్గాన్ని అనుసరించాలి. అందులో భారతదేశం (నాయకత్వం) విశ్వగురు"గా ఎదగాలంటే గాంధీయవాదాన్ని అమలు చేయాలి. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ప్రపంచం ఒక కీలక మలుపులో ఉంది. ఈ దశలో హింస, అణు ఆయుధాల పోటీలు మానవాళిని నాశనం దిశగా తీసుకెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీయవాదం మాత్రమే శాశ్వత పరిష్కారం కాగలదు. మహాత్మాగాంధీ చెప్పినట్లు 'అహింసే మానవాళిని రక్షించగల ఏకైక మార్గం'అనే సత్యాన్ని భారతదేశం తన చరిత్రను గుర్తుచేసుకుని గాంధీ మార్గంలో నడిస్తే ప్రపంచానికి శాంతి దూతగా మారగలదు.



డా. ఎ. భాగ్యరాజ్

ప్రపంచం ప్రస్తుతం తీవ్రమైన అశాంతి దశలో ఉంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్, అమెరికా - ఇరాన్ యుద్ధం, ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఇవన్నీమూడో ప్రపంచయుద్ధం ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శాంతి, సహజీవనం, మానవతా విలువలు మరింత ముఖ్యంగా మారాయి. ఇలాంటి సమయంలో మనకు మార్గదర్శి ఎవరు అని ప్రశ్నవేసుకుంటే సమాధానం స్పష్టంగా ఉంది అదే మహాత్మా గాంధీ. గాంధీయవాదం అంటే కేవలం ఒక సిద్ధాంతం కాదు, అది ఒక జీవన విధానం, శాంతి మార్గం, మానవ సమాజానికి మార్గదర్శకం. 'అహింసా పరమో ధర్మః' అనే భావనను ప్రపంచానికి పరిచయం చేసిన గాంధీ యుద్ధాలకు ప్రత్యామ్నాయంగా అహింసను నిలబెట్టాడు. ప్రస్తుత ప్రపంచ రాజకీయాలు మూడు ప్రధాన సమూహ దేశాల చుట్టూ అశాంతి దిశగా తిరుగుతున్నాయి. ఒకటి అమెరికా ఆధ్వర్యంలోని పాశ్చాత్య దేశాలు, రెండు రష్యా చైనా బ్లాక్, మూడు అభివృద్ధి చెందుతున్న దేశాలు. ఈ విభజన వల్ల ప్రపంచం మళ్లీ శీతల యుద్ధ వాతావరణంలోకి వెళ్లినట్లు కనిపిస్తోంది. రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా, చైనా, తైవాన్ ఉద్రిక్తత, ఆఫ్రికాలో అంతర్గత యుద్ధాలు మొదలైనవి. ఈ పరిస్థితులలో ఇవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ఆహార భద్రతను, శక్తి ప్రకృతి వనరులను తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇందులో ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ప్రధానమైనవి పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలు. వీటివలన దేశంలో వస్తువుల ధరలకు రెక్కలు పెరిగాయి. యుద్ధ ప్రభావం వలన లక్షలాది మంది నిరాశ్రయులు, ప్రపంచంలో ఆర్థిక మాంద్యం, పేదరికం పెరుగుదల, అణు యుద్ధ భయం పెరిగాయి. ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుద్ధాలను మరింత ప్రమాదకరంగా మార్చుతోంది. టెక్నాలజీతో పాటు నైతిక విలువలు అవసరం. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రధాన సంఘర్షణలను ఆపడంలో ఐక్యరాజ్యసమితి విఫలమవుతోందనే భావన బలంగా వుంది. ఐక్యరాజ్యసమితి అత్యవసర మానవతా సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, దాని ప్రధాన రాజకీయ, భద్రతా మండలి ప్రధాన ప్రపంచ శక్తుల ప్రయోజనాల వల్ల తరచుగా స్తంభించిపోతున్నాయి. ప్రస్తుత ప్రధాన సంఘర్షణలలో కీలక వైఫల్యాలలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన రష్యా దండయాత్రను ఖండిస్తూ లేదా జోక్యాన్ని ఆమోదిస్తూ చేసే ఏతీర్మానాలనైనా అడ్డుకోవడానికి తనవీటో అధికారాన్ని ఉపయోగిస్తున్నందున, ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వం వహించడంలో లేదా నేరుగా జోక్యం చేసుకోవడంలోవిఫలమైంది. ఇజ్రాయెల్ గాజా సంఘర్షణ, ఇజ్రాయిల్, అమెరికా ఇరాన్ యుద్ధం వలన తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిస్తూ సర్వసభ్య సమావేశం పలు తీర్మానాలు చేసినప్పటికీ, ఐక్యరాజ్యసమితిలో తరచుగా ప్రతిష్టంభనను ఎదుర్కొంది. ఇజ్రాయెల్‌ను రక్షించడానికి అమెరికా తన వీటోను పలు



మార్లు ఉపయోగించుతున్నాయి. శాంతి ప్రయత్నాలలో లోపం, చిత్తశుద్ధి లేకుండాపోతోంది. మోడీ ట్రంప్కు అనుగుణంగా ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా గ్లోబల్ సౌత్ నాయకత్వాన్ని, భారతదేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని, విదేశాంగ విధానాన్ని కోల్పోయారు. భారతదేశ విధానాలను మోడీ ట్రంప్‌కి తనఖా పెట్టి బానిసగా మార్చేశారు. మనదేశం అమెరికా అనుమతిస్తేనే ముప్పై రోజులకు రష్యా దగ్గర ఇంధనం కొనుగోలుచేసే పరిస్థితి ఉందంటే మన విదేశాంగ విధానం మన ప్రభుత్వ విధానం ఎలా వుందో తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో మధ్యవర్తిత్వంవహించే గౌరవం కోల్పోయింది. పెట్రోల్, గ్యాస్ రాబోవు కాలంలో కొరత రాబోతోందని మోడీ మాటల్లోనే తెలుస్తోంది. కరోనా కాలం నాటి లాక్‌డౌన్‌ను ఎదుర్కోబోతున్నామని మన ప్రధానే పార్లమెంట్లో చెబుతున్నారంటే ఎక్కడో జరిగే యుద్ధ ప్రభావం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూడబోతున్నాం. మహాత్మా గాంధీ ప్రతిపాదించిన అహింస, సత్యం, సత్యాగ్రహం, స్వదేశీ, బాధ్యతవహించడం మొదలైన సూత్రాలు ప్రధానమైనవి. అహింస అంటే బలహీనత కాదు, అది అత్యంత శక్తివంతమైన ఆయుధం. గాంధీ ఆచరించి చూపించిన విధంగా అహింస ద్వారా కూడా పెద్ద మార్పులు సాధించవచ్చు. సత్యాగ్రహం అంటే నిజం కోసం శాంతియుతంగా పోరాడటం. ఇది యుద్ధాలకు పూర్తి విరుద్ధమైన మార్గం. గాంధీయవాదం ప్రస్తుత ప్రపంచానికి అవసరం. ఎందుకంటే ప్రస్తుతం అణు ఆయుధాలు ప్రపంచాన్ని నాశనం చేసే స్థాయికి చేరుకున్నాయి. ఒక చిన్న పొరపాటు కూడా మానవ జాతిని ప్రమాదంలో పడేస్తుంది. ప్రపంచ దేశాలు సమస్యలను చర్చల ద్వారా కాకుండా యుద్ధాల ద్వారా పరిష్కరించుకోవాలని చూస్తున్నాయి. ఇది ఈ భూమండలానికే ప్రమాదకరం. గాంధీయవాదం పరిష్కారం అంటే శాంతి చర్చలు, మధ్యవర్తిత్వం, మానవతా దృక్పథం. జవహర్లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన అలీన విధానం ప్రపంచానికి ఒక నమూనా. అదే పంచశీల సిద్ధాంతం, పరస్పర గౌరవం, పరస్పర అహింస. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా ఉండడం వంటివి ప్రధానమైనవి. ఐక్యరాజ్యసమితిలో భారత్ శాంతి దళాలలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. భారత్ యుద్ధాలలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా, శాంతి చర్చలకు మధ్యవర్తి పాత్ర వహించే వేదికగా నిలవాలి. అంతర్జాతీయ వేదికలపై అహింసా సందేశాన్ని, శాంతి దౌత్యంను విస్తరించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారత్ 'గ్లోబల్ సౌత్'కు నాయకత్వం వహించాలి. కొంతమంది గాంధీయవాదం ప్రస్తుత కాలానికి సరిపోదని పరిహాసం చేస్తుంటారు, కానీ వాస్తవంలో దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా, అమెరికా సివిల్ రైట్స్‌లో మార్టిన్ లూథర్ కింగ్ ఉద్యమాలు గాంధీ సిద్ధాంతాలనే అనుసరించి విజయం సాధించారు. ప్రపంచ శాంతి కోసం ఆయుధ పోటీని తగ్గించి, పిల్లలకు శాంతి, అహింస విలువల గొప్ప తనాన్ని నేర్పాలి. అంతర్జాతీయ దేశాలు కలిసి మెలిసి సమ స్యలను పరిష్కరించుకోవాలి. భవిష్యత్తులో గాంధీయ వాదం పునరుజ్జీవనం సాగించి, ప్రపంచం మళ్లీ గాంధీ మార్గాన్ని అనుసరించాలి. అందులో భారతదేశం (నాయకత్వం) విశ్వగురుగా ఎదగాలంటే గాంధీయవాదాన్ని అమలు చేయాలి. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ప్రపంచం ఒక కీలక మలుపులో ఉంది. ఈ దశలో హింస, అణు ఆయు ధాల పోటీలు మానవాళిని నాశనం దిశగా తీసుకెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీయవాదం మాత్రమే శాశ్వత పరిష్కారం కాగలదు. మహాత్మాగాంధీ చెప్పినట్లు 'అహింసే మానవాళిని రక్షించగల ఏకైక మార్గం'అనే సత్యాన్ని భారతదేశం తన చరిత్ర ను గుర్తుచేసుకుని గాంధీ మార్గంలో నడిస్తే ప్రపంచానికి శాంతి దూతగా మారగలదు. ●

# యువత భవిష్యతుకు హుక్కా పొగల ముప్పు

ముద్దం నరసింహస్వామి

హైదరాబాద్ నగరంలో ఇటీవల హుక్కా సెంటర్లపై పోలీసులు వరుసగా నిర్వహిస్తున్న దాడులు ఒక ముఖ్యమైన సామాజిక సమస్యను మళ్లీ ముందుకు తీసుకొచ్చాయి. కేఫ్‌ల పేరుతో, వినోద కేంద్రాల పేరుతో యువతను ఆకర్షిస్తూ నడుస్తున్న ఈ అక్రమ హుక్కా కేంద్రాలు కేవలం చట్ట విరుద్ధ కార్యకలాపాలకే పరిమితం కాకుండా, యువత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, నగర సంస్కృతిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత వారం రోజులుగా హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్, నాగోల్ ప్రాంతాల్లో జరిగిన వరుస దాడులు ఈ సమస్య ఎంత విస్తృతంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా కేఫ్ సంస్కృతి పేరుతో యువతను ఆకర్షిస్తూ హుక్కా వినియోగాన్ని సాధారణంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. హుక్కా అంటే కేవలం ఒక వినోద సాధనం అన్న భావనను వ్యాపింపజేస్తూ, ఆరోగ్యపరమైన ప్రమాదాలను దాచిపెడుతున్నారు. అయితే వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం హుక్కా పొగ తాగడం సాధారణ సిగరెట్ కంటే మరింత ప్రమాదకరమని ఇప్పటికే అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఒక గంట పాటు హుక్కా తాగడం అంటే దాదాపు వంద సిగరెట్లు తాగినంత ప్రమాదం ఉందని కూడా చెబుతున్నారు. అయినప్పటికీ యువతలో దీనిపై సరైన అవగాహన లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇటీవల పోలీసులు నిర్వహించిన దాడుల్లో డజన్ల కొద్దీ హుక్కా పాట్స్, ఫ్లేవర్డ్ టొబాకో, వాహనాలు, మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం ఈ అక్రమ వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో నడుస్తోందో సూచిస్తోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువ ఉద్యోగులు ఈ కేంద్రాలకు ఎక్కువగా ఆకర్షితులు కావడం సమాజానికి ఒక హెచ్చరికగా భావించాలి. ఒకవైపు చదువు, ఉద్యోగ భవిష్యత్తు ముందుకు సాగాల్సిన వయస్సులో ఇలాంటి అలవాట్లు వారి జీవితాన్ని దారి తప్పించే ప్రమాదం ఉంది. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే చట్టాలను ఉల్లంఘిస్తూ ఇలాంటి కేంద్రాలు నగరంలో ఎలా కొనసాగుతున్నాయన్న ప్రశ్న. హుక్కా సెంటర్లు నడపడానికి అనుమతులు




లేకపోయినా, కొన్ని కేఫ్‌లు పేరుకు మాత్రమే కాఫీ షాపులుగా నమోదు చేసుకుని లోపల అక్రమంగా హుక్కా సేవలను అందించడం గమనించదగ్గ విషయం. ఇది కేవలం యజమానుల బాధ్యత మాత్రమే కాదు, స్థానిక పర్యవేక్షణ వ్యవస్థల లోపాన్ని కూడా సూచిస్తుంది. ఒకసారి దాడి చేసి మూసివేయడం మాత్రమే సరిపోదు. దీర్ఘకాలిక పర్యవేక్షణ అవసరం. అలాగే ఈ సమస్యను కేవలం పోలీస్ చర్యలతో మాత్రమే నియంత్రించడం సాధ్యంకాదు. కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై మరింత శ్రద్ధ చూపాలి. వారు ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో కలుస్తున్నారు? అనే విషయాల్లో కనీస అవగాహన ఉండాలి. అదే సమయంలో విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇంకా ఒక ముఖ్యమైన అంశం. సోషల్ మీడియా ప్రభావం. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, సోషల్ మీడియా రీల్స్‌లో హుక్కా వినియోగాన్ని ఒక ఫ్యాషన్‌గా చూపించడం యువతను ప్రభావితం చేస్తోంది. ఇది ఒక స్టేటస్ సింబల్ అన్న భావన పెంచుతోంది. ఈ భావనను మార్చడానికి ప్రభుత్వ సంస్థలు అవగాహన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆరోగ్యపరమైన ప్రమాదాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలి. ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరంఉంది. అక్రమహుక్కా కేంద్రాలపై కేవలం అప్పుడప్పుడు దాడులు చేయడం కాకుండా, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలి. అనుమతి లేకుండా హుక్కా సేవలు అందిస్తున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఫ్లేవర్డ్ టొబాకో విక్రయాలపై నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయాలి. ఇటీవల జరిగిన దాడుల్లో 80 మందికి పైగా అరెస్టులు జరగడం ఒక సానుకూల సంకేతమే అయినప్పటికీ, ఇది సమస్య పరిమాణాన్ని కూడా తెలియజేస్తోంది. ఒక్క ప్రాంతంలోనే ఇంత పెద్ద సంఖ్యలో యువత హుక్కా కేంద్రాల్లో పట్టుబడటం సమాజం ఆలోచించాల్సిన అంశం. ఇది కేవలం ఒక చట్టపరమైన సమస్య కాదు. ఒక సామాజిక హెచ్చరిక. మొత్తానికి, హుక్కా సంస్కృతి పెరగుదల నగర జీవనశైలిలో ఒక ప్రమాదకర మార్పుకు సంకేతం. ఈ పరిస్థితిని నియంత్రించడానికి పోలీసులు, ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, మీడియా కలిసి పనిచేయాలి. యువత ఆరోగ్యాన్ని కాపాడటం అంటే భవిష్యత్ సమాజాన్ని కాపాడటమే. కాబట్టి హుక్కా కేంద్రాలపై కఠిన చర్యలతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు కూడా సమాంతరంగా కొనసాగితేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ●

# జనంలో వనజీవుల సమస్యకు పరిష్కారమేది?

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

తెలుగు రాష్ట్రాల్లో గత కొంతకాలంగా కోతుల బెడద కేవలం గ్రామీణ అసౌకర్యం స్థాయిని దాటి, ప్రాణాపాయం కలిగించే సామాజిక సంక్షోభంగా రూపాంతరం చెందుతోంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెంలో 20కి పైగా కోతులు గుంపుగా దాడి చేసి 68ఏళ్ల వృద్ధురాలిని బలితీసుకున్న ఘటన నాగరిక సమాజాన్ని కలవరపరచడమే కాదు, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించాల్సిన అత్యవసర పరిస్థితిని గుర్తుచేసింది. అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు గ్రామాల్లో, పట్టణాల్లో స్వైరవిహారం చేస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించడం పర్యావరణ సమతుల్యత ఎంతగా దెబ్బతిన్నదో తెలియజేస్తోంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో కోతుల దాడులు రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. పాదచారులపై వెంబడించడం, పిల్లలపై దాడి చేయడం, వృద్ధులను లక్ష్యంగా చేసుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు స్కూల్‌కు వెళ్లడానికే భయపడే పరిస్థితి ఏర్పడింది. మహిళలు ఇంటి బయటకు రావడానికి కూడా సంకోచిస్తున్నారు. గాయపడినవారు రాబిస్ వ్యాక్సిన్లు వేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో కోతులతో పాటు కుక్కల దాడులు కూడా పెరగడం గ్రామీణ భద్రతపై మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇది కేవలం అసౌకర్యం కాదు, ప్రజల ప్రాణ భద్రతను నేరుగా ప్రభావితం చేస్తున్న అత్యవసర ప్రజా సమస్యగా మారింది. కోతుల బెడద వల్ల అత్యంత తీవ్రంగా నష్టపోతున్న వర్గం రైతాంగమే. కూరగాయలు, వేరుశెనగ, మొక్కజొన్న, పండ్ల తోటలు వంటి పంటలు భారీగా నాశనం అవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రైతులు వరి తప్ప ఇతర పంటలు వేయడానికి భయపడే పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల పంటల వైవిధ్యం తగ్గిపోవడమే కాకుండా ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతోంది. వ్యవసాయం లాభదాయకం కాకపోవడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఈ పరిస్థితి కొనసాగితే రైతుల జీవనోపాధి మాత్రమే కాదు, దేశ ఆహారభద్రతకూ దీర్ఘకాలిక ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ఈ సమస్య తీవ్రత ఎంతగా పెరిగిందంటే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా కోతుల బెడద ప్రధాన అజెండాగా మారింది. కోతుల సమస్యను పరిష్కరిస్తాం అనే హామీ ఇచ్చిన అభ్యర్థులను ప్రజలు గెలిపించడం పరిస్థితి ఎంత దారుణంగా మారిందో తెలియజేస్తోంది. ఒకప్పుడు రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సమస్యలు ఎన్నికల చర్చల్లో ప్రధానంగా ఉండేవి. ఇప్పుడు కోతుల బెడద వాటిని మించిపోయి ప్రజల ఓటు నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశంగా మారడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. కోతులు ఊళ్లపైకి రావడానికి ప్రధాన కారణం మనమే



సృష్టించిన పర్యావరణ అసమతుల్యత. అడవుల విస్తీర్ణం తగ్గడం, పోడు వ్యవసాయం పేరుతో అటవీ నరికి వేయడం, సహజ ఆహార వనరులు తగ్గిపోవడం వల్ల కోతులు జనావాసాల వైపు రావాల్సి వస్తోంది. అడవిలో ఆహారం కోసం గంటల తరబడి తిరగాల్సి వస్తే, గ్రామాల్లో మాత్రం తక్కువ సమయంలోనే ఆహారం లభించడం వాటిని ఇక్కడే స్థిరపడేలా చేస్తోంది. దీనికి తోడు సంప్రదాయ విశ్వాసాల కారణంగా కోతులను హాని చేయకపోవడం కూడా వాటి జనాభా పెరుగుదలకు దోహదపడుతోంది. ఇప్పటి వరకు కోతులను పట్టుకొని అడవుల్లో వదిలేయడం వంటి చర్యలు చేపట్టినా అవి శాశ్వత పరిష్కారం కాలేకపోయాయి. వదిలిన ప్రాంతాల నుంచి అవి మళ్లీ గ్రామాలకే తిరిగి వస్తున్నాయి. కొన్నిసార్లు సమస్యను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మాత్రమే మార్చినట్లవుతోంది. అందువల్ల శాస్త్రీయంగా జనాభా నియంత్రణ చర్యలు చేపట్టడం అత్యవసరం. హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న స్టెరిలైజేషన్ విధానాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలను తెలుగు రాష్ట్రాల్లో కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అయితే సమస్య పరిష్కారంలో ప్రధాన అడ్డంకిగా నిలుస్తున్నది అధికార యంత్రాంగంలోని సమన్వయ లోపమే. కోతుల సమస్య ఎదురైనప్పుడు అటవీ శాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ శాఖలు ఒకరిపై ఒకరు బాధ్యతలను నెట్టుకోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. కోతులు వన్యప్రాణుల జాబితాలో స్పష్టంగా నిర్వచించబడకపోవడం వల్ల వాటి నియంత్రణకు అవసరమైన నిధులు కేటాయించడంలో కూడా జాప్యం జరుగుతోంది. ప్రజాప్రతినిధులు పార్లమెంటులో గళమెత్తినా, క్షేత్రస్థాయిలో అమలు కావాల్సిన చర్యలు ఇంకాపూర్తిగా ప్రారంభం కాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభావిత మండలాల్లో కోతుల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, పశు వైద్యుల పర్యవేక్షణలో భారీఎత్తున స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టడం, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి వ్యవసాయ, అటవీ, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో కార్యాచరణ రూపొందించడం అత్యవసరం. కోతుల దాడిలో గాయపడిన వారికి, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడం కూడా ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. గ్రామీణ సమాజం భయాందోళనల మధ్య జీవించాల్సిన పరిస్థితి ఏర్పడటం అభివృద్ధి చెందుతున్న సమాజానికి తగనిది కాదు. కోతుల బెడదను తక్షణమే నియంత్రించకపోతే రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమైన సామాజిక, ఆర్థిక సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. ప్రజల ప్రాణ భద్రత, రైతుల జీవనోపాధి, గ్రామీణ ఆర్థిక స్థిరత్వం ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ, దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు రావాల్సిన అత్యవసర సమయం ఇదే. ●

ong-5_ong-5.qxd 3/25/2026 11:47 PM Page 1



## స్వచ్ఛభారత్ స్వచ్ఛ మరుగుదొడ్లను ప్రారంభించిన కమిషనర్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఒంగోలు నగరంలో భాగంగా, నగరంలో ని రద్దీ ప్రాంతాలలో ఒకటి అయినా లాయర్ పేట రైతుబజార్ ప్రాంతం నందు లోటస్ సొసైటీ వారిచే నూతనంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ఉదయం ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఎం ఇ ఇసయ్య తో కలిసి ప్రారంభించారు .తరువాత కమీషనర్ మాట్లాడుతూ, నగరం లో రద్దీ ప్రాంతాలు అయినా రైల్వే స్టేషన్ దగ్గర లోటస్ సొసైటీ వారు సుమారు రెండు నెలల క్రితం స్వచ్ఛ టాయిలెట్స్ నిర్మించారు అని, ఇపుడు లాయర్ పేట రైతుబజార్ జంక్షన్ లో మరొక స్వచ్ఛ టాయిలెట్స్ ని ఏర్పాటు చేసి ఈ రోజు నుంచి ఉపయోగంలోకి తీసుకురావటం జరిగినది అని తెలిపారు. త్వరలో అద్దంకి బస్టాండ్ ఏరియా లో కూడా ప్రజల అవసరాలకోసం ఇంకొక స్వచ్ఛ టాయిలెట్ ఏర్పాటు చేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు తో పాటు, ఎం ఇ ఇసయ్య మరియు లోటస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల సేకరణకు ప్రజలు సహకరించాలి

**ఒంగోలు, ప్రభాతవార్త**



జనాభా లెక్కల సేకరణకు ప్రజలు సహకరించాలని జనాభా లెక్కల అసిస్టెంట్ డైరక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్ల మూడు రోజుల శిక్షణలో భాగంగా బుధవారం ఒంగోలులో క్షేత్ర స్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ట్రైనర్స్‌కు గృహ గణన చేసే విధానం, యాప్‌లో నమోదు, సమాచార సేకరణ వంటి వివరాలను క్షేత్ర స్థాయిలో ఎలా సేకరించాలి, ఎలా నమోదు చేయాలో వివరించారు. ఒంగోలు పట్టణంలో నాలుగు బృందాలతో క్షేత్ర స్థాయి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫీల్డ్ ట్రైనర్స్ శిక్షణలో భాగంగా క్షేత్ర స్థాయి శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచారం సేకరించడంలో ఎదురయ్యే సమస్యలు, యాప్‌లో నమోదులో ఇబ్బందులను పరిష్కరించే లక్ష్యంతో ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా జనాభా లెక్కల సేకరణ సిబ్బందికి సమాచారం ఇచ్చి సహకరిస్తున్నారని చెప్పారు. డీఆర్వో చిన ఓబులేసు మాట్లాడుతూ జిల్లాలోని ఫీల్డ్ ట్రైనర్లకు రెండు విడతలుగా శిక్షణ ఇస్తున్నామన్నారు. మొదటి విడతలో భాగంగా సిబ్బందికి క్షేత్ర స్థాయిలో అవగాహన కోసం శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సిబ్బంది 34 ప్రశ్నలకు సమాధానాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రజలు అందరూ సిబ్బందికి సహకరించాలని కోరారు. మాస్టర్ ట్రైనర్ మురళి, ఇతర సిబ్బంది కూడా ఇందులో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పీఎం ఉపాధి కల్పనా కార్యక్రమం అమలుపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం కింద గత 5 సంవత్సరాలలో ప్రతిపాదించిన- మంజూరైన- పని చేయుచున్న యూనిట్లు, లబ్దిదారులు, యూనిట్ల పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, సుశ్రీ శోభ కరంద్లజీ సమాధానమిస్తూ- గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా సామర్థ్యం కల సాంప్రదాయ హస్త కళాకారులకు, నిరుద్యోగ యువతకు సుస్థిర ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని, కొత్త సూక్ష్మ- చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు వారికి ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. అనేక ప్రధాన రంగాలు, పరిశ్రమలు అనగా వ్యవసాయ, అటవీ, ఆధారిత, ఆహార శుద్ధి, పేపర్- ఫైబర్ చేతి తయారీ, ఖనిజ, రసాయన పరిశ్రమలకు, సాంకేతికత, ఇంజనీరింగ్, సేవ, వస్త్ర కార్యకలాపాలకు కూడాఆర్థిక సహాయం అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమం కింద పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన యూనిట్లకు లాభ సాధ్యతను బట్టి సంబంధిత బ్యాంకులు అప్పులు మంజూరు చేస్తుండగా, ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుందని తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఈ కార్యక్రమం కింద దేశం మొత్తంలో సహాయం పొందిన యూనిట్లలో 5 శాతంతో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కింద 202-21 నుండి 2024-25 లో ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన 29,569 ప్రాజెక్టులు కింద 16.053 యూనిట్లు అప్పులు, సబ్సిడీ పొందగా, ప్రకాశం జిల్లాలో మంజూరైన 1,785 ప్రాజెక్టులు కింద 1,028 యూనిట్లు అప్పు, సబ్సిడీ పొందాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## పలు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం

**- వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి**

**జె. వంగులూరు మార్చి 25 ప్రభాతవార్త**



రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రేణింగవరం, ముప్పవరం, భైటమంజులూరు, కొండమంజులూరు మరియు పంగులూరు గ్రామాల్లో గ్రామం లో రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యాన్ని రైతులకు వివరించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోవాలని, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఏ.పీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులకు అధునాతన పద్ధతుల గురించి మరియు సాగులో వచ్చే సమస్యల గురించి, పురుగులు, తెగుళ్ల నివారణ గురించి తెలుసుకొనుటకు అవకాశం ఉన్నదని, ప్రతి రైతు ఈ యాప్ ని వారి ఫోన్లో ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రాబోయే వ్యవసాయ సీజన్లో రైతులు లాభదాయకమైన పంటల సాగు చేయు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరివిడి జగన్ మోహరావు, శివ రాజు, కొండ మంజులూరు సొసైటీ ప్రెసిడెంట్ బత్తుల వెంకట రావు, రైతు సేవ కేంద్రం అధికారులు సాయికృష్ణ, గోపి కిరణ్, బిబి జాన్, మస్తానయ్య ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని న్యాయవాది శ్రీనివాసరావు మృతి

**సంతనూతలపాడు (మద్దిపాడు) మార్చి 25, ప్రభాతవార్త**

సంతనూతలపాడు ( మద్దిపాడు) మార్చి 25 మద్దిపాడు మండలం వెంకటరాజు పాలెం గ్రామ సమీపంలో ఎన్.హెచ్.16 హైవేపై ఇరువురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఎదురుగా కంటైనర్ లారీ అతి వేగంగా వస్తూ వీరిని ఢీ కొట్టినది. ఈ ప్రమాదంలో న్యాయవాది గంటా శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందారు. మోటార్ సైకిల్ నడుపుతున్న మరొక న్యాయవాది కే మారుతి నందన్ కు కాళ్లకు తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు. ఒంగోలుకు చెందిన ఇద్దరు న్యాయవాదులైన మారుతి నందన్, గంటా శ్రీనివాసరావు లు గ్రోత్ సెంటర్ డాబా వద్ద భోజనం చేసుకొని తిరిగి ఒంగోలు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. లారీ డ్రైవర్ అతివేగంగా వస్తూ వీరిని ఢీకొట్టాడు. గంటా శ్రీనివాసరావు ఈ ప్రమాదంలో కింద పడిపోయాడు. టి. ఎన్. 28 బి. యం. 7681 నెంబర్ గల కంటైనర్ లారీ కింద పడిన శ్రీనివాసరావును తొక్కించినది. శ్రీనివాసరావు ఈ ప్రమాదంలో నుజ్జు నుజ్జెయ్ మృతి చెందారు. ప్రమాదంలో గాయపడ్డ మోటార్ సైకిల్ నడుపుతున్న మారుతి నందన్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్నారు. మద్దిపాడు సబ్ ఇన్స్పెక్టర్ జి. వెంకట సూర్య ప్రమాద సంఘటన పరిశీలించి కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు.



# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## బాలసదనం, శిశు గృహంను సందర్శించిన జేసి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని బాలసదనం, శిశు గృహంను జేసి కల్పనా కుమారి బుధవారం సందర్శించారు. పిల్లలందరికి మంచి పోషకాలు ఉన్న వేడీ ఆహారం అందించాలి. అదే విధంగా తల్లిదండ్రులు ఉండి కేసులలో వచ్చిన పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని చదువుకునేందుకు ప్రోత్సహించి వారిని రిస్టోర్ చేయాలని ఆదేశించియున్నారు. ఇప్పుడు వేసవి కాలం కనుక పిల్లలకు తగిన జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. బాలసదనం, శిశు గృహ నందు చుట్టు పక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచవలెను. పిల్లలందరికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని హెల్త్ చెక్ అప్ చేయించాలని, బాలసదనంలో ఉన్న పిల్లలందరూ స్కూల్ వెళ్ళి చదువుకొని ఉన్నత స్థితికి రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎన్.నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్ కుమార్, సీహెచ్ మల్లేశ్వరి, సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## అశోక్ మంచివాడు

- కష్టపడి పనిచేయడానికి అద్దంకి వచ్చాడు
- త్వరలో అద్దంకిలోనే నివాసం వుంటాడు
- భార్యభర్తలు ఆసుపత్రి కూడ ప్రారంభిస్తారు
- మూడేళ్లపాటు కష్టాలైనా ఎదుర్కొడానికి సిద్దపడ్డాడు
- అందరూ ఐక్యంగా పార్టీ పటిష్టతకు కృషిచేయాలి
- అద్దంకిలో వైసిపిని గెలిపించాలి
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడి



**అద్దంకి, మార్చి 25, ప్రభాతవార్త**

అశోక్ మంచివాడు, అద్దంకి వెళతాను అని అన్నాడు, అద్దంకి నియోజకవర్గ బాధ్యతలను స్వీకరిస్తాను అని అన్నాడు, కష్టపడి పనిచేస్తానని అన్నాడు. అద్దంకిలోనే కుటుంబంతోనే వుంటాను, ఆసుపత్రిని ప్రారంభిస్తాను అని నాకు మాట ఇచ్చాడు, ఈ నేపద్యంలో అశోక్‌కు అద్దంకి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించామని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో అద్దంకి నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పాటు రిస్క్ వుంటుందని తెలిసి, అద్దంకి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను ఆయన అభినందించారు. మొదట తన దగ్గరకు వచ్చి మీరు ఏ బాధ్యత ఇచ్చినా నిర్వర్తిస్తానని మాట ఇచ్చాడని, ఆ మాట మేరకే తను నడుచుకుంటున్నట్లు ఆయన అన్నారు. అందరూ ఐక్యంగా నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషిచేయాలని, అశోక్‌కు పార్టీ అన్నీ విధాల సహకరిస్తుందని ఆయన అన్నారు. ఇక రాబోయే ఏడాదిన్నరలో పాదయాత్ర ప్రారంభిస్తానని, చంద్రబాబుకు ఎవరు భయ పడాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బరోసా ఇచ్చారు. 2.0లో కార్యకర్తలకు సముచిత న్యాయం చేస్తానని, గత ప్రభుత్వంలో రెండేళ్ళపాటు కరోనాతో ప్రజా సంక్షేమం వైపు పాలన సాగిందని, కార్యకర్తకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయమని 2.0లో మాత్రం కార్యకర్త ద్వారానే సంక్షేమం ప్రజలకు అందేలా చూస్తానని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో లభించిన క్రెడిట్ అంతా ప్రస్తుతం తన పాలనలోనే వచ్చిందని, చంద్రబాబు చెప్పుకోవడం విడ్డూరంగా వుందని, ఆయన అన్నారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా నేతలు, నియోజకవర్గ ఇన్‌చార్జి, వైవి భద్రారెడ్డి తదితరులు జగన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున, తుమాటి మాధవరావు, మాజీ ఎంపి నందిగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు వైవి భద్రారెడ్డి, బత్తుల బ్రహ్మనందరెడ్డి, కెవి ప్రసాద్‌తోపాటు మాజీ మంత్రులు, పాల్గొన్నారు.








## ఒంగోలు రైల్వే స్టేషన్లో 13 కిలోల గంజాయి స్వాధీనం

**- ఒంగోలు రైల్వేస్టేషన్లో రాకపోకల రైళ్లలో పోలీసుల విస్తృత తనిఖీలు**

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనను లక్ష్యంగా పెట్టుకొని, ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ సిబ్బంది సమన్వయంతో ఈ తనిఖీలు చేపట్టారు .మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం సహాయంతో ఒంగోలు రైల్వే స్టేషన్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా పూర్తిగా పరిశీలించారు. ఈ క్రమంలో రైలు నెం.18189 - ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి కావలి వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 13 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జార్ఖండ్ కు చెందిన 1)శుకుల్ కుమార్ ఉరాన్(26 సం),2) బలరామ్ ఉరన్వ్ (26 సం),3)కమలేష్ ప్రసాద్ యాదవ్(33 సం) అనే ముగ్గురు అనుమానితులను ఉండే ప్రదేశంలో 6 కేజీల గంజాయిని, అదే విధంగా ఒడిషా,బెంగాన్, కలహండికు చెందిన 1) చంద్రదొర (34 సంఖి), రఘునాథ్ దొర(34 సంఖి), 3)రమేష్ దొర (36 సంఖి) ఉండే ప్రదేశములో 7 కేజీ గంజాయిని స్వాధీనం చేసుకొని, ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకోని, తదుపరి దర్యాప్తు నిమిత్తం జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు సుదర్శన్,చెంచయ్య, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలులో భారీగా మోడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసిన పోలీసులు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**





ఒంగోలు టౌన్‌లో శబ్ద కాలుష్యం నియంత్రణతో పాటు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేయాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన అధిక శబ్దం చేసే 100కు పైగా మాడిఫైడ్ సైలెన్సర్లను తొలగించారు. అదే విధంగా, ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలకు ప్రభుత్వం అనుమతించిన ప్రమాణాలకు విరుద్ధంగా అధిక కాంతి వెలువరించే అనధికార లైటింగ్ అమర్చడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు స్పష్టంగా కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించిన పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి 400కు పైగా హెడ్‌లైట్లను తొలగించారు. తొలగించిన మాడిఫైడ్ సైలెన్సర్లు మరియు హెడ్‌లైట్లను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మోటార్ వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ కంపెనీ తయారీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం చేసే సైలెన్సర్లను ఉపయోగించే వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ఒంగోలు టౌన్‌లో డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ సీఐలు, ట్రాఫిక్ సీఐ ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల శబ్ద కాలుష్యం కొంత మేర తగ్గిందన్నారు. అదే విధంగా ఎల్ఈడి లైట్లపై కూడా చర్యలు తీసుకున్నామని తెలిపారు.బైకులకు కంపెనీలు నిర్దేశించిన సైలెన్సర్‌లను తొలగించి ఇతర సైలెన్సర్‌లను అమర్చడం వల్ల శబ్ద, గాలి కాలుష్యం పెరుగుతుందని, ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని, మాడిఫైడ్ సైలెన్సర్‌లను ఉపయోగించవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, ఏ ఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ జగదీష్, ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, ఆర్ఐ సీతారామరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు కోటయ్య, శ్రీనివాసులు మరియు ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి

**ఉలవపాడు,మార్చి 25,ప్రభాతవార్త**

మండలంలోని కరేడు మరియు చాకిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ తనిఖీ చేశారు. ల్యాబ్ కు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు.రక్త పరీక్షలు కచ్చితంగా నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ కు సూచించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి అనిల్ కుమార్ చాకిచెర్ల వైద్యాధికారి ప్రనుత,ల్యాబ్ టెక్నీషియన్ మోనిక, సబ్ యూనిట్ అధికారి భాస్కర్, సూపర్వైజర్ రవి, ఆరోగ్య కార్యకర్తలు అల్తాఫ్, సురేష్, షఫీ పాల్గొన్నారు.



## అద్దంకి నియోజకవర్గ గృహ నిర్మాణ పురోగతిపై మంత్రి సమీక్ష

**- సెప్టెంబర్ 2026 లోపు పెండింగ్ గృహాలన్నీ పూర్తి చేయాలి**

**అద్దంకి, మార్చి 25, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గంలో గృహ నిర్మాణ పురోగతిపై విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ డీహెచ్‌హెచ్ పి. శ్రీనివాస ప్రసాద్, డీఈఈ ఎం.వి.వి.ఎస్. దుర్గా రమేష్, ఏఈలతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణ దశలను మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. నియోజకవర్గంలో పిఎంఎవై 1.0 కింద మొత్తం 6,710 గృహాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 4,010 గృహాలు పూర్తయ్యాయని, మిగిలిన 2,700 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు.

### మండలాల వారీగా పురోగతి వివరాలు ::

అద్దంకి మండలంలో మొత్తం 645 గృహాలు మంజూరు కాగా, 361 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 284 గృహాలలో బేస్మెంట్ దశలో 251, లింటెల్ దశలో 8, రూఫ్ లెవల్‌లో 25 గృహాలు ఉన్నాయి. బల్లికురవ మండలంలో మొత్తం 1,033 గృహాలు మంజూరు కాగా, 686 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 347 గృహాలలో బేస్మెంట్ దశలో 266, లింటెల్ దశలో 49, రూఫ్ లెవల్‌లో 32 గృహాలు ఉన్నాయి. జె.పంగులూరు మండలంలోమొత్తం 1,006 గృహాలు మంజూరు కాగా, 615 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 434 గృహాలలో బేస్మెంట్ దశలో 330, లింటెల్ దశలో 21, రూఫ్ లెవల్‌లో 75 గృహాలు ఉన్నాయి. కొరిశపాడు మండలంలో మొత్తం 863 గృహాలు మంజూరు కాగా, 429 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 410 గృహాలలో బేస్మెంట్ దశలో 199, లింటెల్ దశలో 145, రూఫ్ లెవల్‌లో 66 గృహాలు ఉన్నాయి. సంతమాగులూరు మండలంలో మొత్తం 1,090 గృహాలు మంజూరు కాగా, 680 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన 834 గృహాలలో బేస్మెంట్ దశలో 710, లింటెల్ దశలో 24, రూఫ్ లెవల్‌లో 102 గృహాలు ఉన్నాయి. అద్దంకి అర్బన్‌అర్బన్ పరిధిలో 2,073 గృహాలు మంజూరు కాగా, 1,239 గృహాలు పూర్తయ్యాయి. మిగిలిన గృహాల్లో 322 లింటెల్ దశలో, 302 రూఫ్ లెవల్ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు.



### అదనపు ఆర్థిక సాయం- బిల్లుల చెల్లింపు ::

ప్రభుత్వం ప్రతి ఇంటికి ఇచ్చే రూ. 1.80 లక్షల ఆర్థిక సాయంతో పాటు, బిసి, ఎస్.సి. లకు రూ. 50,000/, ఎస్‌టి లకు రూ. 75,000/ అదనపు సాయం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం నిధుల కొరత లేదని, పనులు జరిగిన వెంటనే బిల్లులు సకాలంలో లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

### పిఎంఎవై 2.0 ఆదేశాలు

పిఎంఎవై 2.0 కింద అద్దంకి అర్బన్ కు 174 గృహాలు మంజూరు కాగా, ఇంకా 107 గృహాలు ప్రారంభించాల్సి ఉందని, వీటిని వెంటనే మొదలుపెట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

6_6.qxd 3/25/2026 11:48 PM Page 1



## నూతన వధూవరులకు తండ్రి తనయుల ఆశీర్వాదం





**బల్లికురవ, మార్చి 25, ప్రభాతవార్త**
సంగండైరీ చైర్మన్,పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర, జ్యోతిర్మయిల కుమార్తె వివాహం బుధవారం గుంటూరు కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, ఆయన తనయుడు చీరాల వైకాపా ఇన్‌చార్జికరణం వెంకటేష్‌బాబులు హాజరయ్యారు. నూతన వధూవరులు వైదీప్తి, కెవిన్ రామ్‌లను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రంలోని పలువురు మంత్రులు ఈ కార్యక్రమంలో తండ్రి తనయులను ఆప్యాయంగా పలకరించి, అక్కువ చేర్చుకున్నారు.

## 27న కళ్యాణ మండపం ప్రారంభం



**బల్లికురవ, మార్చి 25, ప్రభాతవార్త**
శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా మండలం లోని అంబడిపూడి గ్రామంలో ఈ నెల 27న సీతారాముల కళ్యాణ మండపాన్ని ప్రారంభించ నున్నట్లు ఆలయ అభివృద్ది కమిటీ తెలియజేసింది. గ్రామస్తుల సమిష్టి కృషితో రూ.40లక్షల వ్యయంతో అర్చకుని నివాసంతో పాటు,కళ్యాణ మండపాన్ని కూడా నిర్మించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సుబ్బారెడ్డి మాస్టర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని,స్వామివారి ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం ప్రారంభమవుతుందని తెలియజేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పార్టీ అధినేతను కలిసిన వైకాపా నేతలు



**బల్లికురవ, మార్చి 25, ప్రభాతవార్త**
తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి అశోక్‌కుమార్, వైపీ భద్రారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ దేవినేని కృష్ణబాబుతో పాటు, 40 మంది పార్టీనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచే రీతిలో పార్టీ అధినేత ప్రసంగించినట్లు తెలిసింది. గ్రామ స్థాయిలో అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు గళం విప్పాలని అధినేత పిలుపునిచ్చినట్లు కన్వీనర్ కృష్ణబాబు తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, మార్చి 25, ప్రభాతవార్త**
గుంటూరులోని ఎస్ కన్వెన్షన్ హాల్ నందు పొన్నూరు శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకురాలు

**మార్టూరు, మార్చి 25, ప్రభాతవార్త**
మార్టూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాయల్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలను విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ గంగా భవాని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## పొదిలి ఆర్టీసీ బస్టాండ్లో శుద్ద జల ప్లాంట్‌ను ప్రారంభించిన జోనల్ చైర్మన్ సురేష్ కుమార్



**కొనకనమిట్ల, మార్చి 25, ప్రభాతవార్త**
పొదిలి ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన శుద్ద జల ప్లాంట్‌ను నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఆర్టీసీ మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని, స్త్రీ శక్తితో బస్సులలో పెరిగిన మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా త్వరలో కొత్త బస్సులు ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరు జోనల్ పరిధిలోని ప్రతి ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు మెరుగైన రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాబోయే ఏప్రిల్ నెల కల్లా ప్రతి బస్టాండ్లో ఆర్వో ప్లాంట్ దాతల సహకారంతో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్ఎం సత్యనారాయణ, పొదిలి ఆర్టీసీ డీఎం శంకరరావు,కనిగిరి, మార్కాపురం,గిద్దలూరు ఆర్టీసీ అధికారులు, దాత విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్




**మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మార్కాపురం లోని సబ్ జైలును జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విచారణ ఖైదీలను మరియు కేసులలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను, వారి కేసుల వివరములను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మను మంచిని, చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం మనుషులు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలు ఉండాలని, అవి కొరవడిననాడు మానవ సంబంధాలు మరియు కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సమాజంలో శాంతి ఉండదన్నారు. మనుషులు ఆవేశంతో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, నిగ్రహం నశించి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదన్నారు. మత్తు పదార్థాలను వాడిన యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసుకోవడమే కాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని, ఇంద్రియ నిగ్రహం లేక నేరాలకు పాల్పడుతున్నారన్నారని, చేసిన తప్పులకు పశ్చాతాపం చెంది, చెడు అలవాట్లను వీడి పటిష్టమైన కుటుంబ వ్యవస్థను ఏర్పరచుకోవాలన్నారు. బెయిలు, అరెస్టు ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాలను, వారికి అందుతున్న ఆహారము పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు ప్యానెల్ న్యాయవాదులు ఎస్‌కె జహీర్, సలాం, సబ్ జైల్ సూపరెండెంట్ ఎం.విజయ్ కుమార్, పి యల్ వి షేక్ బాషా, కోర్ట్ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి.. అదుపులో 8 మంది

**- రూ.21300 స్వాధీనం**



**పామూరు, మార్చి 25, ప్రభాతవార్త**
మండలంలోని అనుమునిగిరి ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందటంతో ఏఎస్సై జిలాని భాష ఆధ్వర్యంలో దాడి జరిపి ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద గల రూ.21,300 రూపాయల నగదుతో పాటు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కట్టా అనూక్ తెలియజేశారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందాలు, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కాక తప్పదని హెచ్చరించారు.

## గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- పెద్ద బొమ్మలాపురం ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనుల శంకుస్థాపన**

**భూమి పూజలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**




**పెద్దదోర్నాల, మార్చి 25, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామంలో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 42 లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేసి భూమి పూజతో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం కీలక అడుగు వేసినట్లు తెలిపారు. పెద్ద బొమ్మలాపురం గ్రామస్తులు చాలా కాలకంగా ఎదురు చూస్తున్న ఈ ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులు సహా ప్రతి ఒక్కరికి సమీపంలోనే వైద్య సేవలు అందుతాయన్నారు. గ్రామీణ ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయానికి చికిత్సలు పొందే అవకాశాలు పెరుగుతాయని వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇలాంటి ఉప కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయనపేర్కొన్నారు.

**పెద్దబొమ్మలాపురంలో మరో అభివృద్ధి అడుగు :**
పెద్దబొమ్మలాపురంలో జల జీవన్ మిషన్ ఆధ్వర్యంలో 19 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు పనులకు టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించడం జల జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం అని ప్రతి ఇంటికి మంచినీరు అందాలంటే ఇలాంటి ప్రాజెక్టులు అవసరమని, మన ప్రాంత ప్రజల దశను మార్చబోయే వెలుగొండ ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందని,ఇది సాధ్యమవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో మన యర్రగొండపాలెం నియోజకవర్గం మాత్రమే కాదు, మొత్తం ఉమ్మడి ప్రకాశం జిల్లాకి శాశ్వత నీటి పరిష్కారం అవుతుందని గూడూరి ఎరిక్షన్‌బాబు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, పెద్ద బొమ్మలాపురం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పెద్దబొమ్మలాపురం గ్రామంలో నీటి కల సాకారం

**- జలహారతులతో ఘన ప్రారంభం**

**- 40 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించిన ఎరిక్షన్‌బాబు**



**పెద్దదోర్నాల, మార్చి 25, ప్రభాతవార్త**
పెద్దబొమ్మలాపురం గ్రామ ప్రజల నాలుగు దశాబ్దాల కల సాకారమైంది. గండి చెరువు నుంచి సప్లై ఛానల్ ద్వారా వెన్న పాపిరెడ్డి చెరువుకు నీటిని విడుదల చేయడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. బుధవారం పెద్ద బొమ్మలాపురంలో జరిగిన రైతన్న మీ కోసం రైతు వద్దకు నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు సాంప్రదాయ పూజలు మధ్య జల హారతి ఇచ్చి నీటి ప్రవాహాన్ని స్వాగతించారు. ఏళ్ల తరబడి నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామానికి గండి చెరువు ఆశా కిరణంగా నిలిచింది. రైతులు గ్రామస్తులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ నీటి సరఫరా కలను సాకారం చేసిన నాయకుడిగా గూడూరి ఎరిక్షన్‌బాబును గ్రామస్తులు అభినందిస్తున్నారు. పూజల అనంతరం నీటి ప్రవాహం ప్రారంభం కావడంతో ఆనందంతో కేరింతలు కొడుతూ ఈ చారిత్రక ఘట్టాన్ని పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ రైతే రాజని, రైతు సమస్యలతో ఉంటే అభివృద్ధి కుంటుపడుతుందని, అందుకే రైతు సమస్యలను పరిష్కరించుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదే క్రమంలో రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నాని తెలిపారు.

## షాదీఖానా నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తాం

**- రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్**



**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త**
షాదీఖానా నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీడీపీ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలో టీడీపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి సతీమణి ఇటీవల మరణించిన నేపథ్యంలో,వారి కుటుంబసభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, టీడీపీ పార్టీ విధానాలు మరియు ముస్లిం మైనారిటీల అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్, పట్టణ సీనియర్ తెలుగుదేశం నాయకులు మొగల్ ఫిదా హుస్సేన్ బేగ్, ఖాన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్, ఉపాధ్యక్షులు చిన్న కాసిం, షాకీర్, కౌన్సిలర్ చిన్న షెక్షావలి, పాలవలి, కాసిం సాహెబ్, షేక్ నాసర్, కరీం భాషా, షఫీ, మోలాలి, నూరుల్లా, రహమాన్, షేక్ తాజ్, ఖాదర్ మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### తాగునీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి - ఎంపీపీ

**సీఎస్‌పురం, మార్చి 25, ప్రభాతవార్త**
మండలంలోని మొత్తం 23 గ్రామ పంచాయతీల పరిధిలో రానున్న వేసవిలో తాగునీరు ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్‌లో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, జాజుల తిరుపాలు మాట్లాడుతూ కందుల కొనుగోలులో రూ.250 దాకా క్వింటాకు వసూళ్లు చేస్తున్నారనగా, దీనిపై పీఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ హమాలీల ఖర్చులు, కందుల జల్లెడ కూలీ ఖర్చుల కింద రైతుల ఇష్టంతోనే ఇస్తున్నారన్నారు. ఏవో మాట్లాడుతూ ఎటువంటి అక్రమాలు లేవన్నారు. వైద్యశాలలో వసతులపై పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీటీసీలు మితికాల ప్రభావతి, ఆర్‌కేపల్లి ఎంపీటీసీ పాతర లలితమ్మలు ప్రశ్నించగా వైద్యశాల ఆవరణలో భవన నిర్మాణం పూర్తవుతోందని, ఫర్నీచర్‌తో పాటు, బెడ్లు, ఇతర వస్తువులకు మరమ్మత్తులు చేయించనున్నట్లు డాక్టర్ మురళి సమాధానమిచ్చారు. ఉపాధి పనులపై ఎంపీటీసీలు తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఖాదర్‌బీ బుజ్జి, యనమల పెద్ద సుబ్బయ్యలు ప్రశ్నించగా అర్హులైన వారందరికి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీపీ మూడమంచు ఉపాధి ఏపీవో సుబ్బారావుకు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పాఠశాలలను మూసివేయడం సరికాదని వైస్ ఎంపీపీ ప్రభంజన, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి సమావేశంలో ప్రశ్నించగా దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ బడి బయట పిల్లలందరిని పాఠశాలకు వచ్చేలా చూడాలని, పేదలకు వరం లాంటి ప్రభుత్వ పాఠశాలలను మేసివేసే పరిస్థితులు లేకుండా చూడాలని ఎంపీపీ ఎంఈఓ ప్రసాదరావుకు సూచించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు వచ్చేలా చూడాలని పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు కోరగా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులు చేసిన వాటికి బిల్లుల చెల్లింపులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా బోర్లు, చేతి పంపులు మరమ్మత్తులకు గురై ఉంటే తక్షణం బాగు చేయించాలని ఎంపీపీ సూచించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరగా సమస్యలు పరిష్కరిస్తామని బిల్లుల చెల్లింపులో ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల నుండే రూ.1.45 కోట్లు బకాయిలు ఉన్నాయని చెల్లించేలా చూడాలన్నారు. కన్వెన్షన్ కోసం అంగన్‌వాడీ కేంద్రాలు, వీధి లైట్లు మీటర్లు ఇస్తామన్నారు. వేసవి దృష్ట్యా గ్రామ పంచాయతీ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులైన పేదలందరికి పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ మూడమంచు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీవో వి.బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు బైరెడ్డి తిరుపతిరెడ్డి, మితికాల ప్రభావతి, జాజుల తిరుపాలు, పాతర లలితమ్మ, సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ, సర్పంచ్ యనమల పెద్ద సుబ్బయ్య, ఏఓ పి.మధుబాబు, డాక్టర్ ఎన్.మురళి, ఏపీవో సుబ్బారావు, ఎంఈఓ ప్రసాదరావు, విద్యుత్ ఏఈ ఎల్.రమేష్, హౌసింగ్ ఏసీ డి.శివ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృపావరం, పలువురు పాల్గొన్నారు.

### భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభలు ఏర్పాటు చేసుకోవాలి

**తాళ్లూరు, మార్చి 25,ప్రభాతవార్త**
గుంటి గంగా భవాని అమ్మవారి 101వ వార్షిక తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభలు ఏర్పాటు చేసుకోవాలని దర్శి సీఐ వై. రామారావు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఏప్రిల్ మూడో తేది జరగనున్న గుంటి గంగా భవాని అమ్మవారి తిరునాళ్లకు ప్రభలు ఏర్పాటు చేసుకోనున్న నిర్వాహకులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రధాన రహదారి, ఆలయానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరం తిరునాళ్ల లో ప్రభలు వలన భక్తులకు ట్రాఫికు అంతరాయం ఏర్పడి భక్తులు అనేక ఇబ్బందులు పడ్డారని .దానిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో అన్ని శాఖల అధికారులు, ప్రభల నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

## మాలపాడులో పశు వైద్య శిబిరం



**పొన్నలూరు, మార్చి 25,ప్రభాతవార్త**
మండలంలోని మాలపాడులో కొండేపి వ్యవసాయ మార్కెట్ కమిటీ, పశు సంవర్ధకశాఖ మరియు ఒంగోలు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరము మరియు మేలు జాతి లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒంగోలు పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ బి.మురళీకృష్ణ మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వలన జాతి లక్షణాలు కలిగిన పెయ్యదూడలు మాత్రమే పుడతాయని వీటిని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై 150 రూపాయలకు అందజేస్తుందని ఈ పథకాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 22 పశువులకు గర్భకోశ వ్యాధులకు ,తిరిగిపొర్లే పశువులకు ఉచితంగా చికిత్స చేయడం జరిగింది.రైతులకు ఉచితంగా మినరల్ మిక్సర్ ప్యాకెట్లు,లివర్ టానిక్ లు మరియు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.దూడల ప్రదర్శన నిర్వహించి వాటిలో జాతి లక్షణాలు కలిగిన దూడను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల పార్టీ నాయకులు కర్నా కోటిరెడ్డి,పశు వైద్యాధికారులు డాక్టర్ పి. కోటేశ్వరరావు, డాక్టర్ జె. శివరామకృష్ణ, ఏఎంసి సెక్రెటరీ జి.రవికుమార్, పశుసంవర్ధక సహాయకులు మల్లీశ్వరి, పశువైద్య సిబ్బంది,గ్రామ నాయకులు కృష్ణారెడ్డి, మధు,చిన్నబ్బాయి మరియు రైతులు పాల్గొన్నారు.

## ధర్మ మార్గంలో నడుచుకునే వారికి శ్రీ లలితా పరాభట్టారిక అనుగ్రహంతో అన్నీ విజయాలే

**- ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు**




**ఒంగోలు కల్చరల్,మార్చి 25,ప్రభాతవార్త**
వసంత నవరాత్రులనే లలితా నవరాత్రులు అంటారని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, స్వర్ణకంకణ గ్రహీత, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేట సాయిబాబా మందిరంలో జరుగుతున్న వసంత నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వసంత నవరాత్రుల విశిష్టత గురించి ప్రసంగించారు. ప్రతి సంవత్సరం నాలుగు నవరాత్రులు జరుపుకోవడం హిందువుల సంప్రదాయమని అన్నారు. చైత్ర మాసంలో లలితా నవరాత్రులు, ఆశ్వయుజమాసంలో దేవి శరన్నవరాత్రులు, ఆషాడ మాసంలో వారాహి నవరాత్రులు, మాఘ మాసంలో శ్యామల నవరాత్రులు నిర్వహిస్తారని అన్నారు. శ్రీపరాభవ నామ సంవత్సరంలో పర అన్నపదం లలితా పరాభట్టారిక నామధేయమని తెలిపారు. భవ అంటే శివుడు అని ఈ సంవత్సరానికి ఆదిదేవతలుగా పార్వతీ పరమేశ్వరులు కొలువై ఉన్నారని అన్నారు. ధర్మ మార్గంలో నడుచుకునే వారికి శ్రీ పరాభవ నామ సంవత్సరంలో లలితాపరాభట్టారిక అనుగ్రహంతో అన్ని విజయాలే సిద్ధిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఉపన్యాసకుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు సతీమణి పద్మావతి దంపతులను వేద ఆశీర్వచనంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అళహరి చంచలరావు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ గాయకులు ఐ.మురళీకృష్ణ, సంతపేట సాయిబాబా మందిరం మహిళా యువసేన అధ్యక్షురాలు దామచర్ల లక్ష్మి ప్రసన్న కుమారి, అక్కినేని కళాపరిషత్ అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య, గాయకులు మొవ్వ నాగేశ్వరరావు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అగస్త్యరాజు వెంకట శివ సుబ్రహ్మణ్యం, చిలకపాటి రంగారావు, అమిరపు కోదండరాం, రాంప్రసాద్, చిన్ని సుబ్రహ్మణ్య, ఏనుగుల సురేషబాబు, ఓరుగంటి ప్రసాద్ డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం



**ఒంగోలు కల్చరల్,మార్చి 25,ప్రభాతవార్త**
ఒంగోలులో కూచిపూడి నేర్చుకుంటున్న బిందు ప్రియారెడ్డి ,బిల్వనాథ్‌కి గజ్జ పూజ కార్యక్రమం జరిగింది.నాట్య గురువు కేలక్ష్మి పర్యవేక్షణలో బిందు ప్రియారెడ్డి బిల్వనాద్.గజ్జ.పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో స్వామిని. పూజించారు.గజ్జ పూజ జరిగిన వారికి నాట్య ప్రదర్శనకు అర్హత లభిస్తుందని నాట్యగురువు.కే లక్ష్మి తెలిపారు. కూచిపూడి నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన వారు 7780698718 నెంబర్ను సంప్రదించాలని కోరారు.మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి బింబిస్తూ విలువలు నేర్పే విధంగా కూచిపూడి నాట్యం నేర్చుకునే వారికి గజ్జపూజ ఎంతో భక్తి భావంతో జరుగుతాయని అన్నారు ప్రతి ఒక్కరూ బిందు ప్రియారెడ్డిని ఆశీర్వదించాలని నాట్య గురువు కే.లక్ష్మి తెలిపారు .

### చెన్నకేశవ స్వామివారి హుండీ ఆదాయం రూ.10,81,510/-లు



**మార్కాపురం టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణ నడిబొడ్డున వెలసియున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి హుండీ ఆదాయం 91 రోజులకు గాను రూ.6,33,012/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంలో దేవాలయ ఇన్స్పెక్టర్ ఆర్.కె. చైతన్య పర్యవేక్షణలో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గతంలో 84 రోజులుగానురూ.6,33,012/-లు వచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం 91రోజులకుగాను రూ.10,81,510/-లు వచ్చినట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి పాలసీలపై అవగాహన ర్యాలీ



**సింగరాయకొండ, మార్చి 25, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) సింగరాయకొండ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎల్ఐసి పాలసీలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కసుకుర్తి కోటేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సిబ్బంది ప్లకార్డులు పట్టుకుని, టోపీలు, టీషర్టులు ధరించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎల్ఐసి ఖాతాదారుల కోసం ప్రవేశపెట్టిన గ్యారెంటెడ్ బెనిఫిట్ అందించే "నవజీవన్ శ్రీ" పాలసీ మార్చి 31 తో ముగియనున్న నేపథ్యంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పాలసీ తీసుకున్న ఖాతాదారులకు గ్యారెంటెడ్ బోనస్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ ఏ.ఓ శ్రీనివాసరావు, డి.ఓలు నాగరాజు, శ్రీకాంత్, చందన, లత, ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

**- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య**




**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**
భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో నేటి యువత నిరుద్యోగం డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాలు సందర్భంగా బుధవారం సాయంత్రం దర్శిలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి యూటీఎఫ్ మండల కార్యదర్శి పి.కాశీం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ డీవైఎఫ్ఐ నాయకుడు సందు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 23 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లని ఆయన అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి సమాజంలో నిరుద్యోగం కోసం డ్రగ్స్ మాదక ద్రవ్యాలకి వ్యతిరేకంగా యువత యువకులు పోరాడాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీపిచ్చయ్య మాట్లాడుతూ సమాజంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని, ప్రభుత్వ శాఖలలో ఖాళీపోస్టులను భర్తీ చేసి యువకులకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నేటి సమాజంలో మాదక ద్రవ్యాలు ఎక్కువయ్యాయని డ్రగ్స్‌కి గంజాయి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పెంచలయ్య స్ఫూర్తితో యువకులు ముందుకు రావాలన్నారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువకులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు కుంటా వెంకటరావు, మూల రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారావు, మౌలాలి, నజీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన రద్దు

**చీరాల, మార్చి 25, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం చీరాల మండలం పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాపట్ల జిల్లా, చీరాల మండలంలో స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. అమరావతిలో మార్చి 28న ఏపీ ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఉన్నందున చీరాల పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రామసముద్రం గ్రామ సర్పంచ్ యోసేబు అకాలమరణం



**త్రిపురాంతకం, మార్చి 25, ప్రభాతావార్త**
త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామ సర్పంచ్ జినుకుటి యోసేబు (65) మృతి చెందారు. ఇటీవల కాలంలో ఆయన గుండె శస్త్రచికిత్స చేయించుకొని, చికిత్స పొందుతున్న ఆయన బుధవారం నరసరావుపేటలో ఓ ప్రైవేటు వైద్యశాలలో మృతి చెందారు. అనంతరం ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామం అయిన రామసముద్రం తరలించారు. రామసముద్రం గ్రామ నాయకులు, ప్రజలు ఆయన పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించారు.

## రాజుపాలెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం




**త్రిపురాంతకం, మార్చి 25 ప్రభాతావార్త**
త్రిపురాంతకం మండలం రాజుపాలెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో పాల్గొన్న రైతులకు తెలియపరచి ప్రభుత్వం సూచించిన పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు పై ఐదు అంశాలను పూర్తిగా చదివి రైతులకు విశ్లేషంచటం జరిగింది. అలానే రైతులు మేలైన తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే పంటలను సాగుచేయాలని ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం త్రిపురాంతకం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు, తెలుగుదేశం నాయకులు కందుల శ్రీనివాసరెడ్డి, మాణికొండ శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జి నిశాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన షేక్ ఇబ్రహీం షరీఫ్



**మార్కాపురం, మార్చి 25,ప్రభాతవార్త**
స్థానిక సబ్‌జైలును జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విచారణ ఖైదీలు మరియు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలతో మాట్లాడి వారి కేసుల వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మను సార్థకం చేసుకోవాలంటే మంచిని-చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలు లేకపోతే సమాజంలో శాంతి భంగం కలుగుతుందని పేర్కొన్నారు. ఆవేశానికి లోనై నిగ్రహాన్ని కోల్పోవడం వల్లే చాలా మంది నేరాలకు పాల్పడుతున్నారని, దాని వల్ల కుటుంబాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాక కుటుంబ బంధాలను కూడా దెబ్బతీస్తాయని హెచ్చరించారు. చట్టాలను అతిక్రమించకుండా, చేసిన తప్పులకు పశ్చాత్తాపం చెంది చెడు అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని ఖైదీలకు సూచించారు. అలాగే పటిష్టమైన కుటుంబ వ్యవస్థ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత



**గిద్దలూరు, మార్చి 25 ప్రభాతవార్త**
తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నాని వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులిపర్తి నాని ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ, నాయకత్వ లక్షణాలతో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని ప్రశంసించారు. వారి కుటుంబ జీవితం సుఖసంతోషాలతో నిండాలని, ఆరోగ్యం, ఆయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దామరపాటి గుణశేఖర్, నాయుడు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### మంగమూరులో హౌస్ టాక్స్ కలెక్షన్‌ను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, మార్చి 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలోహౌస్ టాక్స్ కలెక్షన్ బుధవారం నాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. టార్గెట్ ప్రకారం హౌస్ టాక్స్ కలెక్షన్ చేపట్టాలని ఎంపీడీవో సురేష్‌బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. హౌస్ టాక్స్ వసూళ్లకు అందరూ ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మంగమూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు ,మార్చి 25, ప్రభాతవార్త**
గుంటూరులో శ్రీ కన్వెన్షన్ హాల్లో బుధవారం నాడు పొన్నూరు శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహ వేడుకల్లో నూతన వధూవరులను సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ ఆశీర్వదించారు.

## మార్కాపురంలో ముస్తాక్ అహ్మద్ పరామర్శ

**-షాదిఖానా నిర్మాణంపై హామీ**



**మార్కాపురం, మార్చి 25,ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలో టీడీపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మోలాలి సతీమణి ఇటీవల మరణించిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టీడీపీ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మోలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పరామర్శించారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, టీడీపీ పార్టీ విధానాలు, ముస్లిం మైనారిటీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే మార్కాపురం పట్టణంలో షాది ఖానా నిర్మాణం అవసరాన్ని ప్రస్తావిస్తూ, దీనిపై త్వరలోనే చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్, పట్టణ సీనియర్ టీడీపీ నాయకులు మొగల్ ఫిదా హుస్సేన్ బేగ్, ఖాన్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్, ఉపాధ్యక్షులు చిన్న ఖాశిం, షాకీర్, కౌన్సిలర్ చిన్న షెక్షావలి, పాలవలి, కాసిం సాహెబ్, షేక్ నాసర్, కరీం భాషా, షఫీ, మోలాలి, నూరుల్లా, రహమాన్, షేక్ తాజ్, ఖాదర్ మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలతో రైతుల కిసాన్ గోష్టి

**- వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించి సేంద్రీయ విధానాలను అనుసరించాలి**

**- ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జాన్సన్**



**మార్కాపురం, మార్చి 25,ప్రభాతవార్త**
ఆత్మ మార్కాపురం బ్లాక్ ఆధ్వర్యంలో నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలతో కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జాన్సన్ మాట్లాడుతూ వ్యవసాయంలో పెట్టుబడిని తగ్గించి సేంద్రీయ విధానాలను అనుసరించాలని, నాణ్యమైన పంటలను ఉత్పత్తి చేయాలని రైతులకు సూచించారు. తెగుళ్ల శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య పప్పు సెనగ పంటలో కొత్త రకాలు, తొలి దశ మరియు పూత-కాయ దశల్లో వచ్చే ప్రధాన తెగుళ్లపై అవగాహన కల్పించారు. డాక్టర్ కిరణ్మయి కొర్ర పంటలో గరుడ, సూర్య నంది వంటి కొత్త రకాల గురించి వివరించి, ఇవి 60-70 రోజుల్లో కోతకు సిద్ధమవుతాయని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో కొర్ర సాగు చేసి, రబీ సీజన్‌లో పప్పు శనగ సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయని సూచించారు. మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ బాలాజీ నాయక్ నేల ఆరోగ్యం ప్రాధాన్యాన్ని వివరించి, ప్రధాన పంటకు ముందు మట్టి నమూనాలు తీసుకుని పరీక్షలు చేయించుకోవాలని, ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. డాక్టర్ కవిత పచ్చి ఎరువుల సాగు ప్రాముఖ్యతను తెలియజేసి, రసాయన ఎరువులను తగిన మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, మార్కాపురం, కంభం మండలాల వ్యవసాయ అధికారులు ఎన్ లక్ష్మీనారాయణ, దేవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఐదు మండలాలకు చెందిన రైతులు హాజరై శాస్త్రవేత్తల సూచనలు పొందారు.

## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి**




**రాచర్ల మార్చి 25 ప్రభాతవార్త**
వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల ఎంపీపీ షేక్ ఖాసింబి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. చేతిపంపులను వినియోగంలోకి తీసుకురావాలని ఎక్కడైనా మరమ్మతులకు గురై ఉంటే వాటిని మరమ్మతులు చేయించాలన్నారు. విద్యుత్ సమస్య వల్ల మోటార్లు పనిచేయకపోతే చేతిపంపులుఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో క్రొత్తగా నిర్మించిన నీటితోట్లు నీటితో నింపి పశువులకు, పశుపోషకులకు దాహార్తిని తీర్చాలన్నారు. వ్యాధుల నిర్మూలనకు పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆయన పదవీ కాలం పూర్తయ్యే సర్పంచుల సేవలను కొనియాడి వారిని ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ స్వాతి, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ ఓవికేఎస్ కుమార్, ఎంఈఓ మొయినుద్దీన్, విద్యుత్ ఏఈ బాలగురవయ్య, పిఆర్ ఏఈ రంగస్వామిరెడ్డి, ఏవో మహబూబ్ బాషా,ఏపీవో మహాలక్ష్మి, ఏపిఎం నరేష్,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్‌రెడ్డి, ఆర్టిసి శంకర్‌నాయుడు,వైద్యాధికారి ఖాదర్ బాషా, పశువైద్యాధికారి హరిబాబు, ఎంపీటీసీలు సుబ్బరాయుడు, రవి,రాజేశ్వరి, ఎలిశమ్మ, వెంకటేశ్వర్లు, ఖాసింబి, సర్పంచులు దేవదానం,లక్ష్మీదేవి, లతీఫ్, వెంకటరంగారెడ్డి, కాశిరెడ్డి,రంగలక్ష్మమ్మ, బాలేశ్వరమ్మ, కోఆప్షన్ సభ్యుడుడాక్టర్ భాష,కార్యదర్శులు శివరామకృష్ణ, బాలస్వామి, ప్రతాపరెడ్డి, శిరీషదేవి, విష్ణువర్ధనాచారి,అనిల్, సురేష్,నాయక్, గణేష్, రంగనాయకులు, సరస్వతి దేవి, టిడిపి నాయకులు యోగానంద్, జీవనేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, సనవుల్లా ఖాన్, కాశిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కంభంలో మల్లిఖార్జున సూపర్ స్పెషాల్టీ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ శ్రీవాణి



**కంభం, మార్చి 25 ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని మల్లిఖార్జున సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను బుధవారం డిఎంహెచ్ఓ శ్రీవాణి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉషారాణిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో కాలంచెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు అందడంతో సమాచారమందుకున్న వారు వైద్యశాలను తనిఖీ చేశారు. వివరాలలోకి వెళితే ఈ నెల 6వ తేదీ కంభం అర్బన్ కాలనీకి చెందిన షేక్ ఫరీద తన 18 నెలల పాప జోహాకు జ్వరం రావడంతో పట్టణంలోని మల్లికార్జున మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం పాప బలహీనంగా ఉందని హాస్పిటల్లోని మందుల షాపులో సిరప్ కొన్నారు. పాపకు సిరప్ తాపగా వాంతులు, విరోచనాలు అయ్యాయి. తల్లిదండ్రులు సిరప్‌ను పరిశీలించగా అప్పటికే సిరప్ కాలం చెల్లిపోయినట్లుగా గమనించారు. వెంటనే పాపను అదే వైద్యశాలకు తీసుకెళ్లగా మరల ట్రీట్మెంట్ చేశారు. తల్లిదండ్రులు వైద్యులను గడువుముగిసిన సిరప్ తాగడం వలననే ఇలా జరిగిందని ప్రశ్నించగా డాక్టర్లు నిరక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ప్రైవేటు వైద్యశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు వారు ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యశాలలో వినియోగిస్తున్న మందుల వివరాలు, వైద్యశాలలో రోగులకు అందిస్తున్న చికిత్సలు, వైద్యశాల పరిసరాలను పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## గిద్దలూరు సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ ఇబ్రహీం షరీఫ్



**గిద్దలూరు, మార్చి 25 ప్రభాతవార్త**
గిద్దలూరులోని సబ్ జైలును ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షేక్ ఇబ్రహీం షరీఫ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న విచారణ ఖైదీలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ప్రవర్తించాలని సూచించారు. బెయిల్ పొందిన అనంతరం విడుదలైన విచారణ ఖైదీలు, కేసు పూర్తయ్యే వరకు ప్రతి వాయిదాకు కోర్టులో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. నేరప్రవృత్తిని విడిచిపెట్టి, బాధ్యతగల పౌరులుగా మారాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. అరెస్ట్, బెయిల్, సింగిల్ స్యూరిటీ, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా బలహీనులైన వారికి మండల న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని అందిస్తామని తెలిపారు. అలాగే ఖైదీలకు అందిస్తున్న ఆహారం, సదుపాయాలు, సరుకుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ఓంకార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె భరత్ చంద్ర, లీగల్ ఎయిడ్ న్యాయవాది బి రాజ్ కుమార్ నాయక్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, సబ్ జైలు సూపరింటెండెంట్ యు లింగారెడ్డి, జైలు సిబ్బంది, విచారణ ఖైదీలు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం పెరుగుదల

**- చెన్నకేశవ స్వామి దేవస్థానానికి రూ.10.81లక్షలు**



**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త**
శ్రీ లక్ష్మీ ్మ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా, మొత్తం రూ.10,81,510 ఆదాయం లభించింది. ఈ లెక్కింపును దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసులు రెడ్డి, దేవాలయ ఇన్స్పెక్టర్ ఆర్‌కే చైతన్య పర్యవేక్షణలో నిర్వహించారు. గతంలో 84రోజుల కాలానికి రూ.6,33,012 ఆదాయం రాగా, ప్రస్తుతం 91 రోజుల వ్యవధిలో రూ.10,81,510 రావడం విశేషం. భక్తుల రాకపోకలు పెరగడంతో పాటు, విరాళాలు కూడా గణనీయంగా పెరిగినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి భక్తులు ఇలాగే సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కురిచేడుకు నూతన ఎంఈఓ నియామకం



**కురిచేడు, మార్చి 25, ప్రభాతవార్త**
కురిచేడు మండలానికి నూతన ఎంఈఓగా పామిశెట్టి కోటయ్య నియమితులయ్యారు.గుంటూరు ఆర్జేడీ ఈ మేరకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో ఇక్కడ ఎంఈఓగా పని చేస్తున్న ఆర్.వస్త్రాం నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. కాగా నూతన ఎంఈఓ గురువారం నాడు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**వెలిగండ్ల, మార్చి 25, ప్రభాతవార్త**
మండలంలోని గన్నవరం గ్రామంలో మూడు కోట్ల 70 లక్షల నిర్మాణంతో చేపట్టిన బ్రిడ్జిని రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పట్టు వదలని విక్రమార్కుడిలా 12 ఏళ్లుగా నిర్మాణంలో ఆగి ఉన్న బ్రిడ్జిని ఈ ప్రాంత వాసుల బాధలను తెలుసుకొని ఆయనే చేపట్టిన బ్రిడ్జిని మరలా ఎమ్మెల్యే అయిన తర్వాత నిర్మాణం పూర్తి చేసి నా చేత ప్రారంభించడం ఆనందకరంగా ఉందన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకొని దాన్ని పట్టుదలగా పూర్తి చేసే ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని పనులను తీసుకొని వచ్చి కనిగిరిని అన్ని రకాల అభివృద్ధి చేసినటువంటి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ 2009లో తొలి సారిగా తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఈ ప్రాంత వాసులను బాధలను తెలుసుకొని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల బ్రిడ్జి ఆగిపోయిందన్నాఉ. అనంతరం ఇద్దరు ఎమ్మెల్యేలు మారిన ఈ బ్రిడ్జిని పూర్తి చేయలేకపోయారని మరలా నిర్మాణాన్ని పూర్తి చేసే అవకాశం నాకు దక్కడం ఆనందకరమని ఈ ప్రాంత వాసులు నేను ఎలక్షన్స్ సమయంలో 82 తిరిగేటప్పుడు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిస్తే ఈ బ్రిడ్జి పూర్తి చేస్తేనే మీ ప్రాంతానికి వస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనుకున్న మాట ప్రకారం ఆ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసి వారికి ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 15 ఏళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక వర్షాకాలంలో అవస్థలు పడిన ప్రజలకు ఈ రోజుతో వారి కల నిజమైందని ఆయన అన్నారు. అనంతరం ఇదే గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మీ, టీడీపీ అధ్యక్షుడు ఇంద్ర భూపాల్‌రెడ్డి, రావి శ్రీనివాసులు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మీనిగ కాశయ్య, కేసరి రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, సోము చౌడారెడ్డి, యేరువ చెంచిరెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, గుంటక జయరాంరెడ్డి, గవదకట్ల హరికృష్ణ, మేడం మహేష్, తీట్ల నారాయణ, సానా జైపాల్, గజ్జల భాస్కర్‌రెడ్డి, గజ్జల రమణారెడ్డి, గజ్జల లక్ష్మణ్‌రెడ్డి, సోము చౌడారెడ్డి, రైతులు , ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు సాంకేతికతను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



**వెలిగండ్ల, మార్చి 25, ప్రభాతవార్త**
రైతన్న మీ కోసం పథకం ద్వారా రైతులకు సాంకేతికత ప్రభుత్వ మద్దతు అందించి సాగును లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెలిగండ్ల మండలం గన్నవరం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రైతన్న మీ కోసం కార్యక్రమం ద్వారా పంటల రక్షణ ఉత్పాదక పెంచడంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు ఒక లక్ష 45000 మందిరైతు కుటుంబాలను విశ్లేషించినట్లు తెలిపారు. రైతుల సమస్యలను పూర్తి అర్థం చేసుకోవడం వారిని ఆదాయం పెంచేందుకునే దిశగా మార్గాన్ని నిర్దేశించడమే దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వానికి వ్యవసాయ శాఖకు మధ్య సమన్వయం మరింత బలపడుతుందన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నగదును జమ చేయడం జరిగిందన్నారు. రైతుల ఆదాయం పెంచడానికి శాస్త్రీయ సాగు పద్ధతులను గ్రామ స్థాయిలో విస్తరించడానికి ఈ కార్యక్రమం ఎంతో విలువైందని తెలిపారు. రాబోయే పంట సీజన్లకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు,పరికరాలు, విత్తనాలు, ఎరువులు నీటి ప్రణాళికలు, పంట రకాలను సంబంధించి ముందస్తు అనుసంధానంకు దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి,రావి శ్రీనివాసులు, ఎంపీపీ రామన మహాలక్ష్మీ, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు ఇంద్ర భూపాల్‌రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మీనిగ కాశయ్య, సోము చౌడారెడ్డి, కేసరి రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, ఏరువా చెంచిరెడ్డి, ముక్కు శ్రీను, గుంటక జయరామిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్లు, గజ్జల భాస్కర్‌రెడ్డి, గజ్జల రమణారెడ్డి, గజ్జల లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా లక్ష్మణ, హనుమ సమేత కోదండ రామస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలోని రజక వాడలో బుధవారం నాడు శ్రీ సీతా లక్ష్మణ్, హనుమ సమేత కోదండ రామస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో దాతలసహకారంతో ఈ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈనెల 23వ తేదీ నుండి ప్రారంభమైన ఈ వేడుకలు 25వ తేదీతో ముగిశాయి. మద్దిపాడు మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నరసాయపాలెంకు చెందిన వేద పండితులు దీవి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో ఐదుగురు బృందం పర్యవేక్షణలో ఈ ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు. పలు కేంద్రాల నుంచి భక్తులు ఈ వేడుకలకు తరలివచ్చారు. జిల్లా టీడీపీ నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, టీడీపీ నేతలు సాయన అంజయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావులు ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ఠ వేడుకలకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు పూజలు నిర్వహించారు.

## లారీ ఢీకొని ఇద్దరు న్యాయవాదులు మృతి



**సంతనూతలపాడు ( మద్దిపాడు) మార్చి 25 ప్రభాతవార్త**
మద్దిపాడు మండలం వెంకట రాజుపాలెం గ్రామ సమీపాన హైవేపై లారీ కంటైనర్ ఢీకొని మోటార్ సైకిల్ పై ఒంగోలు వెళ్తున్న న్యాయవాదులు కె. మారుతి నందన్, గంటా శ్రీనివాసరావులు మృతి చెందారు. వీరు గ్రోత్ సెంటర్ సమీపంలో భోజన నిమిత్తం ఒక డాబా కు వెళ్లారు. భోజనం ముగించుకొని తిరిగి ఒంగోలు వస్తుండగా ఎదురుగా లారీ కంటైనర్ అతివేగంగా వస్తూ వీరిని ఢీ కొట్టినది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ పై వెనుక కూర్చున్న వ్యక్తి కింద పడిపోయారు. లారీ సదరు వ్యక్తిపై వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ నడుపుతున్న వ్యక్తికి కాళ్లు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ కు వీరిని చేర్పించారు. లారీ డ్రైవర్ నిరక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగినది. సదరు వ్యక్తి హాస్పిటల్ మృతిచెందారు. మద్దిపాడు సబ్ ఇన్స్పెక్టర్ జి.వెంకట సూర్య సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

# తనిఖీలు రహస్యంగా.. సమాచారం గోప్యంగా

## - ఒనుడా అధికారుల తీరుపై విమర్శలు



**కనిగిరి, మార్చి 25, ప్రభాతవార్త**
కనిగిరి మండలంలో అక్రమ లేఅవుట్లపై ఒనుడా అధికారుల రహస్య తనిఖీలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. బుధవారం మండలంలోని పలు గ్రామాల పరిధిలో ఉన్న లేఅవుట్లను అధికారులు పరిశీలించినప్పటికి, తనిఖీల వివరాలు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. విలేకర్లకు అందిన సమాచారం మేరకు చిన్న ఇర్లపాడు పంచాయతీ పరిధిలోని ఈదలవాగు, కోడిగుడ్లపాడు, ఏరువారిపల్లి పంచాయతీ పరిధిలోని అజీజ్‌పురం ప్రాంతాల్లో ఉన్న లేఅవుట్లను అధికారులు తనిఖీ చేసినట్లు తెలిసింది. తనిఖీల సమయంలో అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులను గమనించిన అధికారులు తనిఖీలను మధ్యలోనే నిలిపివేసి చిన్న ఇర్లపాడు సచివాలయానికి వెళ్లినట్లు సమాచారం. అనంతరం సచివాలయం వద్ద అధికారులు ఉన్నప్పటికి, తనిఖీల వివరాలు వెల్లడించాలని కోరిన విలేకర్లకు ఇప్పుడేమీ చెప్పలేం అంటూ సమాధానం ఇచ్చి తప్పించుకున్నారని తెలుస్తోంది. అంతే కాకుండా తమ పేర్లు, హోదాలు చెప్పడానికి అధికారులు ముందుకు రాకపోవడం గమనార్హంగా మారింది. ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఆర్ఎస్ ద్వారా అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు మూడు సార్లు గడువు పొడిగించినప్పటికి, ఇంకా అనేక లేఅవుట్ యజమానులు దరఖాస్తులు చేయలేదు. ఈ నేపథ్యంలో అధికారులు రహస్యంగా తనిఖీలు నిర్వహించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు అమలు చేయడానికా.. లేక ముడుపుల కోసమా..? అంటూ ప్రజా సంఘాల నాయకులు, ప్లాట్ల కొనుగోలుదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పించి చట్టబద్ధంగా లేఅవుట్లు అభివృద్ధి చెందేలా చేయాల్సిన అధికారులు, ఈ విధంగా రహస్యంగా వ్యవహారించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనిఖీల సమయంలో బయటపడిన అక్రమాల వివరాలను సచివాలయ, మండల పరిషత్, మున్సిపల్ సిబ్బందితో కలిసి వెల్లడించడంలో ఏ మాత్రం అడ్డంకి ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద ఒనుడా అధికారుల రహస్య తనిఖీలు కనిగిరి ప్రాంతంలో విమర్శలకు దారి తీస్తున్నాయి.

# డుమ్మా కొట్టిన ప్రజా ప్రతినిధులు

## - ఎంపీడీవో, ఉపాధి సిబ్బందితోనే శిక్షణ





**కనిగిరి, మార్చి 25, ప్రభాతవార్త**
గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ నీటి సంరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం మండల స్థాయిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో బుధవారం కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ప్రజా ప్రతినిధుల గైర్హాజరుతో శిక్షణ కార్యక్రమం తూతూ మంత్రంగా ముగిసింది. మండలంలోని 25 పంచాయతీల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు హాజరు కావాల్సి ఉండగా, చేతివేళ్ల మీద లెక్కపెట్టేంత మంది మాత్రమే హాజరయ్యారు. కొంత మంది సర్పంచ్‌లు శిక్షణ ప్రారంభానికి ముందే సంతకాలు చేసి వెళ్లిపోయినట్లు తెలిసింది. తమ పదవీ కాలం ముగియబోతున్నందున ఇప్పుడు శిక్షణ అవసరం లేదంటూ పలువురు ప్రజా ప్రతినిధులు దూమ్మా కొట్టినట్లు సమాచారం. ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు ప్రారంభం కావాల్సిన శిక్షణ మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమైంది. ప్రజా ప్రతినిధులు రాకపోవడంతో శిక్షణ మందిరం ఖాళీ కుర్చీలతో కనిపించింది. దీంతో ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందిని కూర్చోబెట్టి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి కొద్దిసేపటికే ముగించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం హాజరైన కొద్ది మంది సర్పంచ్‌లతో గ్రామాల్లోని సమస్యలపై చర్చించారు. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాధ్యతగా వ్యవహారించాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడం, శిక్షణ కార్యక్రమాన్ని సిబ్బందితోనే పూర్తి చేయడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి కీలకమైన శిక్షణ కార్యక్రమం ఇలా నిర్వహించడం సరైన విధానం కాదని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రధానమంత్రి సురక్ష పథకంతో లబ్ధి

## - రూ.2 లక్షలు చెక్కు అందుకున్న ఆఫ్రిన్




**కందుకూరు మార్చి 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారు షేక్ ఆఫ్రిన్‌కు బుధవారం ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు రూ.2లక్షల బీమా చెక్కను అందచేశారు. పలుకూరు నివాసిఅయిన లబ్ధిదారుని భర్త షేక్ సుభాని భాషకు ఈ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ఉంది. అయితే మేనేజర్ బి.నాగేశ్వరరావు ఆయనకు ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం కింద కేవలం రూ.20లు చెల్లించి గతంలో బీమా చేయించారు. ఆ తరువాత జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందారు. ఈ విషయం మేనేజర్ దృష్టికి తీసుకరావడంతో ఆయన సురక్షబీమా పథకంలో ఉన్న విషయం గుర్తించి, స్టేట్ మెంట్‌ద్వారా తెలుసుకొన్నారు. వెంటనే ఈ సమాచారం ఉన్నతాధికారులుకు తెలియచేయడంతో బీమా సొమ్ము రూ.2లక్షలు మంజూరైంది. ఇందుకు సంబందించిన చెక్కును బుధవారం కందుకూరు బ్రాంచ్‌లో రీజనల్ మేనేజర్ ద్వారా అందచేశారు. దీంతో లబ్ధిదారు ఆఫ్రిన్‌తోపాటు బందుమిత్రులు బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావుతోపాటు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరాస్యత కందుకూరు కేంద్రం కౌన్సిలర్లు మీరా మోహిద్దీన్, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

# కందుకూరులో డివిజన్ పోస్టల్ సిబ్బంది సమీక్షా సమావేశం

## - ప్రణాళికాబద్దంగా పనిచేయండి - లక్ష్యాలను అధిగమించండి

## - ప్రకాశం జిల్లా పోస్టల్ సూపరింటెండెంటు



**కందుకూరు మార్చి 25, ప్రభాతవార్త**
నిర్దేశించిన లక్ష్యాలను అదిగమించాలంటే ప్రణాళికా బద్దంగా పనిచేయాలని ప్రకాశం జిల్లా పోస్టల్ సూపరింటెండెంటు షేక్ జాఫర్ సాదిక్ పోస్టల్ సిబ్బందికి సూచించారు. బుధవారం జనార్ధనస్వామి కళ్యాణమండపం లో కందుకూరు సబ్‌డివిజన్ పోస్టల్ సిబ్బందికి విధి నిర్వహణలో సాధించాల్సిన లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కందుకూరు ఏఎస్‌పీ నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన విజయవాడ సెంట్రల్ ఆఫీస్ ఏడీ శివనాగప్రసాద్‌తో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్‌శాఖలో పనిచేస్తున్న సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. ఆదునిక పోటీ ప్రపంచంలో పోస్టల్‌శాఖ కార్యకలాపాల నిర్వహణకు అనేక సంస్థలు పోటీపడుతున్నాయన్నారు..ప్రజలందరిని తమశాఖ సభ్యులుగా చేర్చాలన్నారు. అందరికి పోస్టల్‌లో అకౌంట్లు ఓపెన్ చేయించాలన్నారు. ఆయా సంస్థలను అదిగమించాలంటే ఏబీసీడీఈఎఫ్ అనే సూత్రాలను పాటించాలన్నారు. సిబ్బంది అంతా ప్రజలకు నమ్మశక్యంగానూ, సబ్జక్టుమీద కమాండింగ్ కలిగిఉండాలన్నారు. తమశాఖకు గల బ్రాండ్‌ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రదానంగా ఖాతాదారులతో అనునిత్యం మంచి సంబందాలు కలిగిఉండాలన్నారు. తద్వారా వ్యాపార లావాదేవాలను పెంపొందించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా అవినీతికి పాల్పడవద్దన్నారు. నిజాయితీగా ఉండాలని సూచించారు. హెడ్‌పోస్టాఫీస్ పోస్టుమాస్టర్ కళ్యాణి మాట్లాడుతూ విధి నిర్వహణలో మెళుకవలును వివరించినందుకు ఎస్ఎస్‌పీకి కృతజ్ఞతలన్నారు. ఆయన సూచనలుపాటించాలని సిబ్బందికి సూచించారు. ఏడీ శివనాగప్రసాద్ మాట్లాడుతూ లక్ష్యాలను సకాలంలో అధిగమిస్తే ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్‌లోని పోస్టు మాష్టర్లు, సబ్‌పోస్టుమాస్టర్‌లు, ఈడీడీఏలు, ఈడీడీఎంసీ, మైల్‌వర్స్‌లుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరఘునాయక స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వానం



**నాగులుప్పలపాడు, మార్చి 25, ప్రభాతవార్త**
చదలవాడ శ్రీ రఘునాయక స్వామి కళ్యాణ మహోత్సవానికి నాగులుప్పలపాడు ఎస్సై మహేందర్ నాయక్‌ను దేవాలయ సిబ్బంది బుధవారం ఆహ్వానించారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో, ఆహ్వాన పత్రికను దేవాలయ సిబ్బంది శ్రీనివాసరావు అందించి ఆహ్వానించారు.

# తాగునీటి ఎద్దడి పట్ల అప్రమత్తం - పారిశుధ్యంకు ప్రత్యేక చర్యలు

## - ఎంపీడీవో శంకరరావు



**కందుకూరు మార్చి 25, ప్రభాతవార్త**
వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడిపట్ల అప్రమత్తంగా ఉండాలని వలేటివారిపాలెం ఎంపీడీవో శంకరరావు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా పారిశుధ్యం నిమిత్తం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మండలానికి రక్షితమంచీనీటి వనరులైన చుండి చెర్లోపాలెం మరియు రోళ్లపాడు-రాళ్లపాడు ప్రాజక్టుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆర్‌డబ్యుఎస్ విబాగం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు. మండలంలోని కాకుటూరు, చెర్లోపాలెంతోపాటు పలు గ్రామాలకు తాగునీటి సరఫరా సక్రమంగా అందడంలేదు. అదే విదంగా చుండి, అయ్యవారిపల్లె గ్రామాలు ప్రత్యామ్నాయ పధకాలతో కాలం గడుపుతున్నారు. దాదాపు అన్నిగ్రామాల్లో ఆర్వోప్లాంట్‌తోపాటు మినరల్‌వాటర్ బబుల్స్ ద్వారా తాగునీటిని వినియోగిస్తున్నారు. బొంతవారిపాలెంకు రాళ్లపాడు స్కీం వాటర్ మూడురోజుల కొకసారి సరఫరాచేస్తున్నారు. కుంటదగ్గర బావి నీటిని తాగడానికి అధికశాతం మంది జనం వాడుకుంటున్నారు. నలదలపూరులో స్దానికులు ఏర్పాటు చేసుకున్న ఆర్వోప్లాంటు నీటిని తాగడానికి ఉపయోగిస్తున్నారు. క్యాన్‌కి రూ.5లు చెల్లించి తీసుకెళ్తున్నారు. చెరువులో ఏర్పాటుచేసిన పధకం నీటిని ఇతరత్రా పనులకు ఉపయోగిస్తున్నారు. సీసీ మరియు ఆర్ ఆర్ ప్రాజక్టుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉంది. నీరు కలుషితమై వస్తుంది. తరచూ మరమ్మత్తులకు గురవడం, ఎక్కడపడితే అక్కడ వాటర్‌పైపులు లీకవడం జరుగుతుంది. ఓవర్‌హెడ్‌ట్యాంకులు శుభ్రపరచడం లేదు. బ్లీచింగు చల్లడంలేదు. దీంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇత్యాది విషయాలపై ఎంపీడీవో మాట్లాడుతూ రక్షితనీటిని రక్షితనీటిలాగా సరఫరాచేయాలనిఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. పర్యవేక్షణ లోపిస్తే తగిన మూల్యం చెల్లించాల్సిఉంటుందని ఆయన సంబందిత శాఖాధికారులుకు సూచించారు. అదేవిధంగా తాగునీటి సమస్యఎదురైతే తక్షణమే తనకు తెలియాచేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దెందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ఇందుకోసం మండలంలోని అమ్మపాలెం, అంకభూపాలపురం, అయ్యవారిపల్లె, చుండి, బడేవారిపాలెం, లింగపాలెం, కొండసముద్రం, పోకూరు, శింగమనేనిపల్లె, పోలినేనిచెరువు, శాఖవరం, వలేటివారిపాలెం గ్రామాలకు చెత్త సేకరణకు రిక్షాలు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా వలేటివారిపాలెం, శాఖవరం, పోకూరు గ్రామాలకు గతంలో మంజూరుచేసిన ట్రాక్టర్ల సౌకర్యార్థం ట్రక్కులు మంజూరైనట్లు తెలిపారు. త్వరాలో ఆయా గ్రామపంచాయలీలకు స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుచేతులమీదుగా ఆందచేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎంవి.నారాయణరావు పాల్గొన్నారు.

# చుండిలో ఇంటర్‌లో ప్రవేశానికి ధరఖాస్తు చేయండి

## - ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరన్



**కందుకూరు మార్చి 25,ప్రభాతవార్త**
2026-27 ఏడాదికిగానూ చుండి ఆదర్శ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో సీఈసీ, బైపీపీ, ఎంపీసీలలో ప్రవేశానికి అర్హులైన విద్యార్దులనుంచి దరఖాస్తులు అహ్వానిస్తున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ బుధవారం ఇందుకు సంబందించిన ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 30వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. మే 6న ధృవపత్రాలు పరిశీలిస్తారు. 10వ తరగతి మార్కులు ఆధారంగా అభ్యర్దులను ఎంపికచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్దులకు రూ.150లు, ఓసీ, బీసీ విద్యార్దులకు రూ.200లు ఫీజు చెల్లించాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు 9440929729 నంబరులో సంప్రదించాలని ప్రిన్సిపల్ వెంకటేశ్వరన్ తెలిపారు. అర్హులైన బాలికలకు హాస్టల్‌వసతి గలదని ఆయన వివరించారు. ఇందులో సుశిక్షితులైన ఉపాద్యాయులు, సువిశాల ప్రాంగణం, ఆధునిక సాంకేతికతోకూడిన ప్రత్యేక భోదన, ఉచిత భోజన వసతి సౌకర్యం ఉంటుందన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో విద్యాబోధన జరుగుతుందన్నారు. ఇందులో చదివిన విద్యార్దులు మంచి భవిష్యత్ అందుకుంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# శాఖవరంలో రైతు శిక్షణ కార్యక్రమం



**కందుకూరు మార్చి 25, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండలంలోని శాఖవరం రైతుసేవ కేంద్రంలో మట్టి పరీక్షల ఉపయోగాలు మరియు సమగ్ర పోషకాల యాజమాన్య పద్దతులపై రైతులుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఆత్మ విబాగం సౌజన్యంతో స్దానిక వ్యవసాయాధికారి కె వి శేషారెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ రైతులందరు సాగులో యాజమాన్య పద్ధతులతో పాటు మెళుకువలు పాటించాలన్నారు. తద్వారా లాభసాటి వ్యవసాయం సాద్యమవుతుందన్నారు. సబ్ డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి గుమ్మడి మధు మాట్లాడుతూ పొలంలో మట్టి నమూనా సేకరణపై క్షేత్రస్థాయిలో వివరించారు. యూరియా వాడకం తగ్గించాలన్నారు. పచ్చిరొట్టఎరువులతోకూడిన సేంద్రియ వ్యవసాయమునకు మారాలని సూచించారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ మరియు ఆత్మ సిబ్బంది వీరాంజనేయ కేశవ్, గ్రామ నాయకులు వడ్లమూడి వెంకట్రావుతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# వలేటివారిపాలెం ఆధార్ కేంద్రంలో మామూళ్లు



**కందుకూరు మార్చి 25, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం సచివాలయంలోని ఆధార్ నమోదు కేంద్రంలో ఉచిత సేవకు అదనంగా డబ్బులు వసూలుచేస్తున్నారని బుధవారం పలువురు అర్జీదారులు ఆరోపించారు. ఈ మేరకు పోలినేనిపాలెంకు చెందిన వ్యక్తులు తమ పిల్లలకు బయోమెట్రిక్‌లు నమోదచేయించడానికి ఒక్కొక్క అర్జీకి రూ.125లు చొప్పున 2 అర్జీలుకు రూ.450లు తీసుకున్నారని ఎంపీడీవో శంకరరావుకు పిర్యాదుచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ సేవ ఉచితంగా చేయాల్సి ఉందని బాధితులు ఆరోపించారు. దీనితో ఆయన సదరు కేంద్ర నిర్వహకురాలును తన చాంబర్‌కు పిలిపించారు. ఈ విషయమై వివరణ కోరారు. సదరు టెక్నీషియన్ మాట్లాడుతూ లామినేషన్‌తోపాటు కార్డు ఖర్చులు నిమిత్తం తనపై అధికారుల ఆదేశాలమేరకు తీసుకున్నానని తెలిపారు. దీంతో ఆయన తనపై అధికారి అంటున్న మహేష్‌బాబుతో ఫోన్‌లో మాట్లాడారు. ఇది సరియైన పద్ధతి కాదని ఎంపీడీవో అన్నారు. తీసుకోనున్న ఖర్చులవివరాలను అర్జీదారులకు వివరించాలన్నారు. ఏదైనా చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. లేకపోతే చట్టపరచర్యలు ఉంటాయని అన్నారు.

### చట్టుతండ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన

# యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు



**పెద్దదోర్నాల, మార్చి 25, ప్రభాతవార్త**
దోర్నాల మండలం చట్టు తండా గ్రామంలో 32 లక్షల వ్యయంతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకుబుధవారం జరిగిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీకూటమి నాయకులు, చట్టుతండ గ్రామపార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ధూళిపాళ్ల వారి వివాహా వేడుకలలో మంత్రులు



**అద్దంకి ,మార్చి 25,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహ వేడుకలలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సహచర మంత్రులు, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా నూతన వధూవరులు కెవిన్ రామ్, నాగ సాయి వైదీప్తి లను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# 27న నియోజకవర్గంలో మంత్రి పర్యటన



**అద్దంకి ,మార్చి 25,ప్రభాతవార్త**
రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ నెల 27వ తేదీన జె.పంగులూరు మండలంలోని రామకూరు, కొరిశపాడు మండలంలోని పి.గుడిపాడు, కుర్రావానిపాలెం గ్రామాలలో పర్యటిస్తారని ఆయా గ్రామాల్లో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని ఆయన క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# జగనన్న సమావేశానికి వచ్చిన వారికి కృతజ్ఞతలు

## - అవకాశం రాని వారికి మరోసారి జగన్‌తో సమావేశం

## - చింతలపూడి వెల్లడి



**అద్దంకి, మార్చి 25,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకుల సమావేశానికి హజరైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలంటూ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మీరు చూపిన ప్రేమ, ఆదరణ, నాకు ఎంతో బలం ఇస్తుంది. అయితే పరిమిత కాల్స్ కారణంగా చాల మంది సహోదరులకు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం లభించలేదని, దాంతో ఎవరికైనా మనస్సు నొచ్చుకునివుంటే దయచేసి క్షమించాలని, అశోక్ కుమార్ అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించేలా తప్పకుండా ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు.

# అద్దంకి సబ్ ట్రెజరీ కార్యాలయంలో వృద్ధులకు స్టీల్ రైలింగ్ ఏర్పాటు



**అద్దంకి , మార్చి 25,ప్రభాతవార్త**
అద్దంకి సబ్ ట్రెజరీ కార్యాలయానికి మెట్లమీదుగా వెళ్లాల్సి రావడంతో వృద్ధులైన పెన్షన్ దారులు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన సీనియర్ రాజకీయ నాయకులు జాగర్లమూడి హనుమయ్య స్పందించారు. నర్రా శ్రీలక్ష్మి జ్ఞాపకార్థం 15వేల రూపాయలు ఖర్చుతో స్టీల్ రైలింగ్‌ను ఏర్పాటు చేయించారు. ఈ రైలింగ్ ఏర్పాటుతో కార్యాలయానికి వచ్చే వృద్ధులకు మెట్లపైకి ఎక్కడం సులభతరం కావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సౌకర్యం ఏర్పాటు చేయడంపై నర్రా గోపాల్, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, వారణాసి రఘురామశర్మ, నిమ్మరాజు నాగేశ్వరరావు, మక్కెన వెంకటేశ్వర్లు తదితరులు హనుమయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అద్దంకి సబ్ ట్రెజరీ కార్యాలయ ఎస్.టి.ఒ షేక్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, వృద్ధులకు ఎంతో ఉపయోగకరమైన ఈ సదుపాయాన్ని కల్పించిన హనుమయ్య దాతృత్వాన్ని ఘనంగా ప్రశంసించారు. ఈ కార్రక్రమంలో కె.శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు యస్. వి. ఆర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు - ఎఒ



**అద్దంకి ,మార్చి 25, ప్రభాతవార్త**
సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధ్యమని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. కొత్తరెడ్డి పాలెం గ్రామంలో "ఆత్మ" ప్రకాశం వారి సౌజన్యంతోతో రెండురోజులశిక్షణా కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ మొక్కజొన్నలో సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. భాస్వరం ఎరువులు దుక్కి లోనే వేసుకోవాలని సూచించారు. కత్తెర పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని మందు మొవ్వు లో పడేటట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. కోత అనంతరం 14 లోపు తేమ శాతం ఉండేటట్లు చూసుకోవాలని లేకపోతే ఫంగస్ ఏర్పడి గింజ పాడు అయ్యే అవకాశం ఉందని తెలిపారు కార్యక్రమం లో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



**పొన్నలూరు, మార్చి 25 ,ప్రభాతవార్త**
గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు తెలియ జేస్తున్నసమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎంపిపి కొండాబత్తిన మాధవరావు అధికారులను కోరారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలలో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. ముందుగా మండల అధికారులు వారి శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ కర్నా తిరుపతమ్మ, జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపిడివో డాక్టర్ పి.సుజాత, అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పామూరు మండలాన్ని అభివృద్ధి చేయాలి

## - సీపీఎం డిమాండ్




**పామూరు, మార్చి 25, ప్రభాతవార్త**
వెనుకబడిన పామూరు మండలాన్ని అభివృద్ధి చేయాలని సీపీఎం మాజీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. బుధవారం సుందరయ్య భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో షేక్ ఖాదర్ భాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ సీపీఎం బృందం బుధవారం పర్యటించారు. దోబగుంట వద్ద వెలిగొండ ప్రాజెక్టు కాలువలు పూర్తి చేయాలన్నారు. మండలంలో ఉన్న చెరువులకు ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని, మోపాడు రిజర్వాయర్ కు వెలిగొండ పరిధిలో చేర్చి రెండు టీఎంసీ నీళ్లు ఇవ్వాలని, చెరువును ఆధునీకరించాలని, మోపాడు చెరువు నీటిని కంబాలదిన్నె యాదాల వాగుపై చెక్ డ్యామ్ నిర్మించి రావి చెట్టు తూము పారుదల రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. తదితర సమస్యల గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్మలపాటి మాల్యాద్రి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ గౌస్ భాషా, వైవీ నారాయణ, చల్ల వెంకటేశ్వర్లు, కే.శంకర్, ఎం.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం

**నాగులుప్పలపాడు, మార్చి 25, ప్రభాతవార్త**
పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాగులుప్పలపాడు మండలం తిమ్మన్నపాలెం, నాగులుప్పలపాడు నుండి హనుమపురం గ్రామం వరకు 50 లక్షల రూపాయలతో నూతన నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించి అనంతరం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో పాల్గొని అన్నదాత సుఖీభవ విజయోత్సవ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి రైతులకు అందించిన సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంతిబాబు, తహసీల్దార్ ప్రవీణ్, పంచాయతీ రాజ్ డీఈ కృష్ణ మోహన్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మనోజ్, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మండల సెక్రటరీ చిన్న ,నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగం కోటయ్య, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, ఏఎంసీ డైరక్టర్‌లు పైడి నాగేశ్వరరావు, కొనిజేటి ధనుష్, సొసైటీ అధ్యక్షులు అంకిరెడ్డి, మండల రైతు అధ్యక్షులు పోలినేని వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు పీకా బైరాగి, ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్సన్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



**సర్టిఫికెట్‌లు పోయినవి**

మార్టూరు(మం) బొబ్బేపల్లి గ్రామకాపురస్తుడు ఐలవరపు సాంబశివరావు తండ్రి వెంకటప్పయ్య తెలియజేయునది. నాయొక్క టెన్త్, ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ మార్టూరులో పోయినవి. కావున ఇవి దొరికిన వారు నా సెల్ నెం: 9885102940 కు తెలియజేయగలరు. ఇట్లు.. ఐ సాంబశివరావు.

**ENDOWMENTS DEPARTMENT**
**Sri Veeranjaneya Swamy Temple**
**Rallapalli (V), Addanki (M), Bapatla District**

**e-Procurement Tender**
**NIT.NO.P/COE/361/2026, Dt:21-02-2026**

e-Tenders are invited through the e-Procurement portal for Reconstruction of Temple. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.

Executive officer
Cell.No. 9491000345

26-3Pg5exT 9_26-3Pg5exT.qxd 25/Mar/26 10:43 PM Page 1



# ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం



32 సవరణలకూ గ్రీన్‌సిగ్నల్

సహకార డివిడెండ్ ఆదాయంపై మూడేళ్ల పన్ను మినహాయింపు: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటి చట్టం 2025' అమల్లోకి

**న్యూఢిల్లీ, మార్చి 25:** లోక్‌సభ 32 ప్రభుత్వ సవరణలతో కూడిన ఆర్థిక బిల్లు 2026ను బుధవారం ఆమోదించింది. ఆర్థిక బిల్లు 2026 ఆమోదంతో, బడ్జెట్ ఆమోద ప్రక్రియలో తన వంతు బాధ్యతను లోక్‌సభ పూర్తి చేసింది. ఇక ఇప్పుడు ఎగువ సభ అయిన రాజ్యసభ ఈ బిల్లును పరిశీలిస్తుంది. రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రక్రియ పూర్తిగా ముగుస్తుంది. దేశ ఆర్థిక విధానాలు, పన్నుల రూపకల్పనలో ఈ బిల్లు ఆమోదం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర బడ్జెట్ 202627 ప్రకారం, మొత్తం వ్యయం రూ.53.47లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది మార్చి31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 7.7శాతం అధికం. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన మొత్తం మూలధన వ్యయం రూ.12.2 లక్షల కోట్లుగా ఉంది. ఈ బడ్జెట్ ద్వారా స్థూల పన్ను ఆదాయ వసూళ్లు రూ.44.04 లక్షల కోట్లు గానూ, స్థూల రుణ సేకరణ రూ.17.2 లక్షల కోట్లుగానూ ఉండవచ్చని ప్రతిపాదించారు. 2027 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటు జిడిపిలో 4.3శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 4.4శాతం కంటే తక్కువ. చిన్న సభ్యులకు ప్రయోజనం సమకూర్చడం, సహకార రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జాతీయ సహకార సమాఖ్యల డివిడెండ్ ఆదాయంపై మూడేళ్ళ పన్ను మినహాయింపును ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పన్ను మినహాయింపు చిన్న సహకార సభ్యుల ఆదాయాలను పెంచడానికి, ఈ రంగంలో మరింత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుందని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధికి తోడ్పడటంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ ఎంఇ), రైతులతోపాటు సహకార సంఘాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధిఎంఎస్‌ఎంఇలు, రైతులు, సహకార సంఘాలను బలోపేతం చేయడం అత్యవసరమన్నారు. ఈ రంగాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెన్నెముకగా నిలుస్తాయి. ఇవి వివిధ పరిశ్రమలు, ప్రాంతాలలో ఉపాధికల్పనకు సహాయపడతాయి అని పేర్కొన్నారు. ఫైనాన్స్ బిల్లులో డేటా సెంటర్ సేవలకు సంబంధించిన ఒక కొత్త నిబంధనను కూడా ఆర్థిక మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సేఫ్ హార్బర్ నిబంధన ప్రకారం, సంబంధిత విదేశీ సంస్థలకు అటువంటి సేవలను అందించే భారతీయ నివాస కంపెనీలకు ఖర్చులపై 15శాతం మార్జిన్‌ను అనుమతిస్తారు. "దీని వల్ల భారతదేశంలోని కార్యకలాపాలు నిజమైనవిగా, లాభదాయకంగా ఉండేలా చూడటంతోపాటు, నిజమైన వ్యాపారా కార్యకలాపాలు లేని డొల్ల సంస్థల ఏర్పాటును నిరుత్సాహపరుస్తుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థికవ్యవహారాలపై ఉన్న ఆందోళనలను ఉద్దేశించి మాట్లాడుతూ, కొన్ని సందర్భాల్లో కేంద్రం సెస్సులు, సర్‌ఛార్జీల ద్వారా వసూలు చేసిన దానికంటే ఎక్కువగా ఖర్చుచేసిందని, ఇది నిధులు ప్రజా సంక్షేమం వైపు మళ్లించబడుతున్నాయని సూచిస్తోందన్నారు. సాంకేతిక లోపాలపై విధించే జరిమానాలను ఇకపై స్థిరరుసుములుగా మార్చనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. "ఈ చర్యవ్యాపారాలకు అనిశ్చితిని తగ్గించి, నిబంధనల పాటింపును సులభతరం చేస్తుందని భావిస్తున్నాము" అని పేర్కొన్నారు. మరో చర్యగా, వివాదాస్పదంలో వివాదాలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయాణికుల అలవెన్సులను హేతుబద్ధీకరించింది. ఈ చర్యలు కీలక రంగాలను బలోపేతం చేయడం, వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధి సమాజంలోని విస్తృత వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా చూడటం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆర్థిక మంత్రి వివరించారు.

**ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటీ చట్టం 2025' అమల్లోకి**

భారత్‌లో కొత్తఆదాయపు పన్ను చట్టం-2025ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దశాబ్దాల నాటి 1961 చట్టం స్థానంలో ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఈ మార్పు కారణంగా ప్రస్తుత పన్ను రిటర్న్‌ల ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ప్రస్తుతం అమల్లో ఉన్న 1961 చట్టం ప్రకారమే కొనసాగుతుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కొత్త చట్టం అమలుపై నిపుణులు కీలక వివరణ ఇచ్చారు.



## ఐఆర్‌సిటిసి పోర్టల్‌లో 3కోట్లు పైగా నకిలీ ఖాతాలు తొలగింపు

### ఈ యేడాదిలో 75వేలకు పైగా ప్రత్యేక రైళ్లు నడిపాం: లోక్‌సభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 25:** రైలు టిక్కెట్లను విక్రయించే దళారులతో వ్యవహరించే ప్రయత్నాల్లో భాగంగా ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని, రైళ్లలో దాదాపు 78 శాతం సీట్లు నాన్-ఎసి కేటగిరీకి చెందినవేనని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సరసమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెబుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 75,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడిపినట్లు కూడా మంత్రి తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సుదూర రైళ్లలో రద్దీకి సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు వైష్ణవ్ సమాధానమిచ్చారు. రైలు టిక్కెట్లను దళారులు అమ్ముకుంటున్న సమస్యను అరికట్టడానికి చర్యలు తీసుకున్నామని, ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని ఆయన తెలిపారు. నిజమైన ప్రయాణికులకు రైలు టిక్కెట్లు అందుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. రైళ్లలోని కోచ్‌లలో సుమారు 70 శాతం జనరల్, స్లీపర్ కోచ్‌లు కాగా, 78 శాతం సీట్లు నాన్‌ఏసీ కేటగిరీకి చెందినవి. రద్దీఎక్కువగా ఉండే సీజన్లలో మరిన్ని రైళ్లను నడపడం గురించి ఆయన మాట్లాడుతూ, యుపిఏ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టిందని చెప్పారు. రైల్వే భద్రతపై దృష్టి పెట్టడం వల్ల తత్ఫలితంగా జరిగే ప్రమాదాలు 90 శాతం తగ్గాయని కూడా మంత్రి తెలిపారు. అంతకుముందు, ఈ నెలలో కన్ను మూసిన మాజీ సభ్యులు విష్ణు మోడీ, దత్తా మేఘేలకు కూడా సభ నివాళి అర్పించింది. దివంగత ఆత్మలకు గౌరవ సూచకంగా, సభ్యులు, స్పీకర్ ఓం బిర్లా కూడా కొద్దిసేపు మౌనం పాటించారు.




## గ్యాస్ సంక్షోభంపై విపక్ష ఎంపీల నిరసన

**న్యూఢిల్లీ, మార్చి 25:** పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ప్రపంచ ఆందోళనలు, ఎల్‌పిజి సరఫరా కొరతపై ప్రతిపక్ష ఎంపీలు బుధవారం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గే, ఎన్‌సిపి (ఎస్‌పి)కి చెందిన సుప్రియా సూలే, ఎస్‌పికి చెందిన ధర్మేంద్ర యాదవ్, సిపిఐ ఎంఎల్‌కు చెందిన సుదామా ప్రసాద్, డిఎంకెకు చెందిన టి.సుమతి, జెఎంఎంకు చెందిన మహువా మాజీతో సహా సీనియర్ ఎంపీలు తమ నిరసనను తెలియజేయడానికి మకర ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. "ఖాళీ సిలిండర్లు, వట్టి వాగ్దానాలు" అని రాసి ఉన్న ఒక పెద్ద బ్యానర్‌ను పట్టుకుని, తగినంత గ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఎంపీలు నినాదాలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్‌పిజి కొరతఏర్పడిన విషయం తెలిసిందే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలతో ఇంధన సరఫరా గతిశీలతను ప్రభావితంచేశాయి. దీంతోఎల్‌పిజి, సిఎన్‌జి, పైపుల ద్వారా సరఫరా చేసే వంటగ్యాస్ కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజ వాయువు వినియోగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి, ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.

## రోడ్డుప్రమాదంలో నటి మోడల్ హర్షల్ కాలియా దుర్మరణం

**జైపూర్, మార్చి 25:** ప్రముఖ నటి, మోడల్ హర్షిల్ కాలియా (30) ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. సోమవారం రాత్రి 11:30 గంటల సమయంలో జైపూర్‌లోని షిప్రా పత్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, ఆమె నడుపుతున్న కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కి బోల్తా పడింది. ఈ దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, కారును సరిచేసి హర్షిల్‌ను బయటకు తీశారు. వెంటనే ఆమెను సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

## కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని నోటీసులు

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి చిరునామాగా ఉన్న రాజధానిలోని అక్బర్ రోడ్ కార్యాలయం ఖాళీచేయాలని ఢిల్లీ ఎస్టేట్స్ శాఖ నోటీసులు ఇచ్చింది. ఈనెల 28లోగా ఆ భవనాన్ని ఖాళీ చేయాలని స్పష్టం చేసింది. 1978 నుంచి అంటే గత 48 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యకలాపాలకు 24, అక్బర్ రోడ్ భవనం కేంద్రంగా ఉంది. ఈ కార్యాలయంతో పాటు, 5 రైసినా రోడ్‌లో ఉన్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ను కూడా ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఢిల్లీలోని కోట్లా మార్గ్‌లో ఇందిరా




భవన్ పేరుతో కొత్త జాతీయ కార్యాలయాన్ని నిర్మించుకుంది. గత ఏడాదే సోనియా గాంధీ దీనిని ప్రారంభించారు. నిబంధనల ప్రకారం, రాజకీయ పార్టీకి సొంత భవనం సమకూరిన తర్వాత ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుంది. అయితే అక్బర్ రోడ్‌తో ఉన్న చారిత్రక అనుబంధం వల్ల పార్టీ కార్యకలాపాలు ఇంకా అక్కడి నుంచే కొనసాగుతున్నాయి. తాజా ప్రభుత్వ నోటీసులపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపిస్తోంది. భవనాన్ని బలవంతంగా ఖాళీ చేయించకుండా నిరోధించేందుకు, మరికొంత సమయం పొందేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తోంది. ఈ విషయంలో కోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.

## ఈశాన్య సరిహద్దుల్లో 'బోర్డర్ బ్రూ కేఫ్'

**ఇటానగర్, మార్చి 25:** భారత సైన్యం అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల సరిహద్దు ప్రాంతంలో ఆపరేషన్ సద్భావనలో భాగంగా తవాంగ్ జిల్లా జెమితాంగ్ గ్రామంలో బోర్డర్ బ్రూ కేఫ్ పేరిట ఓ కాఫీ షాప్ ను ప్రారంభించింది. స్థానిక గిరిజన సమాజ అభివృద్ధి, పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ఈ కేఫ్ ద్వారా స్థానిక మోన్పా గిరిజన తెగ వారికి సాధికారత కల్పించడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించడం ముఖ్య ఉద్దేశం. ఈ కేఫ్ నిర్మాణంలోనే ఒక ప్రత్యేకత ఉంది. జెమితాంగ్ లోయ గుండా ప్రవహించే న్యామ్జంగ్ చు నదిపై, వాడకంలో లేని పాత బ్రైలీ వంతెన మీద దీనిని నిర్మించారు. ఒక వారసత్వ కట్టడాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చి వినియోగించడం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఇది మొదటిసారని రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్ తెలిపారు. ఈ కేఫ్ ఈ సుందరమైన సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక ఐకానిక్ గమ్యస్థానంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చని వివరించారు. భారత సైన్యం కేవలం 31 రోజుల రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం విశేషం. ఇది సైన్యం యొక్క అద్భుతమైన ప్రణాళిక, సమన్వయం, కార్యనిర్వహణను ప్రతిబింబిస్తుంది. ఆపరేషన్




సద్భావన యొక్క ముఖ్య ఉద్దేశమైన పౌరసైనిక సంబంధాలను బలోపేతం చేయడానికి, సరిహద్దు కమ్యూనిటీల సామాజికఆర్థికాభివృద్ధికి దోహదపడటానికి ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడుతుంది.



## అజిత్‌పవార్ విమాన ప్రమాదం ఓ కుట్ర

### బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్‌కు ఫిర్యాదు చేసిన రోహిత్ పవార్

**బెంగళూరు, మార్చి 25:** మమహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాద మృతి కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది ప్రమాదం కాదని, ఓ పెద్ద క్రిమినల్ కుట్ర అని ఆరోపిస్తూ ఆయన మేనల్లుడు, ఎన్సీపీ(ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మహారాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేయడంలో విఫలమవడంతోనే తాను ఇక్కడ ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. జనవరి 28న బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని రోహిత్ పవార్ తెలిపారు. పోలీసులు కేవలం ప్రమాద మృతి నివేదిక మాత్రమే పరిశీలిస్తున్నారని చెప్పడంతో, ఆయన బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి గురైన విమానాన్ని నడిపిన వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై రోహిత్ పవార్ తన ఫిర్యాదులో తీవ్ర ఆరోపణలుచేశారు. ఆ విమానం ప్రయాణానికి ఏమాత్రం యోగ్యం కాదని, దాని నిర్వహణ రికార్డులను తారుమారు చేశారని పేర్కొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు మెయిల్ ద్వారా బెదిరింపులు

16 కిలోల ఆర్డీఎక్స్ ఐఇడిలు అమర్చాం..

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఢిల్లీఅసెంబ్లీకి మరోసారి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఢిల్లీ అసెంబ్లీలో 16 కిలోల ఆర్డీఎక్స్ ఐఈడీలు అమర్చామని, వాటిని మధ్యాహ్నం 01.40 గంటలకు పేల్చేస్తామని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు బుధవారం మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులకు, ఉన్నతాధికారులకు స్పీకర్ ఓఎస్‌డీ తెలిపారు. అతడి ఫిర్యాదుతో పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఢిల్లీ పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డిస్పోజబుల్ టీమ్స్ సహా భద్రతా సిబ్బంది అసెంబ్లీ ప్రాంగణం చేరుకుని గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ప్రాంగణమంతా తనిఖీలు చేశారు. ప్రతి మూలలో, మొక్కలు, చిన్న కుండలు సహా ప్రతి చోటా వెతుకుతున్నారు. అసెంబ్లీకి వచ్చే ప్రజా ప్రతినిధులు, మీడియా, సందర్శకుల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. 16 కిలోల ఆర్డీఎక్స్ ఉందని పేర్కొన్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉన్నారు. అయితే, ఢిల్లీ అసెంబ్లీకి బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు. మంగళవారం కూడా ఇదే తరహా బెదిరింపు మెయిల్ వచ్చింది. అది కూడా ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సహా ప్రముఖుల్ని చంపుతామని బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో ముందురోజు కూడా తనిఖీలు చేసి, గట్టి భద్రత ఏర్పాటు చేశారు. వరుస బెదిరింపుల నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. బెదిరింపు మెయిల్స్ వస్తున్నప్పటికీ సమావేశాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతుండటం విశేషం.

## వందేమాతరం గీతాలాపన తప్పని సరికాదు: పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, మార్చి 25:** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం వందేమాతరం పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు అని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉందని ఆయన నివేదించారు. పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది.

## రష్యా నుంచి 60 మిలియన్ బ్యారళ్ల చమురు

**న్యూఢిల్లీ, మార్చి 25:** భారత చమురు సంస్థలు రష్యా నుంచి సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో మన దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తోంది. ఇది వచ్చే నెలలో డెలివరీ కానున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర కంటే బ్యారెల్‌కు 5 నుంచి 15 డాలర్లు అధికంగా చెల్లించి భారత రిఫైనరీలు ఈ చమురును బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం ఫిబ్రవరిలో చేసిన చమురు కొనుగోళ్ల కంటే రెట్టింపు అని వెల్లడించింది.

## హోంల్యాండ్ సెక్యూరిటీ కొత్తకార్యదర్శిగా మార్క్‌వేన్ ముల్లిన్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) కొత్త కార్యదర్శిగా సెనేటర్ మార్క్‌వేన్ ముల్లిన్‌తో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయించారు. ముల్లిన్‌ను గొప్ప అమెరికా దేశభక్తుడని అభివర్ణించిన ట్రంప్ అక్రమ వలసలు, సరిహద్దు భద్రతపై మరింత కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నియామకంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ట్రంప్ అన్నారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ సరిహద్దు భద్రత, వలసదారుల నేరాలను అరికట్టడంలో ముల్లిన్



తన ప్రభుత్వానికి కీలక భాగస్వామిగా ఉన్నారని కొనియాడారు. ఒక్లహోమా నుంచి 13 ఏళ్లుగా కాంగ్రెస్‌కు ప్రాతి నిధ్యం వహిస్తున్న ముల్లిన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.

## ద్రవ్యోల్బణంలో బంగ్లాదేశ్ 'రెడ్' కేటగిరీ

**ఢాకా, మార్చి 25:** పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను తీవ్రమైన ఆహార ద్రవ్యోల్బణం పట్టి పీడిస్తోంది. మూడేళ్లుగా ఆ దేశం, ఆహార ద్రవ్యోల్బణ ప్రమాదం అధికంగా ఉన్న దేశాల రెడ్ కేటగిరీ నుంచి బయటపడలేకపోతోంది. ప్రభుత్వం మధ్యంతరంగా కొన్ని చర్యలు తీసుకోవడంతో మొత్తం ద్రవ్యోల్బణం కాస్త తగ్గినా, గత ఐదు నెలలుగా ఆహార వస్తువుల ధరలు మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోందని బంగ్లాదేశ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదికలో కూడా బంగ్లాదేశ్ రెడ్ కేటగిరీలోనే ఉంది.

## చైనాతో అమెరికా పోటీ

**వాషింగ్టన్, మార్చి 25:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ రంగాల్లో చైనాతో వ్యూహాత్మక పోటీని ట్రంప్ యంత్రాంగం మరింత తీవ్రతరం చేసింది. ఇది కేవలం సాంకేతిక పోటీ మాత్రమే కాదని, ప్రపంచ శక్తిగా నిలదొక్కుకోవడం, ఆర్థిక భద్రతను కాపాడుకోవడం కోసం చేస్తున్న నైతిక పోరాటమని అమెరికాకు చెందిన ఉన్నత స్థాయి చట్టసభ సభ్యులు స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన హిల్ అండ్ వ్యాలీ ఫోరమ్ సమావేశంలో అమెరికా చట్టసభల ప్రతినిధులు ఈ వ్యాఖ్యలు చేశారు. సెనేటర్ జిమ్ బ్యాంక్స్ మాట్లాడుతూ ఏఐ రంగంలో పోటీని రెండో ప్రచ్ఛన్న యుద్ధంగా అభివర్ణించారు. మనం చైనాను గెలవనివ్వకూడదన్నారు. అమెరికా నాయకత్వాన్ని నిలబెట్టుకోవడం చాలా ముఖ్యమని హౌస్ సెలెక్ట్ కమిటీ చైర్మన్ జాన్ మూలెనార్, సెనేటర్ టాడ్ యంగ్ పేర్కొన్నారు.

## మంటల్లో పశ్చిమాసియా

### శాంతిచర్చలతో ఎలాంటి సంబంధంలేదు: ఇజ్రాయెల్

**టెల్ అవీవ్, మార్చి 25:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా చేస్తున్న శాంతి ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గట్టి షాకిచ్చింది. ఇరాన్‌తో అమెరికా జరుపుతున్న చర్చలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ దేశంపై తమ సైనిక దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. తమ దేశ భద్రతకు ఇరాన్, దాని అనుబంధ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉన్నంత కాలం ఈ వైఖరి మారదని తేల్చి చెప్పింది. ఇటీవల ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ శాంతి దిశగా మొగ్గు చూపుతున్నారనే వార్తలు వస్తున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్ తాజా నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాల్పుల విరమణ చర్చలకు ఇరాన్ షరతులు



**టెహ్రాన్, మార్చి 25:** కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసి వేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ప్రస్తుతం ప్రత్యక్ష చర్చలు జరగడం లేదు. పశ్చిమాసియాలోని మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాలు పరోక్షంగా తమ సందేశాలను ఇచ్చిపుచ్చు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్ల జాబితాను పంపింది. ఇరాన్ పెడుతున్న ఈ షరతులు హాస్యాస్పదంగా, అవాస్తవికంగా ఉన్నాయని అమెరికా అధికారులు కొట్టిపారేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇరాన్ ఇంత కఠిన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం గతంలో కంటే మరింత కష్టతరం కావచ్చని అరబ్, అమెరికా అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఇరాన్ డిమాండ్లతో చర్చలకు దిగుతుండటంతో దౌత్యపరమైన మార్గాలు మరింత సంక్లిష్టంగా మారాయి.

## వైఫల్యాలు కప్పిపుచ్చుకుంటున్న అమెరికా

### ఇరాన్ సైనికదళాల చీఫ్ ఎద్దేవా

**టెహ్రాన్; మార్చి 25:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక దళాల చీఫ్ ఆరోపించారు. ఓటమిని ఒక దౌత్యపరమైన ముందడుగుగా చిత్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని ట్రంప్ కు హితవు పలికారు. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను నిలువరించడంలో అమెరికా విఫలమైందని, ఆ నిస్సహాయతను ఇప్పుడు ప్రపంచం ముందు ఒక విజయంగా ప్రచారం చేసుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని, శత్రువుల ఎత్తుగడలను తిప్పికొట్టే పూర్తి సైనిక సామర్థ్యం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడానికి అమెరికా జోక్యమే కారణమని ఇరాన్ ఆరోపించింది. ఇజ్రాయెల్‌కు అందిస్తున్న సైనిక సహకారాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఒకవైపు శాంతి చర్చల గురించి మాట్లాడుతూ, మరోవైపు క్షేత్రస్థాయిలో ఇజ్రాయెల్‌ను ప్రోత్సహించే ద్వంద్వ వైఖరిని అమెరికా వీడాలని సూచించింది. ఈ అబద్ధపు ప్రచారాలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇరాన్ సైనిక ప్రతినిధి హెచ్చరించారు.

## జెడీవాన్స్ బృందంతో చర్చలకే ఇరాన్ ఆసక్తి

**టెహ్రాన్; మార్చి 25:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం కంటే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చలు జరపడానికే ఇరాన్ ఎక్కువ ఆసక్తి చూపుతోంది. ట్రంప్ ప్రధాన సలహాదారులు, అల్లుడు అయిన జేర్డ్ కుష్నర్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్‌లను పక్కనపెట్టి వాన్స్‌తో సంప్రదింపులకు టెహ్రాన్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. జారెడ్ కుష్నర్ పట్ల ఇరాన్‌కు తీవ్ర అపనమ్మకం ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇజ్రాయెల్‌తో కుష్నర్‌కు ఉన్న సన్నిహిత సంబంధాల వల్ల, ఆయన చర్చల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించరని ఇరాన్ భావిస్తోంది.

## అనుమతిలేకుండా హర్ముజ్‌లోని పాక్‌నౌకను వెనక్కిరప్పించిన ఇరాన్

**టెహ్రాన్; మార్చి 25:** హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లడానికి ముందస్తు అనుమతులు తీసుకోకపోవడంతో పాకిస్థాన్‌కు చెందిన కంటైనర్ నౌకను ఇరాన్ వెనక్కి రప్పించింది. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఇరాన్ సరిహద్దుల్లోని హర్మూజ్ జలసంధిలో నౌకాయానానికి సంబంధించి ఆ దేశం నిబంధనలు విధించింది. ఈ జలసంధి మీదుగా వెళ్లడానికి అనుమతులను తప్పనిసరి చేసింది. ఈ క్రమంలో హర్మూజ్ మీదుగా పాకిస్థాన్‌కు చెందిన కంటైనర్ కరాచీ వెళుతోంది. అనుమతులు లేకుండా ప్రయాణించడంతో ఆ నౌకను వెనక్కి రప్పించినట్లు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ (ఐఆర్జీసీ) వెల్లడించింది.

26-3Pg6exHMNWJQE 10_26-3Pg6exHMNWJQE.qxd 25/Mar/26 10:42 PM Page 1





## ఉపాధి హామీపై సిపిఐ పోరుబాట

**- ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో పాదయాత్రకు సన్నాహాలు**

అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో: కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం మార్పులు చేసి కూలీలకు ఉపాధి దూరం చేసే చర్యలు చేపట్టిందని నిరసిస్తూ సిపిఐ పాదయాత్రకు సన్నాహాలు చేస్తోంది. ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో మూడు రోజులు పాటు పాదయాత్ర నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ భావిస్తోంది. సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని సిపిఐ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో పాదయాత్ర విజయవంతం గురించి చర్చించారు. పాదయాత్రను అనంతపురం శివారులోని సమతా గ్రామం నుంచి బత్తలపల్లి మీదుగా నార్పల మండలం బండ్లపల్లి వరకు పాదయాత్ర చేపట్టాలని, రెండు జిల్లాలను భాగస్వాములు చేయాలని సిపిఐ నేతలు నిర్ణయానికి వచ్చారు. పాదయాత్ర ప్రారంభానికి, ముగింపుకు సిపిఐ అగ్రనేతలను ఆహ్వానించాలని తీర్మానించారు. ముగింపు రోజు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా తదితరులను ఆహ్వానించనున్నారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు, వలస నివారణకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాలు, నిధుల కేటాయింపులో మార్పుల వల్ల కూలీలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ నిష్పత్తిలో వచ్చిన మార్పులు క్షేత్రస్థాయిలో కూలీలకు శాపంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ప్రధాన ఉద్దేశం గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను అరికట్టడం. కానీ, కొత్త విధానాలలో నిధుల కొరత వల్ల పని దొరకని పరిస్థితి ఏర్పడితే, కూలీలు మళ్లీ జీవనోపాధి కోసం నగరాలకు వలస వెళ్లక తప్పదని ఇది గ్రామీణ కుటుంబాల చిన్నాభిన్నానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలక ముందే ప్రభుత్వం ఈ నిధుల నిష్పత్తిని పునసమీక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీశ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అవుల శేఖర్, అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి పి నారాయణ స్వామి, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం.వేమయ్య, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య, జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సరకు రవాణా లోడింగ్‌లో ఎస్‌సిఆర్ నం.1

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 144.244 మిలియన్ టన్నుల సరుకు రవాణా
- అధికారులను ప్రశంసించిన దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో 144.244 మిలియన్ టన్నుల (ఎమ్.టిలు) సరుకు రవాణా సాధించడం ద్వారా అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక వారం ముందుగానే ఈ మైలురాయిని చేరుకోగలిగింది. ఇది సరుకు రవాణా విభాగంలో దక్షిణ మధ్య రైల్వే ప్రదర్శించిన నిరంతర కృషిని, నిర్వహణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ అత్యుత్తమ పనితీరు 2024–25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన అత్యుత్తమ లోడింగ్ అయిన 144.14 మిలియన్ టన్నులను అధిగమించింది. దక్షిణ మధ్య రైల్వే ముఖ్యంగా తన పరిధిలోని సింగరేణి బొగ్గు గనులు మరియు సిమెంట్ కర్మాగారాల నుండి బొగ్గు, సిమెంట్ రవాణా రంగంలో పటిష్టంగా ఉంది. దీనితోపాటు జోన్‌లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో కొత్త సరుకుల రవాణాను చేర్చడం ద్వారా నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టింది. రవాణా వ్యవస్థలో ప్రధాన వస్తువు అయిన బొగ్గు 66.878 మిలియన్ టన్నులు, సిమెంట్ 37.572 మిలియన్ టన్నులు, ఇనుప ఖనిజం 8.620 మిలియన్ టన్నులు, ఎరువులు 8.038 మిలియన్ టన్నులు, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు 4.810 మిలియన్ టన్నులు, ఆహార ధాన్యాలు 6.225 మిలియన్ టన్నులు, కంటైనర్లు 2.561 మిలియన్ టన్నులు, పెట్రోలియం ఉత్పత్తులు (పెట్రోలియం ఆయిల్) 1.223 మిలియన్ టన్నులు, ఇతర వస్తువులు 8.349 మిలియన్ టన్నులు, మొత్తంగా 144.244 మిలియన్ టన్నులు దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణా జరుగుతుంది. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పనితీరు సాధ్యమైంది.



సరుకు రవాణా వినియోగదారులను ఆకర్షించడానికి మౌలిక సదుపాయాల మెరుగుదల, టెర్మినల్స్‌లో పని వాతావరణం, గూడ్స్ షెడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించబడింది. అదనంగా, వినియోగదారుల అవసరాలను సమయానుసారం పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సాంప్రదాయ సరుకులతో పాటు ఇతర సరుకులను కూడా గుర్తించి, పోర్ట్ లోడింగ్‌పై దృష్టి సారించడంలో జోన్ చేసిన నిరంతర ప్రయత్నాలు రికార్డు స్థాయి సరుకు రవాణాను సాధించడానికి దోహదపడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సరుకు రవాణా రంగంలో స్థిరస్థాయిగా నిలిచిపోయే మైలురాయిని సాధించడంలో ఆపరేషన్స్, కమర్షియల్ బృందాల అంకితభావాన్ని ప్రశంసించారు. ఇంజనీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సిగ్నల్స్ టెలికమ్యూనికేషన్ వంటి విభాగాల సమర్థవంతమైన సమన్వయం రికార్డు స్థాయి సరుకు రవాణా లోడింగ్ సాధనలో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. అధికారులు, సిబ్బంది చూపిన నిబద్ధత, సమిష్టి కృషి, సమన్వయపూర్వక దృక్పథాన్ని ఆయన ప్రత్యేకంగా గుర్తించారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ, సరుకు రవాణా విభాగంలో మరింత వృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఆయన బృందాన్ని ప్రోత్సహించారు.

## అమరావతిలో డయాగ్రిడ్ టెక్నాలజీతో అద్భుత నిర్మాణాలుగా ఐకానిక్ టవర్లు

**- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి**



విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులందరూ ఒకే చోట కొలువుదీరేలా నిర్మిస్తున్న ఐదు ఐకానిక్ టవర్ల పనులు వేగవంతమ వుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం హెచ్‌ఓడి టవర్–3 వద్ద కార్నర్ నోడ్ అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యాధునిక డయాగ్రిడ్ సాంకేతికతతో ఈ భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అమరావతి నిర్మాణానికి ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. సిఎం చంద్రబాబు రూపొందించిన ప్రత్యేక ఫైనాన్స్ మోడల్ ద్వారానే ఈ నిధులు సమకూరుతున్నాయని, అమరావతి ఒక 'సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ' అని ఆయన గుర్తు చేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల సుమారు 4 నెలల పాటు పనులకు అంతరాయం కలిగిందని, ఇప్పుడు పనుల వేగాన్ని పెంచామని తెలిపారు. ఐకానిక్ భవనాలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారుల నివాస సముదాయాల పనులు కూడా తుది దశకు చేరుకున్నాయని వివరించారు. రాయపూడి వద్ద జరిగిన అగ్నిప్రమాదంపై సిఎం ఇప్పటికే సమీక్షి ంచారని, ఒకవేళ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ ప్రమాదానికి పాల్పడి ఉంటే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రస్తుతం దీనిపై పూర్తిస్థాయి విచారణ జరుగుతోందని చెప్పారు. ఈ టవర్ల నిర్మాణంలో వాడుతున్న డయాగ్రిడ్ టెక్నాలజీ వల్ల భవనానికి లోపల పిల్లర్లు ఉండాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది. దీనివల్ల లోపల స్థలం ఎక్కువగా లభిస్తుంది. ఉక్కును త్రిభుజాకారపు గ్రిడ్లుగా అమర్చడం వల్ల భవనానికి అద్భుతమైన పటుత్వంతో పాటు ఒక ఆధునిక లుక్ వస్తుందని మంత్రి వివరించారు.

## ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యం

- ఆగిరిపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం: మంత్రి కొలుసు పార్థసారథి



ఆగిరిపల్లి, మార్చి 25 ప్రభాతవార్త: నూజివీడు నియోజవర్గంలో సుమారు రూ.25 కోట్లతో అభివృద్ధి పనులను నూతనంగా చేపట్టినట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లిలో గురువారం పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మంత్రి అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా నియోజవర్గంలో సుమారు.రూ.250 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గతంలో ఆర్థిక విధ్వంసం చేసిన గత ముఖ్యమంత్రి అభివృద్ధి పనులను చేపట్టలేదని ఒక్క తట్టమట్టి కూడా వేయలేదని రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన 20నెలల్లోనే నూజివీడు నియోజకవర్గంలో సుమారు రూ.250 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రైతుకు అన్నదాత సుఖీభవ రూ.20 వేల ఆర్థిక సహాయం అందించమన్నారు. రైతులకు ఐదు సూత్రాల పథకంతో ప్రతి ఒక్క రైతుకు నీరందించాలనే దృఢ సంకల్పంతో అన్నదాత సుఖీభవ కింద రైతుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కృష్ణానది జలాలను డెల్టాప్రాంతం వాళ్లు వాడుకోగా మిగిలిన జలాలు త్రాగు, సాగునీరుకు అందించాలని ప్రభుత్వం ప్రతి ఒక్క నీటిబొట్టు ఒడిచిపెడుతుందని తెలిపారు. రైతులకు 90శాతం రాయితీతో డ్రోన్లు, ట్రాక్టర్లు 50శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్లు ఇలా పలు వ్యవసాయ పనిముట్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వరి పంట కాకుండా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, పామాయిలు ఆర్టికల్చర్ మొక్కజొన్న వంటి లాభజాతి పంటలు వేయాలని రైతులకు సూచించారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి మంత్రి నారా లోకేష్ కృషి పట్టుదలతో ఈ ఉక్కు ప్లాంట్ ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పారని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను

## పకడ్బందీగా నిర్వహించాలి

**భద్రతపై పోలీసులకు కడప జిల్లా ఎస్పీ దిశానిర్దేశం**



ఒంటిమిట్ట, మార్చి 25 ప్రభాతవార్త: టిటిడి ఆధ్వర్యంలో ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా ఈనెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసు భద్రత ఏర్పాట్లపై బుధవారం కడప జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్ పోలీసులకు దిశానిర్దేశం తెలియజేశారు. కోదండ రామ స్వామి బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు పోలీసు భద్రత అత్యంత ప్రధాన మన్నారు. పోలీసు బలగాలు ముమ్మరంగా కృషి చేయాలన్నారు. భద్రత బలగాల దృష్ట్యా రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డేకు సలహాలు సూచనలు ఇచ్చారు. బ్రహ్మోత్సవాల సమయంలో సీతారామ కల్యాణం సమయంలో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా భక్తులు సంచరిం చేందుకు సౌకర్యవంతంగా ఉండేందుకు పూర్తి ప్రణాళిక బద్ధంగా వాహనాల మళ్లింపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు విఐపి, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్న నేపథ్యంలో భద్రతను పటిష్టం చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా సీతారామ కల్యాణోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు, ఒంటిమిట్ట సిద్ధవటం ఎస్ఐలు శ్రీనివాసులు, హారిక, పోలీసు సిబ్బంది, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**



'ఉద్యమి టు ఉన్నతి" ఎగ్జిబిషన్ 2026లో మంత్రి కందుల దుర్గేష్‌కు జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి, వారి ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి మార్కెటింగ్ అవకాశాలను కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కేంద్ర ఎంఎస్ఎంఈ శాఖ మద్దతుతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన "ఉద్యమి టు ఉన్నతి" ఎగ్జిబిషన్ 2026ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ఎగ్జిబిషన్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించి, ఉత్పత్తుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అరకు ఆర్గానిక్ మిల్లెట్స్, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద హస్తకళలు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, ఈవీ ఛార్జింగ్ వంటి సాంకేతిక ఆధారిత స్టాళ్లను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలను పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, బి2బి, బి2సి మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ఆంధ్రప్రదేశ్‌లో "ప్రతి ఇంటికొక పారిశ్రామికవేత్త"ను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది, ప్రతి కుటుంబంలో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన మరియు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, వారి విజయగాథలను అడిగి తెలుసుకున్నారు. మెప్మా, డ్వాక్రా మహిళల భాగస్వామ్యం, టెక్నాలజీ వినియోగంపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు కురిపించారు.

## శ్రీలలిత ఆలపించిన భక్తి గీతానికి అరుదైన గౌరవం

**- గాయనిని ప్రశంసిస్తూ ప్రధాని మోడీ ట్వీట్**

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ గాయని శ్రీలలిత ఆలపించిన ఓ భక్తి గీతానికి అరుదైన గౌరవం దక్కింది. ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గాదేవిని స్తుతిస్తూ ఆమె పాడిన పాటను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. విజయవాడ గాయనికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడంపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. విజయవాడ సత్యనారాయణపురం ప్రాంతానికి చెందిన గాయని శ్రీలలిత దుర్గమ్మపై 'కనకదుర్గా మహా ప్రమావిత' అనే పాటను ఆలపించారు. ఈ పాట యూట్యూబ్ లింకును ప్రధాని మోడీ తాజాగా తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ "దుర్గాదేవిని ఆరాధించడం వల్ల మనసు అపారమైన శక్తిసామర్థ్యాలతో నిండిపోతుంది" అని పేర్కొన్నారు. ప్రధాని స్వయంగా ఒక తెలుగు భక్తిగీతాన్ని ప్రశంసించడంతో ఈ పాట ఒక్కసారిగా వైరల్ అయింది. ఈ పరిణామంపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పందించారు. ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నగరానికి చెందిన ఓ మహిళ పాడిన పాటను ప్రధాని గుర్తించి, ప్రజలతో పంచుకోవడం విజయవాడ వాసులందరికీ గర్వకారణమని సుజనా చౌదరి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రతిభకు ప్రధాని నుంచి ప్రోత్సాహం లభించడం ఎంతో సంతోషకరమని అన్నారు.

## జనసేన నేత బొలిశెట్టి రాజీనామా ఆమోదం

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: జనసేన సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణ రాజీనామాను ఆ పార్టీ అధిష్టానం ఆమోదించింది. ఇటీవలే వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బొలిశెట్టి సత్యనారాయణ ప్రకటించారు. దీనిపై జనసేన అధినేత, డి.సిఎం పవన్ కల్యాణ్ పార్టీ కీలక నేతలతో చర్చించారు. పార్టీ నేతలందరి ఏకాభిప్రాయానికి అనుగుణంగా బొలిశెట్టి రాజీనామాను పవన్ ఆమోదించారు. అయితే బొలిశెట్టి సత్యనారాయణ చేపట్టే కార్యక్రమాలకు పార్టీకి సంబంధం లేదని జనసేన పార్టీ ప్రకటన విడుదల చేసింది.

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవానికి శుభారంభం

- వైభవంగా భక్తి వాతావరణంలో హరిద్రా ఘటనం
- సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిటిడి జెఇఓ



సీతారాముల కల్యాణోత్సవానికి తలంబ్రాల తయారీ కోసం పసుపు దంచుతున్న మహిళలు

రాజంపేట, మార్చి 25 ప్రభాతవార్త: కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు. ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి మ్మ ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నేడు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ఈ ఆలయం పురాతన, చారిత్రక ప్రాశస్త్యం కలిగినది. ఒకే శిలపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ప్రతిష్ఠితమై ఉండటంతో ఒంటిమిట్టను "ఏకశిలా నగరం"గా కూడా పిలుస్తారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1న సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు కావడంతో టిటిడి జెఇఓ వి.వీరబ్రహ్మం అధికారులతో కలిసి ఏర్పాటులు పరిశీలించారు.

### ఒంటిమిట్ట ధ్వజారోహణానికి పవిత్ర విష్ణు దర్భ సమర్పణ

కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27న నిర్వహించనున్న ధ్వజారోహణ కార్యక్రమానికి ఉపయోగించే పవిత్ర విష్ణు దర్భతో తయారు చేసిన దర్భ మత్తు, తాడును బుధవారం ఘనంగా ఆలయ అధికారులకు సమర్పించారు. టిటిడి అటవీశాఖ అధికారులు ఈ పవిత్ర దర్భను ఆలయ అధికారులకు అందజేశారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ప్రత్యేకంగా తయారు చేసిన సుమారు 22 అడుగుల పొడవు, 7.5 అడుగుల వెడల్పు కలిగిన దర్భ మత్తు (సుమారు 60 కిలోల బరువు)తో పాటు 225 మీటర్ల పొడవు గల దర్భ తాడును ప్రతి సంవత్సరం ధ్వజారోహణ కార్యక్రమంలో వినియోగిస్తారు. ఈ పవిత్ర విష్ణు దర్భను శుద్ధి చేసి ఎండబెట్టి ధ్వజస్తంభానికి చుట్టుతారు. ఈ తాడుతో గరుడ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని సూచిస్తారు. ఈ పవిత్ర గడ్డి శుద్ధి లక్షణాలతో పాటు సూక్ష్మజీవులను నిరోధించే గుణాలు కలిగి ఉందని విశ్వసిస్తారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ఏర్పేడు సమీపంలోని చెల్లూరు గ్రామ పరిసర ప్రాంతాల నుండి ఈ దర్భను సేకరిస్తారు. అనంతరం ఒక వారం రోజుల పాటు ఎండబెట్టి, సుమారు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో దర్భ మత్తు, తాడును తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ ఎ.ప్రశాంతి, డిఇ (ఎలక్ట్రికల్) సరస్వతి, పిఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, టిటిడి ఇన్‌చార్జ్ డిఎఫ్ఓ డా. ఏ.వి.ఎన్. శివకుమార్, డిఎఫ్ఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం

ఒంటిమిట్ట, మార్చి 25 ప్రభాతవార్త: కడప జిల్లా ఒంటిమిట్టలోని ప్రసిద్ధ ప్రాచీన ఆలయం శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పవిత్రమైన హరిద్ర ఘటనం కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం బ్రహ్మోత్సవాలు, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు శ్రీకారం చుట్టే తొలి ఆచారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు, శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పసుపు కొమ్ములను దంచే పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

**ప్రాధాన్యం:** హరిద్ర ఘటనంలో సిద్ధం చేసిన తాజా పసుపును స్వామివారికి నిర్వహించే స్నపన తిరుమంజనం కార్యక్రమంలో ఉపయోగిస్తారు. అలాగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి అవసరమైన తలంబ్రాలు సిద్ధం చేయడానికి కూడా దీనిని వినియోగిస్తారు.

**కార్యక్రమం విధానం:** ముందుగా పసుపు కొమ్ములు ఇతర పరికరాలను గర్భాలయంలో ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి మ్మ ఆరాధన చేశారు. శ్రీ సూక్తం పఠనానంతరం హరిద్ర ఘటనం నిర్వహించారు. పసుపు నూరిన తరువాత సమర్పణ చేసి తాంబూలం అందజేయడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ ఎ.ప్రశాంతి, డిఇ (ఎలక్ట్రికల్) సరస్వతి, పిఆర్ఓ ఎఫ్ఏసీ కుమారి నీలిమ, సూపరింటెండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్‌లను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి**

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:పరిశీలించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సుప్రీం కోర్టులో అప్పీలు చేయాలని సిపిఎం కోరింది. సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పులో క్రైస్తవ మతంలో కులాలు ఉండవని, అందువల్ల దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణించరాదని పేర్కొనడం దురదృష్టకరం. ఏ మతంలో ఉన్నా దళితులు అస్పృశ్యతకు, అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారు. క్రైస్తవ మతంలోకి మారిన వారిని సైతం అగ్రకులాల వారు దళితులుగానే పరిగణించి చిన్నచూపు చూస్తున్నారు. వివిధ రూపాల్లో వివక్షతను ప్రదర్శిస్తున్నారు. కులవివక్షతో దాడులు జరుగుతున్నాయి. క్రైస్తవంలో సైతం వేర్వేరు కులాల వారు తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఎస్సీ జాబితాలో ఉన్న వారందరూ కులవివక్షతకు, అంటరానితనానికి గురవుతున్న వారే. ఏ మతంలో ఉన్నా ఇది మాసిపోవడం లేదు. అందువల్ల దళిత క్రిస్టియన్‌లను కూడా ఎస్సీలుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

## మద్యం కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి మద్యం కేసులో నిందితులకు ఎసిబి కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. నిందితులు బెయిల్ కోసం ఎసిబి కోర్టును అభ్యర్థించగా తిరస్కరించింది. వారి రిమాండ్‌ను ఏప్రిల్ 8 వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది. ఈ కేసులో నిందితుల రిమాండ్ గడువు బుధవారం ముగియడంతో సిట్ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఈ క్రమంలోనే సిట్ కస్టడీకి మద్యం కేసు నిందితులు వాసుదేవరెడ్డి, ప్రణయ్ ప్రకాష్‌లను ఎసిబి కోర్టు అనుమతించింది. రెండు రోజుల పాటు వారిని విచారించేందుకు అనుమతినిచ్చింది. దాంతో విజయవాడ సిట్ కార్యాలయంలో బుదవారం వారిని విచారించారు. ఈ ఇద్దరు నిందితులను గురువారం కూడా సిట్ విచారించనున్నది.

26-3pg7exHMNWJQE 11_26-3pg7exHMNWJQE.qxd 25/Mar/26 11:17 PM Page 1





## చౌకైన ఇంధన సరఫరాకై సహజ వాయువు విస్తరణ

- సమర్థవంతంగా అమలుచేసేందుకు అన్ని ఆయిల్ కంపెనీలు సహకరించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో సహజ వాయువు పిఎన్‌జి/ సిఎన్‌జి వినియోగాన్ని వేగవంతంగా విస్తరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర విధానాలతో ముందుకు సాగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. ఈ విస్తరణ కార్యక్రమం సకాలంలో సమర్థవంతంగా అమలు కావాలంటే అన్ని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పూర్తి సహకారం అందించాలన్నారు. సూక్ష్మ ప్రణాళికలు, సమన్వయ చర్యలు మరియు పారదర్శక విధానాల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు శుభ్రమైన, సురక్షితమైన, చౌకైన ఇంధనాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని గ్యాస్ అధారిత వ్యవస్థగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన స్టేట్ లెవల్ యుటిలిటీస్ కోఆర్డినేషన్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థలో ఏర్పడుతున్న అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో నగర ఇంధన పంపిణీ వ్యవస్థపై ప్రభావాన్ని ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సహజ వాయువు వినియోగాన్ని వేగవంతంగా విస్తరించేందుకు ఏపి సిజిడి రైట్ వే రూల్స్, 2026ను 23 మార్చి 2026 న రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చి అనుమతుల ప్రక్రియను పూర్తిగా సరళీకృతం చేసిందన్నారు. సింగిల్ విండో ఆన్‌లైన్ వ్యవస్థ, నిర్దిష్ట కాలపరిమితులు 24 గంటల్లో డీమ్డ్ అనుమతులు, జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సమన్వయ కమిటీలు వంటి చర్యలు ద్వారా గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు.



## అరటి రైతులను ఆదుకోవాలి

- ధరల స్థిరీకరణ నిధిని కేటాయించాలి
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్

కడప కార్పొరేషన్, మార్చి 25 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాయలసీమలో మాత్రమే నాణ్యతతో కూడిన అరటి పండ్లు పండుతున్నాయని, కానీ ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు మద్దతు ధర లభించడం లేదని, అరటి రైతులు నష్టపోతున్నారని, అందుకే అరటి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. కడప పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కడప కలెక్టరేట్ వరకు అరటిపండ్ల లోడ్‌తో ఉన్న వాహనాన్ని స్వయంగా నడిపారు. అరటి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక అరటి రైతులు పడుతున్న ఆవేదన ప్రపంచానికి తెలియాలని, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టాలని, స్వయంగా నేనే అరటి గెలలతో కూడిన రవాణా వాహనాన్ని నడుపుకుంటూ కడప జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లానని వెల్లడించారు. తక్షణం అరటి రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వమే అరటిపండ్లను కొని సంక్షేమ పాఠశాలలకు మిడ్ డే మీల్స్ పథకంలో మరింత పౌష్టిక ఆహారంగా బిడ్డలకు ఇవ్వాలని, అరటి గెలలను స్టోరేజి చేసుకునే విధంగా జిల్లాలో వెంటనే శీతల గిడ్డంగులను తెరవాలని కోరారు. కోల్డ్ స్టోరేజీ విషయంలో నేను ప్రశ్నించింది ప్రభుత్వాన్ని మాత్రమే.. నా వ్యాఖ్యలను వైసిపి సైతాన్ సైన్యం వక్రీకరించిందన్నారు.

## ఎపి లాసెట్ పరీక్షల దరఖాస్తు గడువు ఖరారు

తిరుపతి, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎపి లా సెట్, పి. జి.ఎల్ సెట్–2026 పరీక్షల దరఖాస్తుల తేదీ, పరీక్ష షిఫ్ట్‌ల సమయాలను విశ్వవిద్యాలయం ప్రకటించింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం మే 4న నిర్వహిస్తున్న ఎపి లా సెట్, ఎపి పిజి లాసెట్ ప్రవేశ పరీక్షకు ఆలస్య రుసుముతో దరఖాస్తులు చేసుకొనేందుకు వెయ్యిరూపాయలు అపరాధరుసంలో ఈనెల 28వతేదీవరకు పొడిగించారు. 2వేల రూపాయలు అపరాధరుసుంతో ఈనెల 31 వరకు, రూ.4 వేలు అపరాధంతో ఏప్రిల్ 4 వరకు, రూ.10 వేలు అపరాధురుసుంతో ఏప్రిల్ 6 వరకు గడువు పొడిగించారు. అలాగే ప్రవేశ పరీక్షను రెండు షిఫ్ట్‌లుగా నిర్వహించనున్నామని, మొదటి షిఫ్ట్‌లో 3 సంవత్సరాల ఎల్ఎల్‌డి కోర్సు కోసం, ఉదయం 09:00 నుండి 10:30 వరకు, అలాగే 5 సంవత్సరాల ఎల్ఎల్ఎం, ఎల్ఎల్‌డి కోర్సుల కోసం రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 02:00 నుండి 03:30 వరకు జరుగుతాయని కన్వీనర్ ఆచార్య సీతాకుమారి తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన సమయానికి ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావలెనని సూచించారు. మరిన్ని వివరాల కోసం హెచ్‌టిటిపిఎస్:// సిఇటిఎస్. ఎపిఎస్‌హెచ్ఇ. ఎపి, జిఒవి.ఇన్ వెబ్‌సైట్ చూడవచ్చని తెలిపారు.

# రాష్ట్రం కోసం విజన్‌తో పనిచేస్తున్న సిఎం చంద్రబాబు

- ఇచ్చిన మాటపై నిలడతారు
- యువతకు లక్ష్యం ఉండాలి
- దేశం, రాష్ట్రం కోసం ఆలోచించాలి: నారా భువనేశ్వరి




కుప్పం డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న భువనేశ్వరి

కుప్పం, మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్రం కోసం ఓ విజన్‌తో పనిచేస్తున్న వ్యక్తి సిఎం చంద్రబాబు అని సిఎం సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజి ంగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జరిగిన ఉద్యోగ మేళాను ప్రారంభించారు. అనంతరం గుడుపల్లె మండలం పెద్ద కోటమాకులపల్లి గ్రామంలో పర్యటించారు. ఈసందర్భ ంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ప్రజల మనిషి అన్నారు. ఏనాడు ఆయన కుటుంబం కోసం ఆలోచించరని పేర్కొన్నారు. తమకు ఉన్న ఇండస్ట్రీతో తాము సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు ఓట్ల కోసం ప్రజల్ని ఫూల్ చేయరని పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి అన్నారు. గతంలో వైఎస్ఆర్ ఉన్నపుడు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారని మనం కూడా ఆ హామీ ఇస్తే గెలుస్తామని తాను సిఎం చంద్రబాబుతో చెప్పగా ఆయన అందుకు అంగీకరించలేదని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజలను తాను ఏది చేస్తానో అదే హామీ ఇస్తానని పేర్కొన్నారని అదీ సిఎం చంద్రబాబు నాయకత్వం అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో సిఎం చంద్రబాబుపై నిందలు మోపారని కోర్టులో నిందలు రుజువుకాలేదని కేసు కొట్టేశారని అది సిఎం చంద్రబాబు వ్యక్తిత్వం అన్నారు.

**యువతకు లక్ష్యం ఉండాలి.. కష్టపడాలి:** విద్యార్థులు, యువతకు ఒక లక్ష్యం అనేది ఉండాలని నారా భువనేశ్వరి సూచించారు. కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. అలాగే తల్లిదం డ్రులను గౌరవించడంతో పాటు వారి పక్కన నిలబడాలన్నారు. దేశం, రాష్ట్రం గురించి ఆలోచించాలని హితబోధ చేశారు. ఐఎఎస్, ఐపిఎస్, వివిధ సంస్థలకు సిఇఒ, సిఒఒల స్థాయికి యువత ఎదగాలన్నారు. తాను కూడా బిఎ చదివి గృహిణిగా ఉండే సమయంలో సిఎం చంద్రబాబు తనను హెరిటేజ్ ఇదిని చేశారన్నారు. తాను స్వతహాగా ఏం చేయాలో ఆలోచి ంచి ముందడుగు వేశానని పేర్కొన్నారు. యువత కష్టపడాలన్నారు. మనం ఏ ంటి అని ఆలోచించి నిరుత్సా హ పడకుండా వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని యువతకు సూచించారు. తాను కూడా తల్లిగా మంత్రి నారా లోకేష్‌కు మంచి చెడులు చెప్పి పెంచానని చదివించి తీర్చిదిదా ్దనని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉద్యోగావకాశాలు వదులుకోరాదన్నారు. జీవితం అందమైందని భవిష్యత్తు గురించి ఆలోచించాలని విద్యార్థులకు సందేశాన్ని చ్చారు. సిఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకువస్తున్నారని ఇరవై లక్షల ఉద్యోగాలు సైతం కల్పిస్తారన్నారు. యువత దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కోటమాకు లపల్లి గ్రామంలో ప్రజలనుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిషా ్కరంకు హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం పాల్గొన్నారు.

## తిరుపతిలో వంద శాతం చెత్త నిర్వహణ

### - నగర కమిషనర్ మౌర్య

తిరుపతి, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలోనే తిరుపతికి ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడకు వస్తున్న యాత్రికులు కూడా స్వచ్ఛతలో తిరుపతిని అభినందించేలా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో సేకరించిన అన్ని రకాల చెత్త నిర్వహణ వంద శాతం పక్కాగా చేయాలని ఆదేశించారు. తూకివాకం వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిగ్రెటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను బుధవారం కమిషనర్ పరిశీలించారు. బయో మిథనైజేషన్ ప్లాంట్ నిర్వహణను పరిశీలించి మార్కెట్, హోటల్ వ్యర్థాలు ఏ మేరకు వస్తున్నాయి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బయో మిథనైజేషన్ ప్లాంట్ కు మార్కెట్, హోటల్స్ ఎంత సేకరిస్తున్నారు తదితర వివరాలు ప్రతిరోజు రికార్డు చేయాలని అధికారులకు సూచించారు. తడి, పొడి చెత్త ప్లాంట్ల నిర్వహణ మరింత మెరుగ్గా చేయాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను తరలించి, నిర్వహణ చేసేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని ప్లాంట్లలో వందశాతం చెత్త నిర్వహణ జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డాగ్ షెల్టర్ ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డిఇ రమణ, మస్తాన్, ప్లాంట్ల నిర్వాహకులు ఉన్నారు.






## వాట్సాప్ మన మిత్ర ద్వారా ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు

- సైబర్ నేరాల పట్ల వృద్ధులకు అవగాహన కల్పించాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

సచివాలయం, మార్చి 25 ప్రభాతవార్త: మన మిత్ర వాట్సాప్ ద్వారా రాష్ట్రంలోని వయో వృద్ధులకు ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు అందిస్తున్నామని వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో మంత్రి అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కౌన్సిల్ 3వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతపై సమావేశంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ ద్వారా ఉచితంగా సీనియర్ సిటిజన్ కార్డులు అందజేస్తున్నాం. అర్హులైన వారందరికీ ఈ కార్డులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. సైబర్ నేరాల పట్ల వృద్ధులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. వృద్ధాశ్రమాల్లో లైట్ వెయిట్ వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలి, ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు రాయితీ, సీట్ల కేటాయింపు పటిష్టంగా అమలు చేయాలి. వృద్ధులు, దివ్యాంగుల కోసం కలెక్టర్ కార్యాలయాల్లో లిఫ్ట్ సౌకర్యంతోపాటు వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నాం, వృద్ధులు, దివ్యాంగులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దమొత్తంలో ఫించన్లు ఇస్తున్నాం. 2036నాటికి రాష్ట్రంలో ప్రతి 5మందిలో ఒకరు వృద్ధుడు ఉంటారు. దీన్ని అధిగమించేందుకే సీఎం చంద్రబాబు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీకి శ్రీకారం చుడుతున్నారు. వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. కార్యక్రమంలో ఐఏఎస్ సూర్యకుమారి, డైరెక్టర్ రవి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పెండింగ్ డిజైన్లకు అనుమతులివ్వాలి

### కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకి మంత్రి నిమ్మల వినతి



రాజమహేంద్రవరం, మార్చి 25 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు వచ్చేలా సహకరించాలని కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతారావును రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును మర్యాదపూర్వకంగా కలసిన మంత్రి రామానాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటే సమాంతరంగా నిర్వాసితుల కోసం సహాయ, పునరావాస పనులు వేగవంతం చేశామని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు వచ్చేలా సహకరించాలని కోరిన మంత్రి, పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువలు 17,500 క్యూసెక్కులకు పెంచిన సామర్థ్యాల రియంబర్స్ మెంట్‌కు సహకరించాలని అన్నారు. వృధాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలు వినియోగించుకునేలా, పోలవరం– నల్లమలసాగర్ ప్రాజెక్టుకు తక్షణమే సాంకేతికఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏటా సగటున 3వేల టిఎంసి నీరు బంగాళాఖాతంలో కలసిపోతుందని తుఫానులు, ఆటుపోట్లు వంటి సముద్రపు కోత, నదుల కోతకు గురవుతున్న ప్రాంతాలకు రక్షణకు సాయం చేయాలన్నారు. గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార, నాగావళి వంటి నదుల ఏటి గట్ల పటిష్టతకు సహకరించాలన్న మంత్రి నిమ్మల, డెల్టా డ్రైన్స్‌తో పాటు, సముద్రంలో కలిసే చోట, ముఖద్వారాల వద్ద పూడిక తీయడం, వెడల్పు చేయడానికి నిధులు సాయం అందించాలని కోరారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఆర్ అండ్ ఆర్, భూ సేకరణ వంటి వాటికి కర్ణాటక ముందుకు వెళ్లకుండా సహకరించాలని అన్నారు. దీనిపై ఆర్ఆర్ఆర్, పిఎంకెఎస్వై ఫ్లడ్ మానేజ్మెంట్ పనులకు సహకరిస్తామని కేంద్ర జల శక్తి కార్యదర్శి వి.ఎల్. కాంతారావు పేర్కొన్నారు.

## ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ ప్రభుత్వ ఘనతే!

### సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి



మడకశిర టౌన్, మార్చి 25 ప్రభాతవార్త: ఆర్డీటికి ఎఫ్‌సిఆర్ఎ అకౌంట్‌ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేసేవిధంగా ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మడకశిర శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో బుధవారం మడకశిర పట్టణంలో భారీ కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. "థ్యాంక్యూ సిఎం చంద్రబాబు.. థ్యాంక్యూ నారా లోకేష్" అన్న అంటూ ప్లకార్డులు చేతబట్టి మడకశిర పుర వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కేవలం 20నెలల వ్యవధిలోనే ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సమస్యను పరిష్కరించారు. దాదాపు 2022 నుండి ఈ సమస్యతో ఆర్డీటీ ఇబ్బందిపడుతుంటే జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టలేదు అని అన్నారు. కానీ నేడు మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించిన తర్వాత క్రెడిట్ చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేయడం నిజంగా సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డికి ఎదుటి వారి ఆస్తులను, చివరకు కుటుంబ సభ్యుల ఆస్తులను దోచుకునే అలవాటు ఒక్కటే కాదు చివరకు క్రెడిట్ కూడా దోచుకునే అలవాటు ఉంది" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు ఆర్డీటీ సంస్థ తరపున, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్డీటీకి ఎప్పుడూ ఇదేవిధంగా అండగా ఉండాలని కోరుతున్నాము అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరసింహరాజా, మాజీ వైస్ ఛైర్మన్ ప్రభావతి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ సర్పంచ్ చంద్రప్ప, ఐదు మండలాల కన్వీనర్లు, ఐదు మండలాల సింగల్ విండో అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఓబులేసు, నాయకులు, మహిళలు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జిఆర్‌పి సిఐ భార్య ఆత్మహత్య

ధర్మవరం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త: నిండునూరేళ్ల జీవితాన్ని గడపాల్సిన భార్యాభర్తలు మధ్య రగిలిన గొడవ వల్ల క్షణికావేశంలో భార్య బలన్మరణం చేసుకొని తనువు చాలించింది. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ధర్మవరం రైల్వే జిఆర్‌పి సిఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి దేవి బుధవారం ఆత్మహత్య చేసుకుంది. టూ టౌన్ సిఐ రెడ్డప్ప వెల్లడించిన వివరాలు మేరకు రైల్వే జిఆర్‌పి సిఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్‌కుమార్ శివరాం నగర్‌లో నివాసం ఉంటున్నారన్నారు. విధులు ముగించుకుని ఇంటికెళ్లిన అనంతరం భార్యాభర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇద్దరూ వేర్వేరు గదుల్లోకి వెళ్లిపోయారు. తీవ్ర మనస్థాపానికి గురై చాముండేశ్వరి బెడ్ రూమ్ లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. భర్త ఉదయం లేవగానే బెడ్ రూమ్‌లోకి వెళ్లి చూడగానే భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘటనను చూసిన అశోక్ కుమార్ భార్య సమీప బంధువులకు సమాచారాన్ని తెలియజేశారు. వీరికి ఇరువురు సంతానం. కాగా కుమార్తె వర్షిత అనంతపురంలో డిగ్రీ చదువుతోంది. కుమారుడు పునీత్ రామ్ పుట్టపర్తిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్నారు. మృతురాలను ధర్మవరం వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం మృతురాలు అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ రెడ్డప్ప వెల్లడించారు.

# తిరుమల సమాచారం



## కపిలతీర్థంలో కోదండరాముడి చక్రస్నానం

తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరగా బుధవారం ఉదయం కపిలతీర్థంలోని పుష్కరిణిలో నిర్వహించిన చక్రస్నానం ఎంతో వైభవంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకను దర్శించేందుకు విశేష సంఖ్యలో భక్తులు హాజరై పుణ్యస్నానాలు ఆచరించారు. రాత్రి నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. తొలుత ఉదయం 7.30 గంటలకు లక్ష్మణ సమేత సీతారాములు పల్లకిలో కపిలతీర్థానికి వేంచేశారు. అక్కడ ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేణుగోపాలస్వామివారి ఆలయ మండపంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణులతో పాటు చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో అభిషేకాలు స్వీకరించి భక్తులకు కటాక్షం ప్రసాదించారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అక్కడ నుండి ఉదయం 11 గంటలకు స్వామివారు ఆళ్వార్ తీర్థం నుండి పి.ఆర్. తోటకు వేంచేశారు. సాయంత్రం అక్కడి నుండి బయలుదేరి తిరిగి కోదండరామాలయానికి చేరుకున్నారు. రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు భక్తి వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనం చాలా సంతోషంగా ఉంది



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: బాలల హక్కుల పరిరక్షణ సమితి ఛైర్మన్ జిఆర్ ఆనంద్ బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణకు కృషి జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు అనందంగా ఉందని తెలిపారు. తోమాలసేవలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మరింత సహకారం



### కేంద్ర మంత్రి కుమారస్వామి

తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కేంద్రం పూర్తిసహకారం అందిస్తుందని కేంద్ర పరిశ్రమల శాఖమంత్రి కుమారస్వామి తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఉక్కు పరిశ్రమ ఉండగా తాజాగా అనకాపల్లిలో మరో ఉక్కు పరిశ్రమకు భూమిపూజ జరిగిందన్నారు. దీనివల్ల ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు కృషితో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందన్నారు. బుధవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్న కుమారస్వామికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.11 లక్షలు విరాళం



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలకు దాతలు విరాళాలందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన కుమారి మొరబోయన చరిష్మా శుభ్రిత వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు బుధవారం 11,11,111 లక్షలు విరాళంగా అందించారు. దాత తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్య చౌదరికి విరాళం డిడిని అందజేశారు.

## 27 నుండి కోదండరామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు



తిరుమల, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతి కోదండ రామస్వామి ఆలయంలో రేపటి నుండి 29 వరకు శ్రీ రామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. మార్చి 27న శ్రీ రామనవమి సందర్భంగా ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9 గంటలకు శ్రీ సీత లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామనవమి ఆస్థానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తారు.

**28న శ్రీ సీతారాముల కల్యాణం:** ఈనెల 28వ తేదీన ఉదయం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు టిటిడి పరిపాలనా భవనం నుండి ఏనుగు మీద ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6 నుండి 9 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణం వేడుకగా జరుగనుంది. 1000 రూపాయలు చెల్లించి గృహస్తులు కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

**29న శ్రీరామ పట్టాభిషేకం:** ఈ నెల 29న ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీ నరసింహతీర్థం నుండి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి చతుర్దశ కలశ స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేకం చేపడతారు. ఆ తరువాత బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీ ఆంజనేయస్వామివారిని మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

**30 నుండి ఏప్రిల్ 1వరకు తెప్పోత్సవాలు:** కోదండరాముని తెప్పోత్సవాలు మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఐదుచుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరిరోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామివారు విహరిస్తారు.

26-03pg10exB 12 ONG_26-03pg10exB.qxd 26/Mar/26 12:12 AM Page 1



ఆట



## మయామి ఓపెన్‌లో..
# సెమీ ఫైనల్స్‌కు కరోలినా

**న్యూఢిల్లీ:** మయామి ఓపెన్-2026లో కరోలినా ముచోవా అద్భుతమైన ప్రదర్శన చేసి సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కరోలినా కెనడాకు చెందిన యువ క్రీడాకారిణి విక్టోరియా మ్బొకోను 7-5, 7-6(5) తేడాతో ఓడించింది. తద్వారా తన మొదటి మయామి ఓపెన్ సెమీస్‌లో స్థానం సంపాదించింది. ఒక గంట 47 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో, 29 ఏళ్ల చెక్ క్రీడాకారిణి తన ఐదవ డబ్ల్యూటిఎ 1000కు చేరుకుంది. మొదటి సెట్ హోరాహోరీగా సాగింది. 5-4 స్కోరు వరకు ఇరు జట్ల సర్వ్‌లు నిలకడగా ఉన్నాయి. ఆ సమయంలో 0-30తో వెనుకబడిన ముచోవా, ఆ తర్వాత వరుసగా నాలుగు పాయింట్లు సాధించి సెట్‌ను ఐదు గేమ్‌ల చొప్పున సమం చేసింది. తదుపరి ప్రపంచ 9వ ర్యాంకర్ అయిన మ్బొకో యొక్క తడబాటుతో కూడిన సర్వీస్ గేమ్‌ను సద్వినియోగం చేసుకుని



ఆమె ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, చివరకు తన మూడవ సెట్ పాయింట్‌ను గెలుచుకుని తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండవ సెట్ కూడా ఇద్దరు క్రీడాకారులు టైబ్రేక్ వరకు తమ సర్వ్‌లను నిలబెట్టుకున్నారు. ఆరంభంలోనే ఒక మినీబ్రేక్‌తో ముచోవా ఆధిక్యం సాధించి, తన సంయమనాన్ని కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించింది. ఈ విజయంతో ముచోవా అద్భుతమైన పరంపర కొనసాగింది. ఈ నెల 26న జరిగే సెమీఫైనల్‌లో, స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిచ్‌పై మూడు సెట్ల పోరులో 63 16 63 తేడాతో విజయం సాధించిన అమెరికన్ క్రీడాకారిణి కోకో గాఫ్‌తో ముచోవా తలపడనుంది.

# ఐపిఎల్‌లో.. భారత్ కెప్టెన్లతోనే బరిలో ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో 6 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 28 న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 10 ఫ్రాంచైజీలు సన్నాహకాలు మొదలు పెట్టాయి. టైటిలే లక్ష్యంగా వ్యూహా లను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఈసారి ఎన్నడూ లేని విధంగా 10 ఫ్రాం చైజీలు భారత కెప్టె న్లతోనే బరిలోకి దిగుతున్నాయి. ఐపీఎల్ 2026 టోర్నమెంట్ చరిత్రలో తొలిసారిగా 10 ఫ్రాంచైజీలకు భారతీయ కెప్టెన్లను నియమించి చరిత్ర సృష్టించింది. ఇలా భారత సారథులతో ఒక సీజన్ ప్రారంభం కావడం 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే తొలిసారి. పేరుకు ఇండియన్ ప్రిమియర్ లీగ్ అయినా, విదేశీ ఆటగాళ్ల ఆధిపత్యం ఎంతగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తుది జట్టులో ఆడేది నలు గురే అయినా విదేశీ ఆటగాళ్ల ప్రభావం ఈ లీగ్‌పై ఎక్కువగానే ఉంటుంది. పలువురు విదేశీ ఆటగాళ్లు కెప్టెన్లుగా కూడా వ్యవహరించారు. కానీ గత 18 సీజన్ నుంచి ఉన్న ఒరవడికి ఈసారి మాత్రం తెరపడింది. తొలిసారి భారత ఆటగాళ్ల సారథ్యంలో 10 ఫ్రాంచైజీలు బరిలోకి దిగుతున్నాయి. పలువురు విదేశీ కెప్టెన్లు గాయపడటంతో ఇది సాధ్యమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మోకాలి గాయంతో ఐపీఎల్



ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌ను తాత్కాలిక సారథిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నియమించింది. మిగతా 9 జట్లకు భారత ఆటగాళ్లే సారథులుగా ఉండటంతో ఈ సీజన్‌లో విదేశీ ఆటగాడు కెప్టెన్‌గా లేకుండా పోయాడు. ఫ్రాంచైజీల వారీగా కెప్టెన్ల వివరాలు చూస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు ఇషాన్ కిషన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి)కు రజత్ పటీదార్, కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) కు అజింక్యా రహానే, ముంబై ఇండియన్స్ (ఎమ్‌ఐ)కు హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జి)కు రిషభ్ పంత్, గుజరాత్ టైటాన్స్ (జిటి) శుభ్‌మన్ గిల్, ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు అక్షర్ పటేల్, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు శ్రేయస్ అయ్యర్, రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు రియాన్ పరాగ్, చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌లుగా వ్యవహరిస్తున్నారు.

## మహిళల పోల్ వాల్ట్‌లో బరానికాకు
# స్వర్ణం

**న్యూఢిల్లీ:** మొట్టమొదటి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బరానికా ఎలాంగోవన్ మహిళల పోల్ వాల్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. దీంతో స్వర్ణ పతకంతో పాటు, ఆమె కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. బరానికా 4.22 మీటర్ల ఎత్తును అధిగమించి, రోసీ మీనా నెలకొల్పిన 4.21 మీటర్ల మునుపటి జాతీయ రికార్డును దాటింది.

ఆమె బ్యాట్‌ను 4.25 మీటర్లకు ఎత్తడానికి ప్రయత్నించినా అది సఫలం కాలేదు. కాగా పురుషుల లాంగ్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్, శరుణ్ పాయసింగ్‌ల మధ్య ఉత్కంఠభరితమైన పోరు జరిగింది. 25 ఏళ్ల పాయసింగ్ 7.80 మీటర్ల దూరంతో తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

మరోవైపు, మహమ్మద్ అఫ్సల్ పురుషుల 800 మీటర్ల పరుగులో 1:47.86 సెకన్ల సమయంతో కొత్త ఇండోర్ జాతీయ రికార్డును నెలకొల్పాడు. పురుషుల 800 మీటర్లలో మహ్మద్ అఫ్సల్ (ఎయిర్ ఫోర్స్) 1:47.86 సెకన్లు, కళ్యాణ్ జేఆర్ (కర్ణాటక) 1:53.98 సెకన్లు, సయాన్ కర్మాకర్ (పశ్చిమ బెంగాల్) 1:56.98 సెకన్లు. పురుషుల అండర్ 20, 800 మీటర్లలో లోకేష్ మగెంధిరన్ (తమిళనాడు) 1:53.92 సెకన్లు, రాజ్‌దీప్ పాల్ (పశ్చిమ బెంగాల్) 2:02.34 సెకన్లు. పురుషుల 3,000 మీటర్లలో శివాజీ పరశురామ్ (రిలయన్స్) 8:09.88 సెకన్లు, వినోద్ సింగ్ (మధ్యప్రదేశ్) 8:16.93 సెకన్లు, రాహుల్ కుమార్ వర్మ (ఛత్తీస్‌గఢ్) 8:18.21 సెకన్లలో అధిగమించారు.



## దక్షిణాఫ్రికాదే
# టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై న్యూజిలాండ్ కు పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇవాళ జరిగిన నిర్ణయాత్మకమైన ఐదో టీ20లో 33 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తు చేసి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తో కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ గడ్డపై దక్షిణాఫ్రికాకు ఇది మొట్ట మొదటి టీ20 సిరీస్ విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్ హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), దయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించాడు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ జట్టు దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి తడబడింది. న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. కివీస్ బ్యాటర్లలో బెవాన్ జాకబ్స్ మినహా మిగిలిన వారు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24),డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్ లు తలా రెండు వికెట్లు సాధాంచారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టారు.



## ఆసియా కప్ క్వాలిఫైలో..
# భారత్ ఆర్చర్లకు 2 కాంస్యాలు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ ప్రపంచ ర్యాంకింగ్ టోర్నమెంట్ మొదటి దశ రెండవ రోజున భారత ఆర్చర్లు మిశ్రమంగా, ప్రోత్సాహక రంగా ప్రదర్శన కనబరిచి, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకోవడంతో పాటు రెండు టీమ్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు. బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన పోటీల్లో చికిత్సా తానిపర్తి, రాజ్ కౌర్, తేజల్ సాల్వేలతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు, హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్‌లో ఆతిథ్య థాయ్‌లాం డ్‌ను 229-226 తేడాతో ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఒత్తిడిలోనూ సంయమనం ప్రదర్శించి ఫేవరెట్ జట్టుగా ఉన్న థాయ్ లాండ్‌ను అధిగమించిన ఈ భారత త్రయం, ఇప్పుడు స్వర్ణపతకంకోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. దీనికి విరుద్ధంగా, పురుషుల కాంపౌండ్ జట్టు నాకౌట్ రౌండ్లలోకి బలమైన పోటీదారులుగా ప్రవేశించినప్పటికీ కాంస్యంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. క్వాలిఫికేషన్ దశలో ఆధిపత్యం చెలాయించిన రజత్ చౌహాన్, రిషబ్ యాదవ్ మరియు ఉదయ్ కంబోజ్, సెమీఫైనల్‌లో వియత్నాం చేతిలో 233-234 తేడాతో స్వల్ప ఓటమిని చవిచూశారు. అలాగే రికర్వ్ ఈవెంట్లలో కూడా భారత్ కాంస్య పతకాలతో ఆకట్టుకుంది. దేవాంగ్ గుప్తా, సుఖ్‌చైన్ సింగ్, జుయెల్ సర్కార్‌లతో కూడిన పురుషుల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అగ్రశ్రేణి జట్టు అయిన భారత జట్టు మ్యాచ్ ఆద్యంతం ఆధిపత్యం కొనసాగించి, టైటిల్ కోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. మరోవైపు, రూమా బిస్వాస్, కీర్తి, రిధి ఫోర్‌లతో కూడిన మహిళల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో విజయం సాధించి కాంస్యం కైవసం చేసుకుంది.

వాణిజ్యం


## బులియన్ మార్కెట్‌లో
# పసిడి పరుగులు
## వెండి ధరల్లోనూ అదే ర్యాలీ




**ముంబయి, మార్చి 25:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు క్రమంగా తొలగిపోతుండటంతో ఇవాళ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయన్న నివేదికల నేపథ్యంలో మదుపరులు విలువైన లోహాల కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బుధవారం ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ. 5,658 పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,570 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కాస్త తగ్గి రూ. 1,44,410 వద్ద ట్రేడ్ అయింది. మే5 సిల్వర్ ఫ్యూచర్స్ ధర కూడా దాదాపు 6 శాతం (రూ. 13,228) ఎగబాకి, కిలోకు రూ. 2,14,500 గరిష్ఠ స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ ఇదేధోరణికనిపించింది. కామెక్స్ గోల్డ్ ధర 4.48 శాతం పెరిగి ఔన్సుకు 4,633.17 డాలర్లకు చేరగా, కామెక్స్ వెండి7.5% లాభపడి 74.8 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. దేశీయ మార్కెట్లలో 24 కేరట తులం బంగారం రూ.1,46,670కి చేరితే 22 కేరట్ల రూ. 1,34,450గా కొనసాగింది. 18 కేరట్ల బంగారం కూడా 1,10,010గా కొనసాగినట్లు బులియన్ వర్గాలు చెపుతున్నాయి. అలాగే స్పాట్ మార్కెట్‌లో వెండిధరలు కిలో ఒక్కొంటికి రూ.2.60 లక్షలుగా కొనసాగాయి. చెన్నై, హైదరాబాద్ మార్కెట్లలో 2.60 లక్షలుగా ఉంటే ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరుల్లో 2.50 లక్షలుగా కొనసాగాయి. అలాగే పసిడిధరలు చెన్నై, హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరునగరాల్లో 1,46,670గా కొనసాగితే ఢిల్లీలో మాత్రం రూ.1,46,820గా కొనసాగింది.

# వర్క్‌ఫోర్స్ పెంపునకు మేనేజ్‌మెంట్స్ ఓకే!

**ముంబయి, మార్చి 25:** ప్రతి ఐదు మేనేజ్‌మెంట్‌లలో నాలుగు సంస్థలు వచ్చే తొలి ఆరునెలల్లో వర్క్‌ఫోర్స్‌ను పెంచాలని భావిస్తున్నాయి. మొత్తం యాజమాన్యాల్లో 58శాతం మంది తమ వర్క్‌ఫోర్స్‌ను పెంచుకోవాలని చూస్తుంటే 26శాతం కంపెనీలు ఎలాంటి మార్పులు ఉండవన్న ధోరణిలో ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి సెప్టెంబరుమధ్యకాలంలోనే ఈమార్పులు ఉండవచ్చని అంచనా. టీమ్‌లీజ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నికర ఉపాధి మార్పు (ఎన్ఇసి) అనేది 4.7శాతం పెరిగింది. అంతకుముందున్న కాలంలో 4.4వాతంనుంచి పెరిగిందని ఏడాది క్రితం ఈ నెక్ వృద్ధిరేటు కేవలం 2.8శాతంగా మాత్రమే ఉందని టీమ్‌లీజ్ నివేదికలో పొందుపరిచింది. మొత్తం 1268 మంది యాజమాన్యాలను 23 పరిశ్రమలు, 20 నగరాల్లో ఈ సర్వే నిర్వహించారు. గత ఏడాది నవంబరునుంచి ఈ ఏడాది జనవరి మధ్యకాలంలోనే సమగ్ర సర్వేను కొనసాగించారు. 58శాతం యాజమాన్యాలు తమ వర్క్‌ఫోర్స్ ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలోపెరుగుతుందని చెపితే 26శాతంమంది ఎలాంటి మార్పులుండవని, 16శాతం మంది మాత్రం సిబ్బంది సంఖ్యను తగ్గించాల్సిన అవసరాలను నొక్కిచెప్పారు. 64శాతం యాజమాన్యాలు ఉపాధి వ్యయం గణనీయంగా పెంచాలని భావిస్తున్నారు. అలాగే కొత్త లేబర్‌కోడ్‌లవల్లకూడా వ్యయం పెరుగుతున్నట్లు భావిస్తున్నారని సర్వేలో తేలింది.



# పిఎన్‌జికి మారకుంటే ఎల్‌పిజి కట్!

**న్యూఢిల్లీ, మార్చి 25:** పైప్డ్ నేచురల్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని కుటుంబాలకు ఎల్‌పీజీ గ్యాస్ డెలివరీని నిలిపివేయనున్నట్లు తెలిపింది. పీఎన్‌జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆ కనెక్షన్‌కు మారాలని స్పష్టం చేసింది. అందుకు 3 నెలల సమయం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఒక వేళ ఇచ్చిన గడువులోపు మారకపోతే వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించింది. వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు పీఎన్‌జీని ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిత్యావసరాల చట్టం కింద కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. పీఎన్‌జీకి మారడం ద్వారా గ్యాస్ సిలిండర్ల రీఫిల్స్ బుకింగ్ చేసే అవసరం ఉండదు. 24 గంటలు ఇంటికి గ్యాస్ సరఫరా కొనసాగుతుంది. ఏదైనా టెక్నికల్ ఇష్యూ వల్ల ఇంటికి పైపు లైన్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యం కాకపోతే అలాంటి సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుందని పెట్రోలియం శాఖ తెలిపింది. పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి ఎన్వోసీ తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పైప్ లైన్ నేచురల్ గ్యాస్ సరఫరాకు నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు సైతం చేపట్టింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ లైన్ కు నిర్ణీత గడువులోపు అధికారులు అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది. హౌసింగ్ సొసైటీలు, భూ యజమానులు సైతం పైప్ లైన్ వేసేందుకు అడ్డు చెప్పకూడదు. ఒక వేళ అడ్డు చెప్తే ఆ ప్రాంతానికి ఎల్ పీజీ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.







# మెటాకు 375 మిలియన్ డాలర్ల జరిమానా!

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాకు మెక్సికో కోర్టు 375 మిలియన్ డాలర్లు జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. చిన్నపిల్లల భద్రతకు సంబంధించి నిబంధనలు అతిక్రమించిందని కోర్టు అభిప్రాయపడింది. ఏడువారాలపాటు జరిగిన విచారణలో జ్యూరీలు అంతర్గత కంపెనీ డాక్యుమెంట్లతపరిశీలనతోను, మాజీ ఉద్యోగుల వాంగ్మూలాలనుంచి కీలక ఆధారాలు నమోదుచేసింది. అలాగే విజిల్‌బ్లోయర్ ఆర్టురో బెజార్ వాదనలు కూడా స్వీకరించింది. మెటా ఉద్దేశ్యపూర్వకంగానే యువ కస్టమర్లను లైంగికపరమైన కార్యకలాపాలవైపు ఆకర్షితులయ్యేటట్లు చేస్తోందని, ఇందుకు గాను బహిరంగంగానే చట్టాలను ఉల్లంఘిస్తోందని కోర్టు అభిప్రాయపడింది. న్యూ మెక్సికో అటార్నీ జనరల్ రౌల్ టోరెజ్ ఈ తీర్పుచరిత్రాత్మకమని చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వపరంగా గెలిచిన తొలి విజయంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్వేతుక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఈకేసును విచారించారు. లైంగికార్యకలాపాలు, ఇతర అసహజ వైఖరులకు సంబంధించిన సమాచారంవైపు యువతను ఆకర్షించే కుట్రలుచేసిందని, 16% ఇన్‌స్టాగ్రామ్ కస్టమర్లు అనైతిక నగ్నత్వం, శృంగార సంబంధిత విడియోలు ఎక్కువ ఉన్నాయని వాదించారు. అయితే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్ ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పీలుచేస్తామనిప్రకటించారు. 375 మిలియన్ల జరిమానా వేలాదిగా ఉల్లంఘనలు జరిగాయని అందుకే జరిమానా వేసినట్లు జ్యూరీ వెల్లడించింది. ప్రతి ఒక్క ఉల్లంఘనకు ఐదువేల డాలర్లుగా జరిమానా నిర్ణయించారు.

## దలాల్‌స్ట్రీట్‌లో
# లాభాల ర్యాలీ!
## రూ.8 లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద




**ముంబయి, మార్చి 25:** దేశీయ ఈక్విటీసూచీలు రెండో సెషన్‌లో కూడా లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ ధోరణులు సానుకూలంగా మారడం,మధ్యప్రాచ్య ఉద్రిక్తతల్లో సడలింపులు కనిపించడం, ముడిచమురుదరలు తగ్గుదల వంటి వాటితో మార్కెట్‌లో ఎంపికచేసిన కంపెనీల షేర్లు ర్యాలీతీసాయి. అలాగే హర్ముజ్ జలసంధినుంచి అనుమతులతోకూడిన రవాణాకు ఇరాన్ అంగీకరించడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.8 లక్షలకోట్లుపెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల విలువలు రూ.431 లక్షలకోట్లకు పెరగడం విశేషం. బిఎస్ఇ సెన్సెక్స్ 1205 పాయింట్లుపెరిగి 75,273.45 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 394.05 పాయింట్లుపెరిగి 23,306.45 పాయింట్ల వద్దకు చేరింది. వరుసగా రెండు సెషన్లలో సెన్సెక్స్,నిఫ్టీలు 3.54శాతం, 3.53శాతంచొప్పున పెరిగాయి.ఎలఅండ్‌టి 3.80శాతం, ఎస్‌బిఐ 2.89 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.16శాతం చొప్పున పెరిగాయి. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 2.34శాతం, 250 స్మాల్‌క్యాప్‌సూచీ 2.41శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2959 షేర్లుపెరిగితే 1357 కంపెనీలషేర్లు క్షీణించాయి. మరో 164 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. రామనవమి సందర్భంగా 26వ తేదీ మార్కెట్లకు సెలవు ఉంటుంది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 94.08వద్ద ముగిసాయి. అంతకుముందురోజు 93.76గాచెలామణి అయిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ల ఏప్రిల్ 2వ తేదీ సెటిలమెంట్లు 3.65 శాతంపెరిగి రూ.1,43,985కి చేరాయి. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 5.48 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 99.01 డాలర్లుగా కొనసాగింది. ఇక కంపెనీలపరంగాచూస్తే సమ్మాన్ క్యాపిటల్ 6.21శాతం, ఫినోపేమెంట్స్‌బ్యాంకు 10శాతం, కోటక్‌మహీంద్ర బ్యాంకు 1.13శాతం పెరిగాయి. అలాగే వారీఎనర్జీస్ మూడుశాతంపెరిగితే మేజెల్లానిక్ క్లౌడ్ 2.51శాతంపెరిగింది. ఆర్కోడ్ డెవలపర్స్ 2.16శాతం, స్టెరిలైట్ టెక్నాలజీస్ 7.07శాతం,వెల్‌స్పన్ కార్ప్ 4.13శాతం పెరిగాయి. ఇక ఐపిఒల పరంగా సాయి పేరెంటల్30,82,332 షేర్లకు బిడ్లు రాబట్టింది. 0.41 రెట్లు ఇష్యూ కొనుగోళ్లుజరిగాయి. 24వ తేదీ బిడ్‌ప్రారంభించినసంస్థ 27వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇష్యూధర రూ.372నుంచి రూ.392గా నిర్ణయించింది. అమిర్‌చంద్ జగదీష్‌కుమార్ 2,77,18,250 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఇషూ 1.47 రెట్లు కొనుగోళ్లుజరిగాయి. 27వ తేదీముగిసే ఈ బిడ్డింగ్‌లో ఇష్యూధరను రూ.201నుంచి రూ.212 మధ్యలో ప్రకటించారు. పవరికా సంస్థ కూడా 5,21,515 షేర్లకు బిడ్లు రాబట్టింది. 27వ తేదీ ముగిసే ఈ ఐపిఒలో ఇష్యూధర రూ.375 నుంచి రూ.395గా నిర్ణయించారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లపరంగా డౌజోన్స్ ఫ్యూచర్స్ 450 పాయింట్లుపెరిగి వాల్‌స్ట్రీట్‌ను పటిష్టంచేసింది. యూరోపియన్, ఆసియా మార్కెట్లలో కూడా గణనీయంగాపెరుగుదల నమోదయింది. ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు ట్రంప్‌చేసిన ప్రకటన సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. రాత్రికిరాత్రే వాల్‌స్ట్రీట్‌లో ఎస్‌అండ్‌పి 500 ర్యాలీ తీసింది. అయితే డౌజోన్స్ పారిశ్రామికసగటు మాత్రం 84.41పాయింట్లు క్షీణించింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 0.84శాతం తగ్గింది.

# కేఫ్ నిబంధనలు అమలయితే కార్ల కంపెనీలకు భారమే!

**ముంబయి, మార్చి 25:** భారత ఆటో రంగంలో త్వరలో అమల్లోకి రానున్న కేఫ్3 నిబంధనలు అంటే కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్యం, చిన్న కార్ల ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అంచనా. మధ్యతరగతి వినియోగదారుల ఎంపికగా ఉన్న చిన్న కార్లు మరింత ఖరీదైనవిగా మారవచ్చని నిపుణులు చెపుతున్నారు. సాధారణంగా బైక్ నుంచి కారుకు అప్‌గ్రేడ్ కావాలనుకునే వ్యక్తులు తక్కువ ధర, మంచి మైలేజ్, తక్కువ మెయింటెనెన్స్ ఉన్న చిన్న కార్లనే ఎంచుకుంటారు. రాబోయే రోజుల్లో ఈ సెగ్మెంట్‌పై ఒత్తిడి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 2025 సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ తగ్గింపులు చిన్న కార్ల విభాగానికి ఊతమిచ్చాయి. ఆ తగ్గింపుల తర్వాత ఈ సెగ్మెంట్‌లో అమ్మకాలు భారీగా పెరిగాయి. కానీ ఇప్పుడు కేఫ్3 నిబంధనలు మళ్లీ ఈ విభాగాన్ని సతమతంచేస్తాయన్నది నిపుణుల అంచనా. నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్ (సివి ) ఉద్గారాలను తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం, 2027 నుంచి 2032 మధ్యకాలంలో కంపెనీలు తమ వాహనాల సగటు ఇంధన వినియోగాన్ని ప్రతి 100 కిలోమీటర్లకు 3.73 లీటర్ల నుంచి 3.01 లీటర్లకు తగ్గించాలి. ఈ లక్ష్యాలను చేరుకోలేకపోతే కంపెనీలపై జరిమానాలు విధించే అవకాశం ఉంది. కేఫ్3 నిబంధనలు అమల్లోకి వస్తే చిన్న కార్ల ధరలు సుమారు 10 శాతం వరకు పెరగవచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps